



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శనివారం 14-3-2026 పేజీలు: 25


# 294 అంశాలకు.. ఆమోదం



2వ పేజీలో

- ★ చివరి స్టాండింగ్ కమిటీ సమావేశంలో భారీ అజెండా
- ★ 193 అంశాలతో సాధారణ, 101 అంశాలతో టేబుల్ అజెండాకు ఆమోదం
- ★ అత్యధిక శాతం కాంట్రాక్టర్ల బిల్లులకు సంబంధించినవే..

## ఘనంగా 'రైల్ సేవా పురస్కార్' వేడుకలు..



2వ పేజీలో

- ⇨ రైల్వే ఉద్యోగుల సేవలకు గౌరవం
- ⇨ విశాఖ స్టేషన్‌లో ఏఐ రోబోకాప్ 'అర్జున్'
- ⇨ ఫ్రైట్ ఆదాయంలో రూ.1500 కోట్ల పెరుగుదల
- ⇨ నాలుగు స్పెషల్ రైళ్లు రెగ్యులర్ సేవలు

## సిపికి సీఎం చంద్రబాబు ప్రశంసలు




- ➤ సైబర్ నేరాలపై ప్రజలను చైతన్యం చేస్తున్న సిపి
- ➤ సైబర్ నేరాలపై 24 షార్ట్ ఫిలిం నిర్మాణం

(వార్త 3వ పేజీలో)

## సాయి కేసులో నిజాలు నిగ్గుతేలుస్తాం..!




3లో

- ⇨ రంగంలోకి దిగిన ప్రత్యేక టీమ్ లు
- ⇨ ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సిపి

## రౌడీ షీటర్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం

(వార్త 2వ పేజీలో)

### ఇనాం రైతులందరికీ

## అన్నదాత సుఖీభవ పథకం

- భీమిలి ఎమ్మెల్యే గంటా హామీ



6వ పేజీలో

# 294 అంశాలకు అమోదించేసారు

**- చివరి స్టాండింగ్ కమిటీ సమావేశంలో భారీ అజెండా**
**- 193 అంశాలతో సాధారణ, 101 అంశాలతో టేబుల్ అజెండాకు ఆమోదం - అత్యధిక శాతం కాంట్రాక్టర్ల బిల్లులకు సంబంధించినవే.. - ఒక్కో బిల్లుకు ఒక్కో పర్సటేజీ ఒప్పందాలు జరిగినట్లు ఆరోపణలు**




**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) ప్రస్తుత పాలకవర్గ పదవీ కాలం ముగుస్తున్న సమయంలో నిర్వహించిన స్థాయి సంఘ సమావేశం తీవ్ర చర్చనీయాంశమవుతోంది. శుక్రవారం మేయర్, స్థాయి సంఘం చైర్మన్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన చివరి స్టాండింగ్ కమిటీ సమావేశంలో భారీ అజెండాపై చర్చించారు. ఈ నెల 17తో పదవీ కాలం ముగుస్తున్న నేపథ్యంలో మొత్తం 234 అంశాలపై చర్చించి ఆమోద ముద్ర వేశారు. ఇందులో కాంట్రాక్టర్ల బిల్లులకు సంబంధించిన అంశాలే ఎక్కువగా ఉండడం గమనార్హం. ఈ సమావేశంలో మొత్తం రెండు విడతలుగా చర్చలు సాగాయి. ఉదయం 11.45 గంటలకు నుంచి సాయంత్రం వరకు జరిగిన సమావేశంలో ఉదయం ప్రధాన అంజెడాలో 193 అంశాలను, మధ్యాహ్నం టేబుల్ అజెండాలో చేర్చిన 101 అంశాలను ఆమోదించారు. అజెండాలో ఉన్న అంశాలలో అత్యధికంగా వివిధ శాఖలకు సంబంధించిన కాంట్రాక్టు బిల్లుల చెల్లింపులు, పెండింగ్‌లో ఉన్న పనుల అనుమతులు ఉన్నాయి. పాలకవర్గ పదవీ కాలం ముగియడానికి కేవలం కొన్ని రోజులే సమయం ఉండటంతో, పెండింగ్‌లో ఉన్న బిల్లులను త్వరగా పరిష్కరించాలనే ఉద్దేశంతో ఈ భారీ అజెండాను రూపొందించినట్లు తెలుస్తోంది. అయితే, ఇంత తక్కువ సమయంలో ఇన్ని అంశాలపై చర్చలు జరపడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై కొన్ని విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. పదవీ కాలం ముగిసే తరుణంలో ఇంత పెద్ద ఎత్తున బిల్లులను క్లియర్ చేయడం వెనుక స్వప్రయోజనాలు ఉన్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఒక్కో బిల్లు విషయంలో ముందస్తు ఒప్పందాలు జరిగాయని, అందుకే వేగంగా ఆమోద ముద్ర వేశారని కొన్ని వార్తలు ప్రచారంలో ఉన్నాయి.

# రౌడీ షీటర్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం



**భీమిలి, మార్చి 13, మేజర్‌న్యూస్:** భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో చేపల ఉప్పాడ ప్రాంతంలో ఆర్ అప్పలరాజు అలియాస్ చార్లెస్ నడిరోడ్డుపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. వెంటనే స్పందించిన స్థానికులు మంటను ఆర్పి, 108 లో చికిత్స నిమిత్తం గీతం హాస్పిటల్ కి తరలించినట్లు భీమిలి పోలీసులు తెలిపారు. ఎస్సై లలిత్ ఆదిత్య కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం చేపల ఉప్పాడ ప్రాంతానికి చెందినటువంటి ఆర్ అప్పలరాజు అలియాస్ చార్లెస్ గతంలో వివాహం జరిగి ఒక కుమారుడు కూడా ఉన్నాడని, ప్రస్తుతం తన భార్యతో విడిపోయి ఉంటున్నట్లు తెలియజేశారు. అంతేకాకుండా ప్రస్తుతం మరొక మహిళతో పరిచయం ఏర్పాటు అయిందని, ప్రస్తుతం ఆమెతో విభేదాలు కారణంగానే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అప్పలరాజు ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలియజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా రైల్ సేవా పురస్కార్ వేడుకలు..

**● రైల్వే ఉద్యోగుల సేవలకు గౌరవం ● విశాఖ స్టేషన్‌లో ఏఐ రోబోకాప్ 'అర్జున్' ● ఫ్రైట్ ఆదాయంలో రూ.1500 కోట్ల పెరుగుదల ● నాలుగు స్పెషల్ రైళ్లు రెగ్యులర్ సేవలు ● 78.45 మిలియన్ టన్నుల లోడింగ్‌తో రికార్డు ● 72 మంది ఉద్యోగులకు మెరిట్ అవార్డులు ● 14 విభాగాలకు ఎఫిషియెన్సీ షీల్డులు ● 84 మిలియన్ టన్నుల లక్ష్యం వైపు వాల్తేర్ డివిజన్ ● డిఆర్‌ఎం లలిత్ బోహ్రా**

**విశాఖ సిటీ, మేజర్‌న్యూస్:** ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్ ఆధ్వర్యంలో 70వ రైల్వే వీక్ అవార్డు కార్యక్రమమైన 'రైల్ సేవా పురస్కార్' వేడుకలు శుక్రవారం విశాఖ రైల్ క్లబ్‌లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఅర్‌ఎం) లలిత్ బోహ్రా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసీఓఆర్ మహిళా సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు జ్యోత్స్నా బోహ్రా, అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్లు ఈ.సంతారం (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్), కె. రామారావు (ఆపరేషన్స్), ఇతర అధికారులు, ఈసీఓఆర్ మహిళా సంక్షేమ సంఘం సభ్యులు, రైల్వే ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్‌ఎం లలిత్ బోహ్రా మాట్లాడుతూ రైల్ సేవా పురస్కార్ వేడుకలు ప్రతి యూనిట్ పనితీరును సమీక్షించుకునే మంచి అవకాశం కల్పిస్తాయని తెలిపారు. రైల్వే అభివృద్ధికి విశేష కృషి చేసిన అధికారులను, సిబ్బందిని గుర్తించి సత్కరించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. రైల్వే అభివృద్ధికి ఉద్యోగులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఆయన అభినందించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వాల్తేర్ డివిజన్ సాధించిన పురోగతి, వినూత్న కార్యక్రమాలు, విజయాలను డీఆర్‌ఎం వివరించారు. విశాఖ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల భద్రత, పర్యవేక్షణ కోసం ఏఐ ఆధారిత 'రైల్ రోబోకాప్, ఏఎస్సీ అర్జున్' ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఫేస్ రికగ్నిషన్ సాంకేతికతతో నేరస్తులను గుర్తించి పట్టుకోవడంలో ఈ వ్యవస్థ సమర్థంగా పనిచేస్తోందన్నారు. భారతీయ రైల్వేల్లో సరుకు రవాణా ఆదాయంలో రూ.1500 కోట్ల పెరుగుదల సాధించి వాల్తేర్ డివిజన్ అగ్రస్థానంలో నిలిచిందని డీఆర్‌ఎం వెల్లడించారు. అలాగే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు పలు వినూత్న చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా డబ్ల్యుఎపి-7 లోకోమోటివ్ లపై వాణిజ్య ప్రకటనలను ప్రవేశపెట్టి నాన్-ఫేర్ రెవెన్యూ పెంచుతున్నట్లు చెప్పారు. రైళ్లలో పరిశుభ్రమైన టీ, కాఫీ అందించేందుకు కొత్త వెండింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. ఇక ప్రస్తుతం స్పెషల్‌గా నడుస్తున్న నాలుగు రైళ్లను రెగ్యులర్ సేవలుగా మార్చనున్నట్లు డీఆర్‌ఎం ప్రకటించారు. విశాఖపట్నం--తిరుపతి మధ్య నడుస్తున్న రెండు స్పెషల్ రైళ్లను వారానికి రెండు సార్లు నడిచే రెగ్యులర్ సేవలుగా మార్చనున్నారు. అలాగే విశాఖపట్నం--ఎస్ఎంవీటీ బెంగళూరు వారాంత ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం--చర్లపల్లి వారాంత ఎక్స్‌ప్రెస్ సేవలను కూడా రెగ్యులర్ చేయనున్నట్లు తెలిపారు. వాల్తేర్ డివిజన్ ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటిసారిగా 78.45 మిలియన్ టన్నుల సరుకు లోడింగ్ లక్ష్యాన్ని సాధించి మరో మైలురాయిని అందుకుందని డీఆర్‌ఎం పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరాంతానికి 24 రోజుల ముందుగానే ఈ లక్ష్యాన్ని అధిగమించడం చారిత్రాత్మక విజయమని తెలిపారు. ఈ ఏడాది 84




మిలియన్ టన్నుల మార్క్‌ను దాటే దిశగా డివిజన్ ముందుకు సాగుతోందని చెప్పారు. కార్యక్రమంలో విశేష సేవలందించిన 72 మంది ఉద్యోగులకు మెరిట్ అవార్డులు అందజేశారు. వివిధ విభాగాలకు చెందిన 14 విభాగాలకు ఎఫిషియెన్సీ షీల్డులు ప్రదానం చేశారు. ఇటీవల భువనేశ్వర్‌లో నిర్వహించిన అవార్డు కార్యక్రమంలో వాల్తేర్ డివిజన్‌కు చెందిన 17 మంది ఉద్యోగులు 'విశిష్ట రైల్ సేవా పురస్కార్--2025' అందుకున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమ ప్రారంభంలో సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ జుసుఫ్ కబీర్ అంసారి స్వాగత ప్రసంగం చేశారు. వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల విద్యాభివృద్ధికి ప్రథమ్ ఫౌండేషన్ కృషి




**ఆనందపురం, మార్చి 13, మేజర్‌న్యూస్:** స్త్రీ విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ కొండలరావు తెలిపారు. ఆనందపురం మండలం గంభీరం పంచాయతీ కల్లివానిపాలెంలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ప్రతినిధి అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న మహిళా విద్యార్థులకు ఉచితంగా పరీక్షా సామాగ్రి, హాల్ టికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫేర్‌వెల్ కార్యక్రమంలో మాట్లాడిన వారు పిల్లల విద్యాభివృద్ధిలో తల్లి పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. వివిధ కారణాల వల్ల మధ్యలోనే చదువు నిలిచిపోయిన మహిళలకు మళ్లీ విద్యను కొనసాగించే అవకాశం కల్పించేందుకు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ కృషి చేస్తోందన్నారు. మహిళలు విద్యావంతులైతే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఆస్తులను సంపాదించినవారు వాటిని కాపాడుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తారని, అయితే విద్యను సంపాదించిన వారినుంచి దానిని ఎవరూ దొంగిలించలేరని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యపై మరింత అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని, ప్రతి మహిళ విద్య ప్రాముఖ్యతను ఇతరులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. పలువురు పూర్వ విద్యార్థులను సన్మానించి తమ అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన సామగ్రిని కూడా ప్రథమ్ సంస్థ పంపిణీ చేసింది. ఈ కార్యక్రమంలో చంద్రంపాలెం హెడ్‌మాస్టర్ వెంకట్రావు, లూతీయ మేడం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నాగేశ్వరరావు, ఎం. కృష్ణయ్య, ప్రథమ్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపికి సీఎం చంద్రబాబు ప్రశంసలు

★ సైబర్ నేరాలపై ప్రజలను చైతన్యం చేస్తున్న సిపి ★ సైబర్ నేరాలపై 24 షార్ట్ ఫిలిం నిర్మాణం ★ వీడియో ప్రచార చిత్రాలను ఆవిష్కరించిన సీఎం ★ కలెక్టర్, ఎస్పీలు సదస్సులో వీడియోలను వీక్షించిన చంద్రబాబు ★ విశాఖ పోలీసు పనితీరు పై సీఎం హర్షం ★ మంచి గుర్తింపు అధికారిగా సీఎం అభినందనలు

**(క్రైం బ్యూరో : మేజర్‌న్యూస్)**

విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రశంసించారు. సైబర్ నేరాల నియంత్రణకు సీపీ చేపడుతున్న చర్యలను అభినందించారు. ఒక మంచి లక్ష్యంతో, ప్రజలకు మంచి చేయాలని ఉద్దేశంతో, సిపి తీసుకుంటున్న నిర్ణయాల పై హర్షం వ్యక్తం చేశారు. సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులు సహా ఇతర ఆర్థిక నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా విశాఖ పోలీసులు రూపొందించిన వీడియో ప్రచార చిత్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. గురువారం జరిగిన జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో ఈ వీడియోలను వీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రాత బాగ్చిని అభినందించారు. మొత్తంగా 24 రకాల సైబర్ నేరాల మోడస్ ఆపరేండీపై 24 రకాల షార్ట్ ఫిలింలను విశాఖ పోలీసులు రూపొందించారు. దేశ వ్యాప్తంగా సైబర్, ఆర్థిక నేరాలు, డిజిటల్ మోసాల బారిన పడి రూ. 30,211 కోట్లను ప్రజలు నష్టపోయారని ముఖ్యమంత్రికి సిపి వివరించారు. ఇక రాష్ట్రంలో 2021లో రూ. 34 కోట్లు, 2022లో రూ. 117.50 కోట్లు, 2023లో రూ. 378 కోట్లు సైబర్ ఫ్రాడ్ వల్ల ప్రజలు నష్టం పోయారని తెలిపారు. 2024లో రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలకు సంబంధించి 66,507 ఫిర్యాదులు అందితే రూ. 974.12 కోట్ల మేర నష్టం వాటిల్లిందని వెల్లడించారు. 2025లో 64,048 ఫిర్యాదులు రాగా రూ. 828 కోట్లను సైబర్, ఆర్థిక, డిజిటల్ ఫ్లాడ్ వల్ల ప్రజలు నష్టపోయారని బాగ్చి చెప్పారు. ఇక విశాఖ విషయానికి వచ్చేసరికి 2019 నుంచి ఇప్పటి వరకు మొత్తంగా రూ. 304 కోట్ల మేర నష్టం వాటిల్లిందని చెప్పారు. ఇలాంటి మోసాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం ఈ షార్ట్ ఫిలింలను రూపొందించినట్టు విశాఖ సీపీ బాగ్చి సీఎంకు వివరించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సీఎస్ సాయి ప్రసాద్ సహా ఇతర పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## - సీపీకి సీఎం ప్రశంసలు..




తన అద్భుత పనితీరుతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రశంసలు అందుకుంటూ, ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందుతూ, పోలీసు శాఖకు మరింత గౌరవాన్ని పెంచుతూ, సహా ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తున్న సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మనస్ఫూర్తిగా అభినందించారు. సిపికి ఎప్పుడు పనిమీద శ్రద్ధ ఎక్కువగా ఉంటుందని, వృత్తిపరంగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు, ఇతర మంచి పనులు పట్ల అభినందనలు తెలియజేశారు. ప్రజలకు అవగాహన కల్పించేలా చక్కటి షార్ట్ ఫిలింలు రూపొందించినందుకు ప్రత్యేకంగా అభినందించారు. విశాఖలో క్రైమ్ రేట్ ను తగ్గించేందుకు సిపి అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అలాగే మహిళల రక్షణ పై కూడా దృష్టి పెట్టినట్లు చెప్పారు. విశాఖ పోలీస్ కమిషనర్ నేరాల నియంత్రణ పట్ల చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ సత్ఫలితాలు ఇస్తుందన్నారు.

## - ఉత్తమ అధికారిగా గుర్తింపు..

అటు పోలీసు శాఖ పరంగానే కాకుండా ఇటు విశాఖ ప్రజలచే కూడా ఉత్తమ పోలీసు అధికారిగా విశాఖ నగర్ పోలీస్ కమిషనర్ గుర్తింపు పొందారు. వృత్తి పట్ల ఎంత నిబద్ధతతో ఉంటారో అదే సమయంలో సాటి వారికి సహాయం చేయడంలో కూడా అంతే మానవత్వంతో ఉంటారు. అందుకే ఆయన అందరివాడు అయ్యారు. అప్తుడుగా కొనియాడ పడుతున్నారు. ఆత్మీయుడిగా ప్రశంసలు అందుకుంటున్నారు. సిపిని నేరుగా కలిసి తమ సమస్యలు తెలియచేస్తే ఆయన తక్షణమే స్పందించి ఆ సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటున్నారు. ఏ అవకాశం వచ్చినప్పుడు కూడా, ఏలాంటి పరిస్థితి అయినప్పటికీ కూడా సాధ్యమైనంత వరకు ఆయన తెలుగులోనే మాట్లాడడానికి ప్రయత్నం చేస్తూ ఉంటారు. శాంతంగా ప్రజల సమస్యలను వింటూ ఉంటారు. విశాఖలో ప్రశాంత వాతావరణము నెలకొల్పడేమే తన లక్ష్యంగా ముందుకు వెళుతూ ఉన్నారు. ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాలు వల్ల ప్రజలు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. సరైన అవగాహన లేకపోవడం వల్ల ప్రజలు సైబర్ నేరస్తుల చేతుల్లో పడి ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలలో చర్చలు తీసుకొచ్చేందుకు వారికి మరింత అవగాహన పెంచేందుకు సుమారు 24 సైబర్ నేరాలపై విశాఖ పోలీసులచే 24 షార్ట్ ఫిలిం రూపొందించారు. ఈ షార్ట్ ఫిలిం వీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిపిని ప్రశంసించారు.

# సాయి కేసులో నిజాలు నిగ్గుతేలుస్తాం..!

★ రంగంలోకి దిగిన ప్రత్యేక టీమ్ లు ★ ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సిపి - క్షేత్రస్థాయిలో విచారణకు ఆదేశాలు ★ ఇప్పటికే సాయి కుటుంబ సభ్యులను, ★ ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని విచారించిన బృందాలు ★ మేడ మీద నుంచి కింద పడడం వల్ల సాయి తీవ్రంగా గాయపడ్డాడనే అనుమానాలు ★ ఈ కేసులో కీలకంగా మారనున్న ఫోరెన్సిక్ ఎవిడెన్స్, మెడికల్ ఎవిడెన్స్ లు ★ సాయి చికిత్స పొందుతున్న మెడికవర్ హాస్పిటల్ లో భద్రత కట్టుదిట్టం ★ త్వరలో ఒక కొలిక్కి రానున్న ఈ కేసు..? ★ ఏసీపీ అప్పలరాజు ఆధ్వర్యంలో వేగవంతం

**ఆనందపురం, మార్చి 13, మేజర్‌న్యూస్:** ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రేమ వ్యవహారంలో సాయి అనే యువకుడు అనుమానాస్పదంగా తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కేసును విశాఖ నగర్ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపించి, అసలు నిజం ఏంటన్నది తెలుసుకొనేందుకు సిపి ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే సాయి కుటుంబ సభ్యులు తమ కుమారుడని హత్య చేసేందుకే కుట్రపన్ని అతని దాడి చేశారని ఆరోపణలు చేయడం తెలిసిందే. పాలవలస గ్రామానికి చెందిన ఒక యువతి కుటుంబ సభ్యులు తమ కుమారుని ఆమె ఫోన్ ద్వారా మెసేజ్ చేయించి అక్కడికి రప్పించి అతనిపై దాడి చేశారని ఆనందపురం పోలీసులకు ఫిర్యాదు చేయడమే కాకుండా సిపికు కూడా రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆనందపురం పోలీసులు చేస్తున్న విచారణ పై సందేహాలు వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు. నాలుగు రోజులుగా ఆనందపురం పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ కేసు పై తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతూ ఉండటంతో తీవ్రంగా స్పందించిన సిపి ఈ కేసు విచారణ అధికారిగా నార్త్ ఏసిపి అప్పలరాజు, పద్మనాభం సిఐని నియమించారు. అక్కడితో ఆగకుండా ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేశారు. హైదరాబాదు నుంచి కూడా ఒక టీంను రప్పించారు. ఫోరెన్సిక్ నిపుణుల బృందం కూడా విచారణలో భాగమైంది. హాస్పిటల్ కి వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న సాయిని పరిశీలించి, వైద్యం చేసిన డాక్టర్ల నుంచి వివరాల అడిగి తెలుసుకున్నారు. అదే సమయంలో ఆ వ్యక్తి కుటుంబ సభ్యులను, తీవ్రంగా గాయపడిన సాయి కుటుంబ సభ్యులను విచారించడం కూడా జరిగింది. తీసుకున్న చర్యలలో భాగంగా విచారణ అయితే మరింత వేగవంతమైంది. అయితే ఇది ఇలా ఉండగా సాయిపై ఎవరు దాడి చేయలేదని, అతను మేడ పైనుంచి కింద పడటంతో వివరంగా గాయపడ్డాడని పోలీసులు సందేహిస్తున్నారు. మెడికల్ ఎవిడెన్స్, ఫోరెన్సిక్ ఏవిడెన్స్ ను చూస్తే అదే నిజమని తెలుస్తుందని వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ఏ విషయంపై కూడా తాము ఏకాభిప్రాయానికి రాలేమని, పూర్తి విచారణ అనంతరం ఈ కేసు విషయంపై స్పందిస్తామని చెబుతున్నారు. ఇదిలా ఉండగా పాలవలస సాయి కేసులో క్షేత్రస్థాయిలో దర్యాప్తు జరుగుతుందని నార్త్ సబ్ డివిజన్ ఏసిపి అప్పలరాజు మీడియా సమావేశంలో తెలియజేశారు. సిపి ఆదేశాల మేరకు నాలుగు స్పెషల్ టీం లతో దర్యాప్తు జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు జరిగిన దర్యాప్తులో సాయి మేడ పై నుండి పడి ఉండవచ్చు అని అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. బాధితుడు సాయి మెడికవర్ హాస్పిటల్ లో పోలీసు భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చాలా కాలం నుండి ఇద్దరి మధ్య పరిచయం ఉందని, గతంలో కూడా సాయి పై సాయి కుటుంబ సభ్యులకు ఆ యువతి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని తెలిపారు. సాయి కళ్ళజోడు, చెప్పులు, ఫోన్ ఎందుకు పాడయ్యిందో కూడా దర్యాప్తు లో తేలుతుందని అన్నారు. ఈ కేసును సిపి ప్రత్యేకంగా చూస్తున్నారని చెప్పారు. రెండు రోజులుగా ఈ కేసు దర్యాప్తు జోరందుకుందన్నారు. మెడికవర్ హాస్పిటల్ లో బాధితుడు కు భద్రతను కట్టుదిట్టం చేసినట్లు పేర్కొన్నారు. అయితే బయటి వినిపిస్తున్న ప్రచారాలు ఈ కేసు పై మరిన్ని సందేహాలు వ్యక్తమయ్యేలా ఉన్నాయని అన్నారు. నిజం ఏంటన్నది పోలీసుల దర్యాప్తులో తేలుతుందని చెప్పారు. ఈ కేసు విచారణ శరవేగంగా జరిగేలా పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారని వెల్లడించారు. ప్రస్తుతం ఈ కేసు పై విచారణ కొనసాగుతుందని, విచారణ పూర్తి అనంతరం అన్ని వివరాలు తెలియజేస్తామని ఏసీపీ అప్పలరాజు మీడియా కు తెలియజేసారు.






# అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

సూర్య ఎఫెక్ట్

**- ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లతో సమీక్షా సమావేశం**

**: జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్**



**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 13 , మేజర్‌న్యూస్:** ఇటీవల నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా (నేటి దినపత్రిక సూర్య లో శుక్రవారం వచ్చిన కథనంతో) గ్యాస్ సిలిండర్ల పంపిణీ, నిల్వలు మరియు ధరలపై ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన చాంబర్లో తాసిల్దార్లు, ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గ్యాస్ సిలిండర్ల పంపిణీ, నిల్వలు మరియు ధరలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తాసిల్దార్లను, అధికారులను ఆదేశించారు. గ్యాస్ కొరత ఉందనే ఆందోళనతో వినియోగదారులు ముందుగానే బుకింగ్ చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రతి డిస్ట్రిబ్యూటర్ కార్యాలయం వద్ద "పానిక్ బుకింగ్స్ అవసరం లేదు" అని స్పష్టంగా తెలిపే ఫ్లెక్సీలను తెలుగులో ప్రదర్శించాలన్నారు. బుక్ చేసిన 72 గంటల్లోనే గ్యాస్ సిలిండర్ డెలివరీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి గ్యాస్ ఏజెన్సీ వద్ద ఫోన్ నెంబర్లు, సేల్స్ ఆఫీసర్ మరియు సంబంధిత తాసిల్దార్ ఫోన్ నెంబర్లను ప్రజలకు అందుబాటులో ఉంచాలని, బిల్లులో ఉన్న ధర కంటే ఒక్క రూపాయి అదనంగా వసూలు చేసినా, లేదా టిప్స్ పేరుతో ఒత్తిడి చేసినా డెలివరీ బాయ్స్‌పై మరియు సదరు ఏజెన్సీలపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఓటీపీ లేకుండా ఎక్కడా సిలిండర్ డెలివరీ చేయకూడదని, పారదర్శకత పాటించాలని సూచించారు. నిల్వలను అక్రమంగా దాచడం లేదా ఇతర అవసరాలకు మళ్లించడం వంటివి చేస్తే ఈసీ యాక్ట్ 1955 (ఈసీ యాక్ట్ 1955) ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, దీనికోసం సివిల్ సప్లైస్ మరియు తాసిల్దార్ బృందాలు నిరంతరం తనిఖీలు చేస్తాయని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత డిస్ట్రిబ్యూటర్లపై ఉందని, నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్సుల రద్దుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ కే వి ఎల్ ఎన్ మూర్తి, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ్ కుమార్, తాసిల్దార్లు, ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు పాల్గొన్నారు.


వేధిస్తున్న గ్యాస్ సిలిండర్ల కొరత

## రైతన్న సేవలో.. మన మంచి ప్రభుత్వం

**- అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకంలో మూడో విడత**

**- అనకాపల్లిలో కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ విజయకృష్ణన్ ఎమ్మెల్యే కొణతాల**



**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 13, మేజర్‌న్యూస్:** రైతే రాజు కావాలని అని ఎమ్మెల్యే కొణతాల అన్నారు. శుక్రవారం అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్‌లి రైతన్న మీకోసం 2025-26 మూడో విడత పంపిణీ కార్యక్రమాన్ని అనకాపల్లి లోని గుండాల జంక్షన్ లో ఉన్నటువంటి ఆర్ ఏ ఆర్ ఎస్ నందు వ్యవసాయ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు వ్యవసాయ సహాయ సంచాలకులు అనకాపల్లి వారిచే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చెల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గౌహుతి నుండి లైవ్ ప్రసంగాన్నీ వీక్షించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గన్నవరం నుండి లైవ్ ప్రసంగం వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ రైతు సోదర సోదరీమణులకు చేతులెత్తి నమస్కారం తెలిపారు. అన్నదాత సుఖీభవ ద్వారా బృహత్తర కార్యక్రమం చేయబడుతూ, రైతులకు ఒక ఆధారం చూపించాలని ఉద్దేశంతో ఎన్నికల ముందు ఏదైతే వాగ్దానం చేశారో రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నా సరే ప్రతిష్టాకరంగా ఈ కార్యక్రమంలో చేపడుతున్నారనిఅన్నారు. సూపర్ 6 లో భాగంగా అన్ని కార్యక్రమంలో నెరవేస్తున్న సందర్భంలో ఈ కార్యక్రమం కూడా నెరవేరుస్తున్నారు అంటూ రైతులకు అండగా ఈ ప్రభుత్వం నిలబడుతుంది అన్నారు. సాగు భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి అటవీ భూమి సాగుదారు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 14000 రూపాయలు, పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 6000 రూపాయలు కలిపి సంవత్సరానికి 20000 చొప్పున ఆర్థిక సహాయం రైతులు అందజేస్తున్నారన్నారు. సూపర్ 6 లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చే 22 విడతగా పిఎం కిసాన్ నిధులు 2000/- చొప్పున మరియు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 4000/- రూపాయలు కలిపి మూడవ విడతగా మొత్తం 6000/- రూపాయలు రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతులు ఖాతాల్లో రూ. 2675. 97 కోట్ల జమ చేయుచున్నారనీ తెలిపారు. అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ కింద అనకాపల్లి జిల్లా లో 2,42,536 మంది లబ్ధిదారులు ఉండగా 134.27 కోట్ల రూపాయలు మరియు అనకాపల్లి నియోజకవర్గంలో 22,202 మంది లబ్ధిదారులుగాను 12.30 కోట్ల రూపాయలు చెక్కులను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా డీసీఎంఎస్ చైర్మన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, ఇతర సంస్థల చైర్మన్లు, , మరియు వ్యవసాయ శాఖ సంబంధిత అధికారులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## 20 ఎకరాల్లో ఉన్న అకేసియా జీడి మామిడి తోటలో దగ్ధం



**రావికమతం, మార్చి 13, మేజర్‌న్యూస్:** మండలంలో గుడివాడ గ్రామంలో గురువారంరాత్రి చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో 20 ఎకరాల్లో ఉన్న జీడిమామిడి, అకేసియా తోటలు దగ్ధమయ్యాయి ప్రమాద వార్తను ఆలస్యంగా గుర్తించిన యజమానులు డీఎస్ఎన్ రాజు పిఎస్ఎన్ రాజు ఎం రాధ లు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. ప్రమాద స్థలికి చేరుకునేందుకు సరైన మార్గం లేకపోవడంతో వాహనం మంటలు అదుపు చేయలేకపోయింది. దీంతో గ్రామానికి చెందిన యువకులు మంటలను ఆర్పారు. లేనియెడల పక్కనే ఉన్న మరొక 50 ఎకరాలు జీడి మామిడి తోటలు కాలి బూడిద అయ్యే ప్రమాదం తప్పిందని బాధితులు తెలిపారు. నష్టం కోటి రూపాయలు పైనే ఉంటుందని బాధితులు వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## నియోజకవర్గలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

**- వి ఎం ఆర్ డి ఏ కమిషనర్ తేజ్ భరత్ - దేవరాపల్లిలో రూ. 75 లక్షలతో పార్కు ప్రారంభం - ఇంటింటి కొళాయిలను ఎమ్మెల్యే బండారు**



**దేవరాపల్లి, మార్చి 13, మేజర్‌న్యూస్:** వీఎమ్ఆర్డిఏ పరిధిలో అన్ని నియోజకవర్గాలలో మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా పనిచేస్తుందని వీఎమ్ఆర్డిఏ కమిషనర్ తేజ్ భరత్ అన్నారు. మండల కేంద్రం దేవరాపల్లిలోని విఎంఆర్డిఏ నిధులతో రెండు ఎకరాలలో 25 లక్షలతో మినీ మల్టీపర్పస్ హాలు, రూ. 51 లక్షలతో పార్కు నిర్మాణాన్ని వీఎమ్ఆర్డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అంతకుముందు సచివాలయం సమీపంలో జలజీవన్ మిషన్ పథకం కింద రూ. 5.62 కోట్ల నిర్మించిన ఇంటింటి కొలాయి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. విఎంఆర్డిఏ సహకారంతో ఇప్పటికే నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం 1.76 కోట్లు కేటాయించిందన్నారు. అలాగే దేవరాపల్లిలో పార్కులో పిల్లల కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తామని కమిషనర్ ప్రకటించడం హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, టిడిపి సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు, మండల ప్రత్యేక అధికారిణి ఎస్.మంజుల వాణి, ఆర్ బ్ల్యూ ఎస్ డి ఈ జీవీఎస్ ప్రకాష్, తహసీల్దార్ పి.లక్ష్మీదేవి, ఎంపీడీవో ఎస్.కిరణ్ వరప్రసాద్, ఆర్ బ్ల్యూఎస్ ఏఈ కె చంద్రశేఖర్, విఎమ్ఆర్డిఏ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఇరిగేషన్ అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, పూడి సత్యారావు,శరఖాన సూర్యనారాయణ, సోమిరెడ్డి గోవింద, బంధం అప్పలరాజు, గొల్లపల్లి మురళీకృష్ణ, కర్రి నాయుడు, కర్రీ పుష్ప, మండల ఎస్సీ సెల్ అధ్యక్షురాలు కె. జ్యోలా, గుల్లిపల్లి అర్జున తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర నాయకులు నాగేంద్రబాబుకు స్వాగతంజలి



**భోగాపురం, మార్చి 13, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు కొణిదల నాగేంద్రబాబు ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా భోగాపురం విచ్చేసిన సందర్భంలో ఎమ్మెల్యే లోకం నాగమాధవితో పాటు పార్టీ సీనియర్ నాయకులు భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, పూస పాటిరేగ మండల సీనియర్ జనసేన పార్టీ నాయకులు కోట్ల రఘు పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. భవిష్యత్తులో జనసేన పార్టీ కార్యక్రమాలు అన్ని వర్గాల వారికి ఆదర్శం కావాలని, దీనికి మీ అందరి సహకారం ఎంతో అవసరమని నాగేంద్రబాబు వారితో ముచ్చటించారు.

## అక్రమ ఇసుక రవాణాపై రెవెన్యూ అధికారులు తనిఖీలు

### – పట్టు బడిన ట్రాక్టర్లు



**బొబ్బిలి, మార్చి 13 (మేజర్ న్యూస్) :** అక్రమ ఇసుక రవాణాపై బొబ్బిలి రెవెన్యూ ఉన్నతాధికారుల ఆదేశాలతో శుక్రవారం ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు ఆర్ఐ రామ్ కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. మూడు టీములుగా ఏర్పడి జే.రంగరాయపురం, మెట్టవలస, గొల్లపల్లి, జంక్షన్‌లో కాపు కాసి 6 ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. వాటిని తాసిల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ మేరకు ఒక్కో ట్రాక్టర్‌కు పది వేల రూపాయలు జరిమానా విధించడం జరిగిందని రెవెన్యూ అధికారులు తెలిపారు.

## రైతు పక్షపాతి చంద్రబాబు ప్రభుత్వం



**రామభద్రపురం, మార్చి 13 (మేజర్ న్యూస్) :** రాష్ట్రంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం రైతు పక్షపాతిగా పేరు తెచ్చుకుందని రామ భద్రపురం వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ప్రతి నిధి చొక్కావు రామారావు తెలిపారు. స్థానిక బ్యాంకు కార్యాలయంలో బుధవారం అన్నదాతా సుఖీభవ-పీఎం కిసాన్ కింద రైతుల ఖాతాల్లో శుక్రవారం నగదు జమ చేస్తున్న సందర్భంగా రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇందులో భాగంగా రానున్న ఖరీఫ్ సీజన్‌కు పంట మదువుల కోసం ఈ డబ్బులు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. 3వ విడత వేసిన ఈ నిధులతో ఈ ఏడాది రూ.20వేలు రైతుల ఖాతాల్లో జమచేయడం జరిగిం దన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. రైతులు సేద్యం చేస్తున్న వంటలకు లాభసాటిగా చేయడానికి ఎన్నో పథకాలు రూపొందిస్తున్నారని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వసంతుల తిరుపతిరావు, తెలుగుదేశం నాయకుడు వసంతుల వెంకటరావు, జనసేన నాయకుడు మహంతి ధనంజయరావు తదితరులు పాల్గొన్నారు.

# టమాటా సాగుతో రైతుల కుదేలు

### – మార్కెట్లో రూ.5లు కూడా పలకని వైనం – పెట్టుబడులతో చితికిపోయామంటున్న రైతులు





**పూసపాటిరేగ, మార్చి 13, మేజర్ న్యూస్ :** కూరగాయల సాగులో టమాట పంట అతి ముఖ్య మైనదని చెప్పవచ్చును. ప్రతి కుటుంబంలో వంటలకు టమాటా కలపనిదే ఆ కూరలు రుచించవని భోజనప్రియులు చెబుతుంటారు. అటువంటి టమాటాకు తాజాగా మార్కెట్లో ధరలు పూర్తిగా పడిపోవడంతో రైతులు విలవిల్లాడుతున్నారు. ఒకప్పుడు వంద రూపాయలు దాటి ఉన్న కిలో ధర ఇప్పుడు కిలో టమాట రూ.5 రూపాయలు కూడా పలకడం లేదు.

వందల ఎకరాల్లో సాగు చేసిన రైతులు ఇప్పుడా పంటను అమ్మ లేక దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. దుక్కు దున్నుంచి విత్తనాలు మొలకెత్తి పంట సాగు చేసే పుష్కలంగా పండిన పంట కనీస మద్దతు ధర లేకపోవడంతో పండిన పంట అంతా బూడిదలో పోసిన పన్నీరేనంటూ రైతులు దిగులు చెందుతున్నారు.

వేలల్లో పెట్టుబడి పెట్టిన పంటకు నాలుగు కాసులు వస్తాయనుకున్న సమయంలో టమాటా ధరలు పూర్తిగా పడిపోవడంతో పంట బూడిద లో పోసిన పన్నీరు ఏనంటూ రైతులు నిస్తేజం వ్యక్తం చేస్తున్నారు. పండిన పంటను కోసి మార్కెట్ కు తీసుకు వెళ్దాం అంటే వందల్లో ఖర్చు అవుతుందని అటువంటి పంటకు కనీస మద్దతు ధర కూడా పలకక పోవడం వలన అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడడంతో పండిన పంటలను సాగు భూమిలోనే వదులుకోవలసిన పరిస్థితి ఏర్పడుతోందంటూ రైతులు దిగులు చెందుతు న్నారు. అప్పులు చేసి పెట్టుబడిన పంటలు కనీస మద్దతు ధరలు పలకకపోవడంతో ప్రభుత్వమే స్పందించి కనీస మద్దతు ధరలకు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# 'అన్నదాత–పిఎం కిసాన్' నిధులతో రైతులకు అండ

### – ఎమ్మెల్యే లోకం మాధవి



**నెల్లిమర్ల, మార్చి 13 (మేజర్ న్యూస్) :** రైతు సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ఒమ్మి గ్రామంలో ఆమె 'అన్నదాత – పిఎం కిసాన్' పథకాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ రైతులకు అందుతున్న ఆర్థిక సాయంపై కీలక వివరాలను వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు మొదటి విడతగా రూ.7 వేలు, రెండవ విడతగా మరో రూ.7వేలు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. ఈ ఏడాదిలో భాగంగా రూ.6వేలు నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారని చెప్పారు. నెల్లిమర్ల నియోజకవర్గ వ్యాప్తంగా మూడవ విడత కింద మొత్తం రూ.15.18 కోట్లు రైతుల ఖాతాల్లోకి బదిలీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, పెట్టుబడి సాయం అందించి రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చనమల్ల వెంకటరమణ, అంబళ్ల అప్పలనాయుడు. ఏడీఏ జి. శ్రీనివాస్, నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఏఓలు పి.శ్రీలక్ష్మి, టి.సంగీత, పి. నీలిమ, బి.హైమ. వీరితో పాటు ఏఈఓలు మరియు స్థానిక రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అక్షరాస్యత గణన పరీక్షలను విజయవంతం చేయాలి

### సమీక్షా సమావేశంలో ఎంపీడీవో ఎస్.రామకృష్ణ

**బాడంగి,మార్చి 13 మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 15వ తేదీ ఆదివారం మండలంలో నిర్వహించనున్న ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా అక్షరాస్యత గణన పరీక్షలను విజయవంతం చేయాలని ఎంపీడీవో ఎస్.రామకృష్ణ తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా మండలంలో సుమారు 3,000 మంది నిరక్షరాస్యులకు అక్షర జ్ఞానం అందించేందుకు 300 మంది వాలంటీర్ ఉపాధ్యాయులను నియమించి తరగతులు నిర్వహించామని చెప్పారు. ఈ కార్యక్రమం ఫలితంగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మండలంలోని 44 కేంద్రాల్లో అక్షరాస్యత గణన పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి కేంద్రంలో ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్లుగా బాధ్యతలు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ, ఏపీఎం, ఏపీఓలు పర్యవేక్షిస్తారని తెలిపారు. అలాగే వీవోలు, క్షేత్ర సహాయకులు లెర్నర్స్‌ను చైతన్యపరచి పరీక్ష కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షల అనంతరం ఇన్విజిలేటర్లు అందజేసే మార్కుల జాబితాను వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ సహాయకులు యాప్‌లో అప్లోడ్ చేయనున్నట్లు వెల్లడించారు. లెర్నర్స్ అందరూ సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకొని పరీక్షలు రాయాలని ఎంపీడీవో కోరారు. సమావేశంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






# వంట గ్యాస్ సంక్షోభం తక్షణమే పరిష్కరించండి

**కొత్తూరు మార్చి 13(మేజర్‌న్యూస్ ):** అమెరికా -ఇరాన్ యుద్ధం నేపథ్యం లో తలెత్తిన వంట గ్యాస్ సంక్షోభం తక్షణమే పరిష్కరించి , నిరాటంకంగా సరఫరా కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని సిపియం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాదరావు డిమాండ్ చేశారు. కొత్తూరు లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని ఆయన కేంద్రప్రభుత్వానికి కోరారు. పెంచిన వంట గ్యాస్ పై 60 రూపాయలు , వాణిజ్య సిలండర్ కు, 115 పెంచడాన్ని తాము వ్యతిరేకస్తున్నామని ఆయన వెల్లడించారు. వంట గ్యాస్, మరియు వాణిజ్య గ్యాస్ దొరకక మధ్యతరగతి చిల్లర వ్యాపారులు బ్రతుకులు ఛిద్రమై పోయాయని అన్నారు. వంట గ్యాస్ పెంపు తో పాటు వంటనూనెలు , నిత్యావసర వస్తువులు భారీగా పెరిగి పోవడం దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఈ విషయం లో కేంద్రప్రభుత్వం తీసుకొన్న ప్రజా వ్యతిరేక చర్యలు పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డెప్యూటీ సియం పవన్ కళ్యాణ్ నిలదీయడం లేదని అన్నారు. పెంచిన గ్యాస్ ధరలు తగ్గించే విధంగా కేంద్రం పై ఒత్తిడి తీసుకొని రావాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రం లో ప్రజా ప్రయోజనాలు




కాపాడవల్సిన భాధ్యత కూటమి ప్రభుత్వం పై ఉందని ఆయన గుర్తు చేశారు. ఇరాన్ అమెరికా యుద్ధం పేరుతో ప్రజలు పై తీవ్ర భారం కేంద్రం మోపిందని అన్నారు. రష్యా నుండి ఇండియా కు చమురు గ్యాస్ సరఫరా పై ఆంక్షలు ఎత్తివేసినా గ్యాస్ ధరలు పెంచడం పై విస్మయం కలిగిస్తోందని అన్నారు. సమావేశం లో సిపియం నాయకులు నిమ్మక అప్పన్న , పల్ల కృష్ణ,పనస రమేష్ సుంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులను వంచించిన కూటమి సర్కార్..

## - వైయస్సార్సీపి నియోజకవర్గ రైతు విభాగం.

**నరసన్నపేట మార్చి 13 మేజర్‌న్యూస్ :** నరసన్నపేట వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో పార్టీ రైతు విభాగం ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు విభాగం నాయకులు మాట్లాడుతూ అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం నిలువునా మోసం చేసిందని, రైతులను కూటమి సర్కార్, వంచిందని వ్యాఖ్యానించారు. రాష్ట్ర వైసీపీ రైతు విభాగం కార్యదర్శి కనపల శేఖర్రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అన్నదాత సుఖీభవ పథకం లో భాగంగా రైతులకు తీరని అన్యాయం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా ప్రతి రైతుకి అన్నదాత సుఖీభవ పథకం కింద కింద 20 వేల రూపాయలు చెల్లిస్తామని, హామీ ఇచ్చిన కూటమి నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు మరచి, ఒక సంవత్సరం రైతుకు మొండి చెయ్యి చూపి, కేంద్ర ప్రభుత్వ డబ్బులతో 20000 రూపాయలు అందించడం మోసమే అని వైసిపి రైతు విభాగ రాష్ట్ర కార్యదర్శి కనపల శేఖర్ రావు ఆరోపించారు. జగనన్న ప్రభుత్వంలో 56 లక్షల మందికి రైతు భరోసా ఇచ్చేవారని , కూటమి సర్కార్ ప్రస్తుతం అన్నదాత సుఖీభవ లో కేవలం 43 లక్షల మందికి మాత్రమే వర్తింప చేయడం అన్యాయం అన్నారు. నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు మద్దు కృష్ణారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గత రెండేళ్లుగా రైతులకు మోసం చేస్తుందని, సరైన గిట్టుబాటు ధర చెల్లించకుండా, సకాలంలో ఎరువులు విత్తనాలు అందించక, పండిన పంటను అమ్ముకోలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అన్నదాత సుఖీభవ పేరుతో హంగామా చేయడంపై దుయ్యబట్టారు. రైతుల కష్టాలపై ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తుందని వైసిపి నాయకులు అన్నారు. మాజీ జడ్పిటిసి సభ్యులు చింతు రామారావు, మండల రైతు విభాగ అధ్యక్షులు వాకముల్ల చక్రధర్ రావు, యెదురు శ్రీధర్ , మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు పాల్గొన్నారు



# రైతులను,కూలీలను వంచించిన కూటమి ప్రభుత్వం




**పాతపట్నం ,మార్చి 13,మేజర్ న్యూస్:**రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, ఎన్నికల హామీలను గాలికి వదిలేసి రైతులను, ఉపాధి హామీ కూలీలను తీవ్రంగా మోసం చేస్తోందని వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో పీఎం కిసాన్‌తో సంబంధం లేకుండా ప్రతి రైతుకూ ఏడాదికి రూ. 20,000 పెట్టుబడి సాయం ఇస్తామని ప్రగల్భాలు పలికారని, కానీ అధికారంలోకి వచ్చాక ఆ హామీని తుంగలో తొక్కారని విమర్శించారు. పథకం మొదటి ఏడాది రైతులకు రూపాయి సాయం చేయకుండా పూర్తిగా ఎగనామం పెట్టారు. రెండో ఏడాది మార్చి నెల వచ్చినా, ఇప్పటికీ మూడో ఇన్స్టాల్మెంట్ ఊసే లేకపోవడం దారుణం. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో 53.58 లక్షల మంది రైతులకు 'రైతు భరోసా' అందగా, నేడు చంద్రబాబు కేవలం 46.86 లక్షల మందికి మాత్రమే పరిమితం చేసి, దాదాపు 7 లక్షల మందికి సాయాన్ని కట్ చేశారు. గతంలో జగనన్న ప్రభుత్వం కౌలు రైతులకు అండగా నిలిస్తే, నేడు ఈ ప్రభుత్వం వారికి పథకాన్ని పూర్తిగా ఎత్తేసి వారి పొట్ట కొట్టింది.గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించాల్సిన జాతీయ ఉపాధి హామీ పథకం కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిర్వీర్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ముగింపునకు వచ్చినా, నిర్దేశించుకున్న పనిదినాల లక్ష్యాన్ని ప్రభుత్వం చేరుకోలేకపోయింది. కూలీలకు సరాసరి వేతనం ఎంత ఇవ్వాలి ఎన్ని రోజులు పని కల్పించాలి. అనే అంశాలపై ప్రభుత్వానికి స్పష్టత లేదు. పనుల్లో నాణ్యత లోపించడమే కాకుండా, ఉపాధి కల్పనలో భారీగా అవకతవకలు జరుగుతున్నాయన్నారు.నాడు జగనన్న పాలనలో అటు రైతులకు పెట్టుబడి సాయం, ఇటు కూలీలకు ఉపాధి పనులు సక్రమంగా అందాయి. సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి చేరాయి. కానీ నేడు చంద్రబాబు పాలనలో రైతులు, పేదలు తమ హక్కుల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ. 20,000 సాయాన్ని వెంటనే అందజేయాలని, ఉపాధి హామీ కూలీలకు బకాయిలు చెల్లించి అండగా నిలవాలని డిమాండ్ చేశారు.

# మాజీ డీజీపీ హెచ్.జే. దొర మృతికి ధర్మాన కృష్ణదాస్ సంతాపం



**నరసన్నపేట, మార్చి 13, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్.జే. దొర కన్నుమూత పట్ల మాజీ ఉప ముఖ్యమంత్రి, శ్రీకాకుళం జిల్లా వైసీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న దొర , హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ.. దొర తో తనకున్న పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. "ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షునిగా హెచ్.జే. దొర పనిచేస్తున్న సమయంలో, నేను ఉపాధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తించాను. ఆయనకు క్రీడలంటే ఎంతో మక్కువ. క్రీడాకారులను ప్రోత్సహించడంలో ఆయన ఎప్పుడూ ముందుండేవారు" అని కొనియాడారు.ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన వ్యక్తిగా దొర సాధించిన విజయాలు జిల్లాకు గర్వకారణమని కృష్ణదాస్ పేర్కొన్నారు. నరసన్నపేట నియోజకవర్గానికి కూతవేటు దూరంలో ఉన్న జర్జంగి గ్రామం ఆయన స్వగ్రామం కావడం విశేషం. నిబద్ధత గల పోలీస్ అధికారిగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందినప్పటికీ, తన మూలాలను ఎప్పుడూ మర్చిపోలేదని గుర్తు చేశారు. ఒక సమర్థవంతమైన అధికారిని, క్రీడా ప్రేమికుడిని రాష్ట్రం కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తూ.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ధర్మాన కృష్ణదాస్ ప్రార్థించారు.

# నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యం

**ఆమదాలవలస, మార్చి 13, మేజర్ న్యూస్:**గ్రామాలకు నిరంతరం విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి



చేస్తుందని శ్రీనివాసచార్యులపేట సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి అన్నారు. ఆమదాలవలస మండలం అక్కులపేట, శ్రీనివాసాచార్యుల పేట గ్రామాలకు రూ. 18.50 లక్షల నిధులతో 24 గంటల విద్యుత్ సరఫరా చేసేందుకు ఏర్పాటుచేసిన విద్యుత్ లైన్, ట్రాన్స్ఫార్మర్స్ ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పంచాయతీలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. దీనివలన గ్రామాలకు 100 కేవీఏ సామర్థ్యం గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ రెండింటిని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ నిరంతర విద్యుత్ సరఫరా వలన లో ఓల్టేజ్ సమస్య పరిష్కరించడం జరిగిందని అన్నారు. ఈ సరఫరాను పునరుద్ధరించడానికి కృషిచేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్, విద్యుత్ అధికారులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొగరాం సెక్షన్ ఏఈ బి.రవికుమార్, అక్కులపేట లైన్మెన్ మీసాల రామస్వామి, మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి మల్లేశ్వరరావు, మండల సర్వేయర్ బొడ్డేపల్లి గోపి, తదితరులు పాల్గొన్నారు.




## అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నిమ్మక



**భామిని, మేజర్ న్యూస్ :** మండలం బాలేరు గ్రామంలో అన్న దాత సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమాన్ని పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కింద ఏపీలోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20,000లు ఇస్తామన్న సూపర్ సిక్స్ హామీని సూపర్ హిట్ చేస్తూ ఈ ఏడాది చివరి విడతగా రైతుల ఖాతాల్లో ఈరోజు రూ.6,000లు చొప్పున జమ చేస్తోంది ప్రభుత్వం. 2025-26 సంవత్సరానికి రైతులకు మొత్తంగా రూ.8985.41 కోట్లు ఇస్తుండగా... ఇందులో రాష్ట్ర వాటా రూ.6560.18 కోట్లు కాగా, కేంద్ర వాటా రూ.2425.23 కోట్లు ఇస్తున్నారని నిమ్మక జయకృష్ణ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ పడాల భూదేవి, ఏఎంసి చైర్మన్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రైతులు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది
- జిల్లాలో రూ. 71కోట్లు అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధులు జమ
- జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి

**బలిజిపేట, మార్చి 13 మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ ధ్యేయమని, రైతులు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందు తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగానే 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం కింద మూడవ విడత నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సాయాన్ని కేవలం దైనందిన అవసరాలకే కాకుండా, వ్యవసాయ భూముల అభివృద్ధికి, పెట్టుబడికి వినియోగించు కోవాలని కోరారు. పార్వతీపురం నియోజకవర్గ స్థాయి అన్నదాత సుఖీభవ నిధులు విడుదల కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బలిజిపేట మండలంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జేసీ ముఖ్య అతిధిగా పాల్గొని నిధులను రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని సుమారు 1,22,000 మంది రైతులకు దాదాపు 71 కోట్ల రూపాయలను నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మూడు విడతల్లో కలిపి జిల్లా రైతులకు మొత్తం 210 కోట్ల రూపాయల నగదును ప్రభుత్వం అందజేసిన సంగతిని జేసీ గుర్తుచేశారు. సాగులో ఖర్చును తగ్గించి, దిగుబడి పెంచేందుకు డ్రోన్ల ద్వారా నానో యూరియా పిచికారీ వంటి ఆధునిక పద్ధతులను రైతులు అలవర్చుకోవాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా సాంకేతికత వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నారని గుర్తుచేశారు. 40-50 మంది రైతులు బృందాలుగా ఏర్పడి ఉమ్మడిగా పనులు చేసుకుంటే, ప్రభుత్వ రాయితీలను పొందడంతో పాటు దీర్ఘకాలికంగా ఆదాయం పెరుగుతుందని సూచించారు. అనంతరం పార్వతీపురం నియోజకవర్గ పరిధిలోని 25,807 మంది రైతులకు రూ. 14.99 కోట్ల నమూన చెక్కును రైతులకు జేసీ అందజేశారు. నియోజక వర్గ స్థాయిలో జరిగే ఈ కార్యక్రమం ద్వారా పాలకొండలో 33,107 మంది రైతుల ఖాతాల్లో రూ.19.24 కోట్లు, కురుపాం నియోజకవర్గంలోని 39,084 మంది రైతులకు రూ.22.71 కోట్లు, సాలూరు నియోజకవర్గంలోని 24,262 మంది రైతుల ఖాతాల్లో రూ. 14.10 కోట్లు వెరసి జిల్లావ్యాప్తంగా



1,22,260 మంది రైతుల ఖాతాల్లో రూ.71.03 కోట్ల నిధులను జమ చేస్తున్నట్లు జేసీ వివరించారు. జిల్లాలో ఎల్పీజీ సిలిండర్ల కొరత లేదని, ఎవరూ వదంతులను నమ్మవద్దని జేసీ స్పష్టం చేశారు. విశాఖపట్నం నుండి నిత్యం సరఫరా జరుగుతోందని, అవసరమున్నప్పుడు మాత్రమే బుక్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు జి.మురళి, వేణునాయుడు మాజీ ఎంపీపీ బి.రవి, మజ్జి అప్పారావు అరకు పార్లమెంటరీ అధ్యక్షులు, వ్యవసాయ శాఖ జెడీ సత్యవతి, సర్పంచ్ జి.అమ్మడమ్మ, ఇతర ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# రైతు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షం

- ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి వెల్లడి - అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ నిధులు జమలో పాల్గొన్న నాయకులు
- ఎంపీపీ రామారావు, అక్కేన మధు, పురుషోత్తంనాయుడు అంబటి రాంబాబు, మరడాన నారాయణస్వామి





**గరుగుబిల్లి, మార్చి 13 (మేజర్ న్యూస్) :** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని... అదే విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రైతు సంక్షేమానికి పెద్ద పేట వేయడం జరిగిందని కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పేర్కొన్నారు.ఈ మేరకు కురుపాం నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం నిధులను కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు రైతు సంక్షేమమును పట్టించుకోని ప్రభుత్వాలు చరిత్రలో నిలవలేదని గత ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు తగిన తీర్పు ఇచ్చారని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పేర్కొన్నారు.రైతు సంక్షేమ ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేయడం జరుగుతుందన్నారు. ఆధు నిక వ్యవసాయ పరికరాలను రైతులకు రాయితీపై అందించడం జరుగుతుందన్నారు ధాన్యం కొను గోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కుతుందన్నారు.అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకం నిధులు విడుదల కార్యక్రమములో మండలము నుంచి మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తం నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు), మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మరడాన నారాయణస్వామి, సంతోషపురం ఎంపీటీసీ ప్రతినిధి వేమల శ్రీనివాసరావు, మంత్రబుడ్డి చంద్రశేఖర్, కిల్లాడ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## సీతానగరం పిహెచ్‌సిలో హెచ్‌పివి టీకా కార్యక్రమం ప్రారంభం

- పాల్గొన్న ఎంపీపీ, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోలు





**సీతానగరం, మార్చి 13 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పివి టీకా కార్యక్రమమును ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్‌పివి టీకా కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ పావని ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీపీ బలగ రమణమ్మశ్రీరాములు. ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్. డిప్యూటీ ఎంపీడీవో కేకే వర్మ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ పావని మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాల్లోని 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్‌పివి టీకాను వేయడం జరుగుతుందని ఈ కార్యక్రమం విజయ వంతంకు ప్రజా ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని ఈ టీకాను వైద్యాధికారి పర్యవేక్షణలో వేయడం జరుగుతుందని క్యాన్సర్‌కు కారణమయ్యే హెచ్‌పివి టైప్ 16, 18 తో పాటు టైప్ 6, 11 రకాల నుంచి రక్షణ కల్పిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు గురికాకుండా ప్రజల అప్రమత్తంగా ఉండాలి

**పాచిపెంట, మార్చి 13, మేజర్ న్యూస్ :** వడదెబ్బకు గురికాకుండా ప్రజలు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి వాసు రెడ్డి రాధాకృష్ణ పిలుపునిచ్చారు. మండలంలో శుక్రవారం ఆజూరు గిరిజన గ్రామంలో చలి వేంద్రమును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎండలు తీవ్రతను దృష్టిలో పెట్టుకొని వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వడదెబ్బపై గిరిజనులకు వైద్య సిబ్బంది సూచనలు ఇవ్వాలని సూచించారు. ఎంపీడీవో బివిజె పాత్రో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి ఆదేశాలు చలివేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు డ్రై డే ఫ్రై డే కార్యక్రమశీ ద్వారా వడదెబ్బ పై గిరిజనులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఓ బొత్స అనంతలక్ష్మి సర్పంచ్ అప్పలస్వామి ఏఎన్ఎంలు అంగన్వాడి కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.




# రెల్లి వీధిలో కార్డన్ సెర్చ్



**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక రెల్లి వీధిలో పోలీసుల కార్డన్ సెర్చ్ ఆపరేషన్ వజ్రప్రహార్‌లో భాగంగా పాలకొండలోని రెల్లివీధిలో శుక్రవారం ఉదయం పోలీసులు కార్డన్ సెర్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ ఏ.ప్రసాద రావు మాట్లాడుతూ ఈనెల 14న డీఎస్పీ ఆధ్వర్యంలో మెగా కార్డన్ సెర్చ్ చేపడతామన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. మాదకద్రవ్యాల ముప్పును నిర్మూలించడం, నేర కార్యకలా పాలను అరికట్టడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ డి.వెంకన్న, పోలీసులు పాల్గొన్నారు.

# దేశంలోనే అత్యుత్తమ సేవలు అందిస్తున్నాం

- కెనరా బ్యాంక్ ఏజీఎం ప్రేమ్ రాజ్ బోయ్ - భోగాపురంలో నూతన శాఖ కార్యాలయం ప్రారంభం





**భోగాపురం, మార్చి 13 (మేజర్ న్యూస్) :** దేశంలోనే అత్యుత్తమ సేవలు అందించే బ్యాంకుల్లో కెనరా బ్యాంకు అగ్రస్థానంలో ఉందని, తక్కువ సమయంలోనే ఎక్కువ ప్రాఫిట్ కలిగి వినియోగదారులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసే దిశగా తమ సేవలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని కెనరా బ్యాంకు విజయవాడ సర్కిల్ ఆఫీస్ ఏజీఎం ప్రేమ్ రాజ్ బోయ్ తెలియజేశారు. శుక్రవారం భోగాపురంలో నూతన కార్యాలయాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. గత ఏడాది క్రితం ఈ ప్రాంతంలోనే కార్యాలయం ప్రారంభించినప్పటికీ అన్ని రకాల అధునాతన సౌకర్యాలతో మరింత ఆకర్షణీయమైన పథకాలతో బ్యాంకు సేవలు సిద్ధం చేశామని ఆయన పేర్కొన్నారు. ముందుగా కార్యాలయాన్ని ఏజీఎం తో పాటు విజయనగరం రీజినల్ హెడ్ కే.వినోద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భోగాపురం బ్రాంచ్ మేనేజర్ చొక్కాకుల క్రాంతి కుమార్ మాట్లాడుతూ అత్యంత తక్కువ వడ్డీతో హౌసింగ్, వాహన్, గోల్డ్ రుణాలను ఇస్తున్నామని, సేవింగ్స్ పై అత్యంత ఎక్కువ వడ్డీని ఇస్తూ ఖాతాదారులకు దగ్గరవుతున్నామని పేర్కొన్నారు.

ప్రస్తుతమున్న సిబ్బంది సహకారంతో సేవలు మరింత వేగవంతం చేస్తున్నామని వచ్చిన ప్రతి ఖాతాదారుడికి తక్షణ సేవలు అందించడమే లక్ష్యంగా విధి నిర్వహణలో ఉంటామన్నారు. ప్రారంభోత్సవంలో గౌరవ అతిథి కాకర్లపూడి తరుణ్ శ్రీనాథ్ వర్మ, బ్యాంకు సిబ్బంది భానుమతి, వెంకటరమణ, మహేష్ వరప్రసాద్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడాకారుల శిక్షణా శిబిరం

ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జనసేన రాష్ట్ర నాయకులు నాగేంద్రబాబు







**భోగాపురం, మార్చి 13, మేజర్ న్యూస్ :** అండర్-21 జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారుల శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగింపు దశకు చేరుకుంది. మండలంలోని ముంజేరు మిరాకిల్ సాఫ్ట్వేర్ కంపెనీ ప్రాంగణంలో గత వారం రోజులపాటు వీరికి పూర్తిస్థాయి వసతి సౌకర్యం కల్పించడానికి ఎమ్మెల్యే లోకం నాగమధవి ముందుకొచ్చారు. ఈ నెల 15 నుండి 20 తేదీ వరకు భువనేశ్వర్ లో జరగబోయే యూత్ అండర్-21 వాలీబాల్ పోటీల్లో వీరు పాల్గొననున్నారు.

ఈ సందర్భంగా శిక్షణ శిబిరంలో ఉండే క్రీడాకారులకు రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు కొణిదెల నాగేంద్రబాబు, ఎమ్మెల్యే లోకం నాగు మాధవి చేతుల మీదుగా క్రీడా దుస్తులను అందజేశారు. ఈ శిక్షణా శిబిరాన్ని గవర సూరిబాబు, కె.వి.ఏ.ఎన్.రాజు (చిన్నారి) ఆధ్వర్యంలో నిర్వహించగా, కృష్ణరాజు, పాత్తేరు శ్రీను, కోరాడ రమణ, సాయికుమారి, శేఖర్, సాంబ సహాయ శిక్షకులుగా పర్యవేక్షించారు. జిల్లా వాలీబాల్ చరిత్రలోనే తొలిసారిగా జిల్లాలో ఒక జాతీయ స్థాయి టీమ్ ను భోగాపురంలో ఎంపిక నిర్వహించడం పురుషులు, మహిళలకు ఒకేసారి ఒకే వేదికలో శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం గొప్ప విషయమని క్రీడాకారులు తెలియజేశారు. జాతీయస్థాయిలో మన రాష్ట్ర జట్టు విజయం సాధించాలని నాగేంద్రబాబు ఆశీస్సులను అందించారు.

## పేదవాడిపై గ్యాస్, ఇంధన ధరల భారానికి కేంద్రానిదే బాధ్యత: సిఐటియు



**నెల్లిమర్ల, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ :** పెరుగుతున్న గ్యాస్ ఇంధన ధరలు, మార్కెట్లో ఏర్పడిన కృత్రిమ కొరత సామాన్యుడి వెన్ను విరుస్తున్నాయని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కిల్లంపల్లి రామారావు మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశంలో ఇంధన సంక్షోభం నెలకొందని ఆయన ఆరోపించారు. మండలంలోని కొత్తపేటలో జరుగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పనుల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో రామారావు మాట్లాడుతూ, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో గ్యాస్, ఇంధన కొరత సామాన్యుడిని మరింత ఇబ్బందుల్లోకి నెట్టివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ సిలిండర్ ధర రూ. 1000 నుండి ఏకంగా రూ. 1110కి చేరడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది మధ్యతరగతి, పేద కుటుంబాల బడ్జెట్‌ను తలకిందులు చేస్తోందని పేర్కొన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమెరికా వంటి దేశాల ప్రయోజనాలకు లొంగిపోతూ, దూరదృష్టి లేని నిర్ణయాలు తీసుకోవడం వల్లే నేడు దేశంలో చమురు, గ్యాస్ కొరత ఏర్పడిందని విమర్శించారు.

సిలిండర్ల కొరత వల్ల హోటల్ పరిశ్రమ కుదేలైందని, వీధుల్లో చిరు వ్యాపారాలు చేసుకునే అసంఘటిత రంగ కార్మికులు తమ ఉపాధిని కోల్పోతున్నారని రామారావు తెలిపారు. ఒకపక్క ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, మరోపక్క కేంద్ర ప్రభుత్వం "ఎటువంటి కొరత లేదు" అని చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకనైనా ప్రజలను మభ్యపెట్టడం మాని, గ్యాస్ మరియు చమురు కొరత లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి. సామాన్యుడిపై పడుతున్న ధరల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.

## జగదీష్ సహకారం మరువలేనిది : రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అభినందనలు



**భోగాపురం, మార్చి 13, మేజర్ న్యూస్ :** భోగాపురం జనసేన సీనియర్ నాయకులు పల్లంట్ల జగదీష్ క్రీడాకారుల పట్ల చూపిన సహకారం మరువ లేనిదని రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు జగదీష్‌కు అభి నందనలు తెలియజేశారు. అండర్ 21 రాష్ట్రస్థాయి క్రీడాకారుల ఎంపికలు భోగాపురంలో నిర్వహించగా, వారికి పూర్తి సహకారం అందించడమే కాకుండా వీరికి వారం రోజులపాటు భోగాపురంలోనే ట్రైనింగ్ ఇచ్చేందుకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంలో ఆయనకు అభినందనలు తెలియజేశారు. శుక్రవారం ముగింపు శిక్షణ కార్యక్రమానికి విచ్చేసిన జనసేన రాష్ట్ర నాయకులు కొణిదెల నాగేంద్రబాబు చేతుల మీదుగా రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ తరుపున ట్రాక్ సూట్‌ని అందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## బొబ్బిలి పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, మార్చి 13 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలో బీపీఎస్&ఎల్ఆర్ఎస్ నిధులు, 15వ ఆర్థిక సంఘ నిధులు మరియు బుడా వారి నిధులతో పలు అభివృద్ధి పనులకు గాను గౌరవ మున్సిపల్ చైర్మన్ రాంబర్కి శరత్ అధ్యక్షతన 23, 21, 10, 13 మరియు 12 వార్డులలో శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) బుడా చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, కౌన్సిలర్ ప్రతినిధులు, వార్డు ఇంచార్జులు, అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రీసర్వే తోనే భూములకు రక్షణ : తాసిల్దార్ హరి



**భోగాపురం, మార్చి 13, మేజర్ న్యూస్ :** రైతులకు ప్రయోజనకరంగా ప్రభుత్వ విధివిధానాలతో రీసర్వే కార్యక్రమం చేపడుతున్నామని తాసిల్దార్ పి.హరి తెలియజేశారు. శుక్రవారం భోగాపురం మండలం సవరవిల్లి పంచాయతీలో గ్రామ సర్పంచ్ ఉప్పాడ విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన రీసర్వే గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన తాసిల్దారు హరి మాట్లాడుతూ సర్వే చేపడుతున్న ప్రాంతాల షెడ్యూల్డ్ ముందే ప్రకటిస్తామని సంబంధిత రైతులు ఆయా ప్రాంతాలకు వచ్చి ఒకటికి రెండుసార్లు పూర్తిస్థాయి అవగాహనతో పాటు అవసరమైన డాక్యుమెంట్లను మీ దగ్గర ఉంచుకోవాలని సూచించారు. చాలా ప్రాంతాల్లో మేము లేనప్పుడు నా భూములను సర్వే చేశారు అన్న కోణంలో వివాదాలు సృష్టిస్తున్నారని అలా జరగకుండా ప్రతి ఒక్కరు హక్కుదారులు రీసర్వేను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పట్నా తాతయ్యలు, మండల సర్వేయర్ శివాజి, రీసర్వే డిటి రవికుమార్, తదితర సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## కునాయ వలస సర్పంచ్ హఠాన్మరణం

- పలువురు ప్రజాప్రతినిధులు సంతాపం



**తెర్లాం, మార్చి 13 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని కూ నాయ వలస గ్రామ సర్పంచ్ బొడెల విజయ బాబు (50) శుక్రవారం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఈయన గత కొన్ని రోజులుగా బాడంగి సి.హెచ్.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం విశాఖ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం తెల్లవారి ఝామున తుది శ్వాసవిడిచారు. అతని మరణం పట్ల మండల ప్రజా ప్రతినిధులు అధికారులు అనధికారులు పలువురు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి సంతాపం తెలిపారు. ఈయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. సర్పంచ్ పదవికి ముందు రాజీవ్ ఆరోగ్య మిషన్‌లో ఆరోగ్య మిత్రగా పనిచేసి పలువురు అధికారుల మన్ననలు పొందారు.

## పొట్టి శ్రీరాములు పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, మార్చి 13 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి పట్టణం, పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) శుక్రవారం సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ విగ్రహాన్ని మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యులు రియాజ్ ఖాన్ పాఠశాల కు ఉచితంగా అందించారు. అనంతరం, ఎమ్మెల్యే బేబీనాయన పొట్టి శ్రీరాములు పాఠశాల విద్యార్థులకు 10వ తరగతి హాల్ టికెట్లు అందజేసి, విద్యార్థులతో పాటు మధ్యాహ్న భోజన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, వార్డు ప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రై డే సక్రమంగా పాటిస్తే జ్వరాలు మటు మాయం

### మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ బండారు శ్రీనివాసరావు



**కొత్తవలస మార్చి 13 (మేజర్ న్యూస్) :** మండలంలోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల వీరభద్రపురం పంచాయతీ లో వైద్యాధికారి ఆదేశాలు మేరకు నిల్వ నీటిలో ఉన్న దోమలు బ్రీడింగ్ ప్లేసెస్‌లో లార్వా లను గుర్తించి ఎలిమినేట్ చేయాలని ఆదేశించినట్లు హెల్త్ సూపర్ వైజర్ ఈశ్వరరావు తెలిపారు. ఇంటి లోపల బైట నీరు నిల్వలేకుండా కాలువల్లో నీరు వెళ్ళేటట్లు చూడాలని, నీటి తొట్టెలు, గోలేలు, కుండీలు వారానికి ఒకసారి కడిగి అరబెట్టాలని, ఓవర్ హెడ్ ట్యాంక్స్ పై మూతలు ఉంచాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా జ్వరాలు రాకుండ సాయంత్రం ఇంటి కిటికీలకు మెస్‌లు అమర్చాలని, కూలర్లు, ఫ్రిజ్, ఫ్లవర్ వాజ్‌లలో నీరు నిల్వలేకుండా చూడాలని ఆరోగ్య విద్య అందించారు. పంచాయతీ సర్పంచ్, సెక్రటరీ సహకారంతో కాలువల్లో దోమలు నివారణకు ఏబేట్ మందు పిచికారీ చేయించాలని తెలిపారు. జ్వరాలు నమోదు అయితే రక్త పరీక్షలు చేయాలని సిబ్బంది కి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎస్.ఈశ్వర రావు, ఏఎన్ఎం పద్మ, ఆశ వర్కర్స్ వెంకట లక్ష్మి, లీలా, ఎర్రమ్మ, గౌరీలు పాల్గొన్నారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను సకాలంలో పూర్తి చేయాలి : ఎంపిడిఓ రవికుమార్



**బొబ్బిలి, మార్చి 13: మేజర్ న్యూస్ :** మండలంలోని సచివాలయం పరిధిలోని అన్ని గ్రామాల్లో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను, ఇంటి పన్నులు వసూలు వేగవంతం చేయాలని ఎంపిడిఓ పి.రవికుమార్ సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని ఎం.బూర్జవలస, పెంట సచివాలయం లను పర్యవేక్షించారు. అలాగే పెంట గ్రామంలో చేపడుతున్న డ్రెయినేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువలో పూడికలను అడుగు లోతు నుంచి తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈయనతో పాటు మండల కో ఆర్డినేటర్ సుధాకర్, ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు సిబ్బంది పాల్గొన్నారు.

# 15న 3,503 మంది అభ్యాసకులకు 42 కేంద్రాల్లో పరీక్ష



**చీపురుపల్లి మార్చి 13 మేజర్ న్యూస్ :** అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా 3,503 మంది అభ్యాసకులకు 15న నిర్వహించే పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాశాఖ అధికారి ఎం బూసి నాయుడు తెలిపారు. ఈ మేరకు స్థానిక వెలుగు కార్యాలయంలో వెలుగు, ఉపాధి హామీ కోఆర్డినేటర్లతో సమన్వయ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగు, ఉపాధి హామీ కో ఆర్డినేటర్లతో సమన్వయం చేసి ఎవరైతే గ్రామంలో వాలంటీర్లు ఉన్నారో వారి ద్వారా 15న ఉదయం పది గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షకు అభ్యాసకులను హాజరయ్యేలా చూడాలని చెప్పారు. పరీక్ష నిర్వహణ కొరకు 55 మంది ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా నియమించామన్నారు.

మండలంలో 3,503 మంది అభ్యాసకులను 42 కేంద్రాలలో పరీక్ష రాయించడం జరుగుతుందని తెలిపారు. 150 మార్కులకు మూడు సబ్జెక్టులలో పరీక్ష ఉంటుందని ప్రతి సబ్జెక్ట్ నుండి 17 మార్కులు వస్తే పాస్ మార్క్ గా నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఐదు మార్కుల వరకు గ్రేస్ మార్కులు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి వెలుగు ఏపీఎం అప్పల నాయుడు, ఉపాధి హామీ ఏపీఓ, రిసోర్స్ పర్సన్ రౌతు రాము పాల్గొన్నారు.

## ప్రతీ సమస్య పరిష్కరించాలి : ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు



**చీపురుపల్లి మార్చి 13 (మేజర్ న్యూస్) :** నియోజకవర్గ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటిని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక తన కార్యాలయంలో ఆయన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళా వెంకటరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ప్రజలు పడ్డ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను చేర వేసేలా కృషి చేస్తోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తాను నిరంతరం అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ప్రతి వినతిని పరిష్కరించే వరకు పర్యవేక్షిస్తామంటూ హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

ప్రధానంగా పింఛన్ల మంజూరులో సాంకేతిక సమస్యలు, తాగునీరు, డ్రైనేజీ సమస్యలు, రైతులకు సంబంధించిన సాగునీటి ఇబ్బందులు, వ్యక్తిగత సహాయం, ఆరోగ్య శ్రీ సమస్యలపై ప్రజలు వినతులు అందజేశారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే కళావెంకటరావు అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. నిబంధనల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలని, సమస్యల పరిష్కారంలో జాప్యం వహించకూడదని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బొబ్బిలి పట్టణంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన : పాల్గొన్న ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, మార్చి 13, మేజర్ న్యూస్ :** బొబ్బిలి పట్టణాభివృద్ధికి కట్టుబడివున్నామని ఎమ్మెల్యే ఆర్. వీ.ఎస్.కె.కె.రంగారావు తెలిపారు. ఈ మేరకు పట్టణంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖు స్థాపన చేసారు. అభివృద్ధి పనుల వ్యయం–సుమారు రూ. 1.90 లక్షల తో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలో బీపీఎస్&ఎల్ఆర్ఎస్ నిధులు, 15వ ఆర్థిక సంఘ నిధులు మరియు బుడా వారి నిధులతో పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు అధ్యక్షతన 23, 21, 10, 13 మరియు 12 వార్డులలో సుమారుగా 1.90 లక్షల రూపాయల పనులకు శంఖుస్థాపన చేశారు. శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన), బుడా చైర్మన్ మరియు మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు, మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి కిరణ్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కౌన్సిలర్ ప్రతినిధులు, వార్డు ఇంచార్జులు, అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొత్సను పరామర్శించిన వైసీపీ నాయకులు



**చీపురుపల్లి మార్చి 13 మేజర్ న్యూస్ :** శాసనమండలి ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ ను హైదరాబాద్ లో ఆయన స్వగృహంలో కలిసి మండల వైసీపీ నాయకులు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో వైస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, దన్నాన జనార్ధన్, పతివాడ రాజారావు, కరిమజ్జి శ్రీనివాసరావు, బెల్లాన త్రినాథ్, స్కూల్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్, శివరాం ఎంపీటీసీ సభ్యులు గవిడి దాలి నాయుడు, బూరాడ గురునాయుడులు ఉన్నారు.

## మహిళా ఉద్యోగులకు బాసటగా నిలవడమే మా ధ్యేయం : జిల్లా ప్రజా రవాణా అధికారి జి.వరలక్ష్మి

**విజయనగరం టౌన్, మార్చి 13, మేజర్ న్యూస్ :** స్థానిక జడ్పీ మినిస్ట్రీలు భవనంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవం నకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ప్రభుత్వం ప్రకటించిన సూపర్ 6 భాగంగా స్త్రీ శక్తి పథకం అమలులో మహిళా ఉద్యోగులుగా కండక్టర్లుగా ప్రముఖమైన పాత్ర పోషిస్తున్న వారిని అభినందిస్తూ ఉద్యోగంలో వస్తున్న పరిశీలించి పని ఒత్తిడి తగ్గించుటకు ప్రయత్నిస్తామని యాజమాన్య వేధింపులు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు ప్రభుత్వ జీవో ప్రకారం చైల్డ్ కేర్ లీవ్ మహిళలకు మూడు రోజుల ప్రత్యేక సెలవు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు నరసింహా రావు ప్రదీప్ కుమార్ జిల్లా కార్యదర్శి పీజీ రాఫల్ డిపో కార్యదర్శి కే చంద్రమౌళి మహిళా ప్రతినిధులు ఎం సుజాత , ఏ సరిత మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అక్షరాంధ్ర,ఉల్లాస్ ప్రీ ఫైనల్ పరీక్షల మెటీరియల్ పంపిణీ

**– పంపిణీ చేసిన ఎంపీడీవో జి.పైడితల్లి, ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు – ఈనెల15న అభ్యాసకులకు అర్హత పరీక్ష..ఎంపీడీవో జి.పైడితల్లి**



**గరుగుబిల్లి, మార్చి 13 (మేజర్ న్యూస్) :** సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యం గా అందరికీ విద్య వయోజన విద్య లో భాగముగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఆదివారం నిర్వహించ నున్న అర్హత పరీక్షలకు అభ్యాసకు లందరూ హాజరయ్యేలా తగు చర్య లు చేపట్టాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో గ్రామ పంచాయతీల పరిధిలోని వివోఏ లకు శుక్రవారం అర్హత పరీక్షలకు సంబంధించిన మెటీరియలను ఎంపీడీవో పైడితల్లి,వెలుగు ఎపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యముగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉల్లాస్, అక్షరాంధ్ర కార్యక్రమశీను నిర్వహించడం జరుగుతుందన్నారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అక్షరాంధ్ర, ఉల్లాస్ ఇప్పటికే అభ్యాసకులకు ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి వెల్లడించారు.

అదేవిధంగా ఆదివారం నిర్వహించనున్న అర్హత పరీక్షలకు అభ్యాసకులు అందరూ హాజరయ్యేలా వివోఏలు తగు చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం అక్షరాంధ్ర మరియు ఉల్లాస్ కార్య క్రమమును వయోజన విద్యాశాఖ మరియు రాష్ట్ర ప్రాథమిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో కార్య క్రమమును విజయవంతం నిర్వహించడం జరుగు తుందన్నారు. మహిళా సంఘాల సభ్యులందరికీ చదవడం రాయడం,ఇందులో భాగముగా చదవడం, రాయడం, నేర్పించడమే కాకుండా బడి మాని వేసిన వారిని సైతం గుర్తించి వారిని నేరుగా ఓపెన్ టెన్త్ మరియు వారి ఆసక్తి మేరకు ఓపెన్ డిగ్రీ చదివించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ఉద్దేశమని ఈనేపథ్యంలో ప్రతి పదిమంది నిరక్షరాస్యులకు ఒక వాలంటీర్ ను నియమించి విద్యను నేర్పించడం జరిగిందన్నారు.మహి ళలకు చదవడం,రాయడంతో పాటు ప్రస్తుతం సైబర్ నేరాలు జరుగు తున్న నేపథ్యంలో బ్యాంకింగ్ రంగంలో ఆర్థిక లావాదేవీలు తదితర అంశాలను నేర్పించడం జరుగుతుందన్నారు. ఆదివారం నిర్వ హించనున్న అర్హత పరీక్షకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని ఎపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో వెలుగు సిసిలు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు, తోయక చంద్ర మోహన్, వడిశాపు లక్ష్మణరావు, కోటిపల్లి మరియదాసు, కార్యాలయ సిబ్బంది ఉడమల శాంతికుమారి, కొప్పర రమేష్, వివోఏలు వావిల పల్లి స్వాతి,గొట్టాపు జ్యోతి,బొబ్బిలి జ్యోతి, ఇజ్జురోతు గౌరీ, గుంట కల్పన, పిల్లి విజయ, కైంకర్యం కిరణ్మయి, అల్లు ఉషారాణి, బంటు రాజేశ్వరి చదురు వరలక్ష్మి పెను గంటి తులసి, గులిపల్లి అనురాధ, బలగ మంగమ్మ, చింత ఉషారాణి, బేత సరస్వతి, యేగిరెడ్డి భవాని, మంత్రబుడ్డి సుజాత, బొబ్బిలి సుశీల, జామి సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## రీ-సర్వే పనుల్లో వేగం పెంచాలి

**– అధికారులకు జె.సి. సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఆదేశం**



**పార్వతీపురం, మార్చి 13 (మేజర్ న్యూస్) :** జిల్లాలో రీ-సర్వే ప్రక్రియను ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయాలని, ఎటువంటి జాప్యం జరగకూడదని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రీ-సర్వే పనుల పురోగతిపై జేసీ శుక్రవారం ఆయన ఛాంబరులో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలేజ్ సర్వేయర్లు, విఆర్వోలు సమన్వయంతో పనిచేస్తూ, క్షేత్రస్థాయిలో సరిహద్దు గుర్తింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. మ్యుటేషన్లు, భూమి రికార్డుల క్రమబద్ధీకరణలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి, డేటాను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. సర్వే పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, రైతుల నుంచి వచ్చే వినతులను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో తహశీల్దార్, ఆర్.ఎస్. డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, విలేజ్ సర్వేయర్లు, విలేజ్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## మంచి మార్కులతో మండలానికి పేరు తేవాలి : మాజీ ఎంపీపీ పిన్నింటి ప్రసాద్ బాబు





**పాచిపెంట, మార్చి 13 (మేజర్ న్యూస్) :** 10వ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించి మండలానికి మంచి పేరు తేవాలని మాజీ ఎంపీపీ మరియు మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్లాంక్‌లు మరియు పెన్నుల పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పిన్నింటి ప్రసాద్ బాబు విద్యార్థులతో మాట్లాడుతూ 16వ తేదీ సోమవారం నుండి జరగబోయే 10వ తరగతి పరీక్షలలో విద్యార్థులందరూ ఫస్ట్ క్లాస్ మార్కులతో ఉత్తీర్ణులు అయ్యి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. 150 మంది విద్యార్థులకు ప్లాంక్‌లు, పెన్నులు అందిస్తూ 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తేలపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ ఎడ్ల రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు దండి మోహన్ రావు, మడ్డు నూకరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్టు అందజేత



**గరుగుబిల్లి, మార్చి 13, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రావి వలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్టును శుక్రవారం పాఠశాలలో 1986-1991 మధ్యలో చదువుకున్న విద్యార్థులు అందజేశారు. పదవ తరగతి విద్యా ర్థులు చక్కగా పరీక్షలు రాయాలని కోరుతూ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈమేరకు 1986-1991లో పాఠ శాలలో చదువుకున్న గుంట్రెడ్డి రాంబాబు, గుంట్రెడ్డి రాజేంద్రప్రసాద్, కోట కృష్ణచంద్ర, గంట వెంకట రమణ, బోను శంకర్రావు,వెంగళ అమల, చుక్క మధుబాబు,గోల రాజేంద్ర నాయుడు తదితరులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్టును అందజేశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థు లకు పాఠశాల ప్రధానోపాధ్యా యులు వంగిపురం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

## చలివేంద్రాలు ప్రారంభించిన ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్



**సీతానగరం, మార్చి 13 (మేజర్ న్యూస్) :** ప్రస్తుత వేసవి కాలంలో మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలలో ప్రధాన రహదారుల పరిధిలో మరియు బస్సు షెల్టర్లు వద్ద చలివేంద్రాలను ప్రారంభించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంఎల్ఎన్ ప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని కాసాపేట. అంటి పేటతో పాటు పల్లు గ్రామ పంచాయతీల పరిధిలో ప్రస్తుత వేసవికాలంలో ప్రయాణికుల సౌక ర్యార్థం బస్సు షెల్టర్లు వద్ద చలివేంద్రాలను ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శుల ఆధ్వర్యంలో ఆయన చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ప్రయాణికు లకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని . ఈచలివేంద్రాలను వేసవికాలం ఆఖరి వరకు కొన సాగించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కేకే వర్మత ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకు పంపు బాయ్స్ 14మంది ఎంపిక



**సీతంపేట మార్చి 13 (మేజర్ న్యూస్) :** కొత్తూరులో జీసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకులో పనిచేయుటకు పంపు బాయ్స్ ఎంపిక శు క్రవారం సీతంపేట, ఐటిడిఏలో నిర్వహించారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహించారు. అదేవిధంగా వివిధ రకాల ఫిజికల్ పరీక్షలను కూడా నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేశారు. ఈ నియమాకాలకు మొత్తం 24 మంది దరఖాస్తు చేసుకోగా, ధృవపత్రాల పరిశీలనలో 14 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. వీరికి శుక్రవారం రాత పరీక్ష, శారీరక పరీక్షలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఏపీవో జి. చిన్నబాబు మాట్లాడుతూ అభ్యర్థులను అత్యంత పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగానే ఎంపిక చేసామని తెలిపారు. కార్యక్రమంలో జీసీసీ డిఎం కృష్ణ, మేనేజర్ నరసింహులు ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 15వ తేదీన వైఎస్ షర్మిల రెడ్డి యాత్రను జయప్రదం చేయండి





**పార్వతీపురం, మార్చి 13 (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లాలో ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు కొమరాడ మండలం కురుపాం నియోజకవర్గంలో కుమ్మరి గుంట పంచాయతీ డంగభద్ర గ్రామంలో ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ప్రతి గ్రామములో తెలియజేస్తూ లిడికి వలస, బొడ్డవలస, గోచక్క, తదితర గ్రామాలలో పర్యటించి గ్రామ పంచాయతీ పెద్దలతో మాట్లాడి మీటింగ్ కోసం పార్వతీపురం నియోజక వర్గం ఇంచార్జ్ బత్తిన మోహన్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తీళ్ల గౌరీ శంకరరావు, పట్ల సింగు రవికుమార్, పాలక రంజిత్ కుమార్ మర్రాపు తిరుపతిరావు, జక్కువ ప్రసాద్ తదితరులు ప్రచారం నిర్వహించారు.

## పలు గ్రామాల్లో చలివేంద్రాలు ప్రారంభం




**గరుగుబిల్లి, మార్చి 13 (మేజర్ న్యూస్) :** ప్రస్తుత వేసవి కాలంలో మండల పరిధి లోని ఆయా గ్రామ పంచాయతీలలో ప్రధాన రహదారుల పరిధిలో మరియు బస్సు షెల్టర్లు వద్ద చలివేంద్రాలను ప్రారంభించడం జరిగిందని మండల పరిషత్ అభి వృద్ధి అధికారి జి.పైడితల్లి తెలిపారు. మండల పరిధిలోని గరుగుబిల్లి, గొట్టివలస తదితర గ్రామ పంచాయతీల పరిధిలో ప్రస్తుత వేసవికాలంలో ప్రయాణికుల సౌక ర్యార్థం బస్సు షెల్టర్లు వద్ద చలివేంద్రాలను శుక్రవారం ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శుల ఆధ్వర్యంలో చలివేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ప్రయాణికులకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు చలి వేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ చలి వేంద్రాలను వేసవికాలం ఆఖరి వరకు కొన సాగించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు పువ్వల శిరీష, మరడాన భార్గవ్ రామ్, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలు సాగుతో అధిక ఆదాయం



**బాడంగి, మార్చి 13 (మేజర్ న్యూస్) :** మండలం లోని పాల్తేరు గ్రామంలో మిషన్ హార్టికల్చర్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయిల్ పామ్ సహా ఇతర ఉద్యాన పంటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని రామ భద్రపురం ఉద్యాన అధికారిగా మోహన్‌కృష్ణ రైతులకు సూచించారుఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, మొదటి నాలుగు సంవత్సరాలపాటు ఇచ్చే మెయింటెనెన్స్ సహాయం, అలాగే అంతర పంటల సాగుకు లభించే సబ్సిడీల వివరాలను ఆయన వివరించారు. ప్రస్తుతం ఆయిల్‌పామ్ గెల టన్నుకు రూ.21,543 ధర ఉందని తెలియజేశారు. ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటలుగా కోకో, వక్క, మిరియాలు, తమలపాకులు వంటి మిశ్రమ పంటలను సాగు చేయవచ్చని రైతులకు సూచించారు.మిషన్ హార్టికల్చర్ పథకం కింద బోర్వెల్ తీసుకునే రైతులకు వెలుగు విభాగం ద్వారా రుణ సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. అలాగే ట్రాన్స్‌ఫార్మర్ లేదా మెయిన్ లైన్ నుంచి 180 మీటర్ల దూరంలో ఉన్న బోర్వెల్ పాయింట్లకు విద్యుత్ శాఖ ద్వారా ఉచితంగా విద్యుత్ కనెక్షన్ ఇవ్వబడుతుందని వివరించారు. లక్ష్మీ బాలాజీ ఆయిల్‌పామ్ కంపెనీ మేనేజర్ శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగు వల్ల రైతులకు లాభదాయకమైన ఆదాయం లభిస్తుందని చెప్పారు. పాల్తేరు గ్రామంలో ఏర్పాటు చేసిన గెలల సేకరణ కేంద్రాన్ని రైతులు ఉపయోగించు కోవాలన్నారు. గ్రామ పెద్ద పెంట సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు ఉద్యాన పంటల సాగు వైపు మరింతగా దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

## ఎంఆర్ అగ్రహారం సచివాలయాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్



**తెర్లాం, మార్చి 13 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని ఎమ్మార్ అగ్రహారం గ్రామ సచివాలయాన్ని తాసిల్దార్ జి.హేమంత్ కుమార్ శుక్ర వారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ రికార్డులు హాజరు పట్టి వివిధ రకాల పనులకు వచ్చిన అర్జీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా అందే విధంగా చూడాలని ఆదేశించారు. ఒకవేళ ఫిర్యాదారుడు తనకు పని జరగలేదని తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా సమయపాలన పాటించాలని దరఖాస్తు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు సచివాలయశీ పంచాయతీ కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోలకు ఫోజులు తప్ప చేసిందేముంది శూన్యం!

- అక్షరాంధ్ర ఉల్లాస్-2 మరో ఫెయిల్యూర్ కార్యక్రమం - ఇంటి పన్ను వసూలుకు అవార్డు పొందిన కార్యదర్శికి బాధ్యతలు

- మండలంలో చేపట్టిన అన్ని కార్యక్రమాలు ఫెయిల్యూర్





**మెరకముడిదాం, మార్చి 13 (మేజర్ న్యూస్) :** మెరకముడిదాం మండలములో మండల పరిషత్ కార్యాలయం, వెలుగు కార్యాలయ అధికారులు ఇటీవల కాలంలో చేపట్టిన ప్రతీ ఒక్క కాయక్రమం అట్టర్ ఫ్లాప్ అవుతూ వస్తూనే ఉన్నాయి. ఒకటి కాదు రెండు కాదు మండల పరిషత్ కార్యాలయం, వెలుగు కార్యాలయం ద్వారా చేపట్టిన దాదాపుగా ఏ కార్యక్రమం కూడా కార్యరూపం దాల్చడానికి ఆమడ దూరంలో ఆగిపోతున్నాయన్న విమర్శలు వస్తున్నాయి.గతంలో చేపట్టిన నిరక్షరాస్యులను, అక్షరాస్యులుగా తీర్చిదిద్దే "ఉల్లాస్ -1" కార్యక్రమం అయితేనే, అట్టహాసంగా చేపట్టిన పేదవారిని ధనవంతులుగా చేసే" పి. ఫోర్" కార్యక్రమం అయితేనే, గృహ లబ్ధిదారులకు హక్కులు కల్పించే "సమిత్వ" పేరుతో చేపట్టిన కార్యక్రమం అయితేనేమి, "యూనిఫైడ్ సర్వే అనగా సమగ్ర కుటుంబ సర్వే" అయితేనేమి, ప్రస్తుతము జరుగుతున్న ఇళ్ల పన్నులు వసూలు అయితేనేమి, ఈ ఆదివారం జరగబోయే "అక్షరాంధ్ర ఉల్లాస్- 2" కార్యక్రమం అయితేనేమి ఎందెందు వెతికినా అన్నింట అరకొర ప్రోగ్రెసే కనిపిస్తోందన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. డివిజనల్ స్థాయి అధికారులు, జిల్లా అధికారులు వచ్చేటప్పుడు కార్యక్రమాలు అమలు పట్ల ఉన్న శ్రద్ధ మిగతా రోజుల్లో ఇసుమంత ఆయన కనబడకపోవడం శోచనీయం. ముఖ్యంగా పర్యవేక్షణ లోపమే ఇందుకు కారణంగా కనిపిస్తోంది.

దీనికి కారణాలు కూడా లేకపోలేదు. ఈ కార్యాలయానికి సంబంధించిన ఒక ఉన్నత స్థాయి అధికారి శిక్షణ నిమిత్తం ఇటీవల గత రెండు నెలలుగా ఎక్కువ కాలం సెలవులో ఉండటం ఒక కారణంగా కనిపిస్తోంది. కేవలం ఇంటి పన్నుల వసూలు విషయంలో ఏదో ఒక పంచాయతీలో నూటికి నూరు శాతం వసూలు జరిగిందని, ఆ కార్యదర్శికి అవార్డులు వచ్చాయని ఆయన్ను బ్రాండ్ అంబాసిడర్ గా చూపించి ఇంకో పంచాయతీలో పనులు వసూలుకు నియమించినట్లు తెలుస్తోంది. కార్యక్రమము అమలకు చిత్తశుద్ధి లేనప్పుడు ఎవరికి బాధ్యతలు అప్పజెప్పిన ఫలితాలు అంతంత మాత్రం గానే ఉంటాయని పబ్లిక్ టాక్. నిజంగా ఇటీవల చేపట్టిన పైన పేర్కొన్న ఏ కార్యక్రమం అయినా సక్సెస్ అయిందా! అన్నది అధికారులు సెలవిస్తే బాగుంటుందని మండల ప్రజానీకం ప్రశ్నిస్తోంది. పై అధికారులు వచ్చినప్పుడు నలుగురు కార్యదర్శులను పోగేసుకుని ఫోటోలు తీసుకొని కార్యక్రమానికి పబ్లిసిటీ ఇచ్చినంత మాత్రాన కార్యక్రమాలు సక్సెస్ అయిపోతాయని అధికారులు భావిస్తే అది అభివృద్ధికి మరింత ఆటంకం కలిగించే పరిణామముగా మారే అవకాశము లేకపోలేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ద్వారా చేపట్టిన ఏ కార్యక్రమం కూడా సక్సెస్ కాకపోవడంతో, ఇటీవల ఒక కార్యదర్శికి ఇంటి పన్ను వసూళ్లలో వచ్చిన అవార్డును చూపించి మండలమంతా ఇదేవిధంగా అభివృద్ధి చెందుతుందని పై అధికారులకు నివేదికలు ఇవ్వడం పైనా కూడా మిగిలిన కార్యదర్శులు అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. ఇదిలా ఉండగా మండల వెలుగు కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం సంయుక్తంగా, నిరక్షరాస్యలను, అక్షరాస్తులుగా చేర్చే కార్యక్రమం అప్పట్లో చేపట్టిన ఉల్లాస్-1 అటకెక్కింది. ఇది వాస్తవమా కాదా అధికారులు ఒకసారి అవలోకనం చేసుకుంటే మంచిదని నిరక్షరాస్యులు అభిప్రాయం. ఒకే రోజు ఇన్విజిలేటర్లే పరీక్షలు రాసి సుమారు 1880 మందిని ఆ ఉల్లాస్ -1 పరీక్ష ద్వారా అక్షరాసులుగా చేసిశామని చెప్పుకొచ్చారు. అదంతా ఫాల్స్ అని, ఇన్విజిలేటర్లే పరీక్షలు రాసేసారని "మేజర్ న్యూస్" లో పలు వార్తా కథనాలు అప్పట్లో వచ్చాయి. దాని పర్యవసానమే రెండోసారి "అక్షరాంధ్ర ఉల్లాస్ టు" కార్యక్రమానికి నాంది పలికింది. నేడు అధికారులు అదే కార్యక్రమాన్ని పేరు మార్చి" అక్షరాంధ్ర ఉల్లాస్ 2 " గా పిలుస్తూ మరో కార్యక్రమంను కొన్ని నెలలు కింద ప్రారంభించి, ఇన్స్ట్రక్టర్లకు శిక్షణ ఇచ్చారు . అభ్యాసకులకు పాఠాలు చెప్పడం మరిచారు. మీటింగులు తో సరిపెట్టిసి , ఇప్పుడు హఠాత్తుగా ఆదివారం అభ్యాసకులకు పరీక్షలు పెట్టేశారు. "మేజర్ న్యూస్" కు అందిన సమాచారం మేరకు 53 కేంద్రాల్లో, 60 మంది ఇన్విజిలేటర్లతో 2977 మంది అభ్యాసకులకు ఆదివారం పరీక్ష నిర్వహించనున్నారు. నిజానికి మండలంలో అభ్యాసకులు అన్నది, రికార్డుల్లో తప్ప ఎవరన్నది అసలు ఆ అభ్యాసకులకే తెలియదు. ఆదివారం జరగబోయే పరీక్ష మరో ఫాల్స్ కార్యక్రమం అయ్యే అవకాశం లేకపోలేదు. కొన్ని నెలల కిందట" అక్షరాంధ్ర ఉల్లాస్ 2" పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమంనకు ప్రారంభము లో సమావేశం, పరీక్ష ముందు శు క్రవారం సమావేశం తప్ప అభ్యాసకులకు పాఠాలు బోధించే కార్యక్రమం ఈ రెండు నెలల వ్యవధిలో ఒక్కరోజు కూడా చేపట్టలేదని "మేజర్ న్యూస్" పరిశీలనలో తేలింది. అభ్యాసకులకు పాఠాలు చెప్పనప్పుడు ఆదివారం జరిగే "అక్షరాంధ్ర ఉల్లాస్ 2" కార్యక్రమం ను దిగ్విజయం చేయడానికి ఇన్విజిలేటర్లే అభ్యాసకుల అవతారం ఎత్తే అవకాశం ఉంది. అభ్యాసకుల తరఫు న ఇన్విజిలేటర్లే పరీక్షలు రాయాల్సి ఉంటుందని గుస గుసలు వినిపిస్తున్నాయి. ఆదివారం జరగబోయే ఈ కార్యక్రమం కూడా మరో మోసానికి తెరదీసే అవకాశం లేకపోలేదని పలువురు నుంచి విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. " ఆత్మ శుద్ధి లేని యాచారం మదియాల, భాండ శుద్ధి లేని పాకమేల, చిత్తశు ద్ధి లేని శివ పూజ లేలరా! అన్నట్లు మంచి ఉద్దేశ్యముతో చేపట్టని ఏ పని వల్ల అయినా సత్ఫలితాలు పొందలేమని అధికారులు భావించాల్సి ఉంటుందని, ఇప్పటికైనా అధికారులు చేపడుతున్న కార్యక్రమాలపై చిత్తశుద్ధి ఉండాలని పలువురు అభిప్రాయంగా ఉంది. దీనిపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

## మహనీయుల చరిత్రలు మంచి దృక్పథాన్ని కలిగిస్తాయి : టి.శ్రీనివాసరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్



**విజయనగరం టౌన్, మార్చి 13 (మేజర్ న్యూస్) :** విద్యార్థులు ప్రతిరోజూ మహనీయుల చరిత్రలు వినడం వలన వాళ్ళు ఉదార స్వభావం, విశాల హృదయంతో కొత్త ఆలోచనలకు సిద్ధంగా ఉంటారని టూటౌన్ కి చెందిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి. శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పూల్ బాగ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు చేసిన పోరాటం గురించి విద్యార్థులకు వివరించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులుగా నిలిచిపోవడానికి కారణం ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావాలి అని, 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రణాలను త్యాగం చేశారని అన్నారు. విగ్రహదాత బండారు ఆనంద్ బాబు మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం అమరజీవి చేసిన పోరాటం అందరికి తెలియాలన్నారు. మహనీయుల చరిత్రలు విద్యార్థులకు విగ్రహం రూపంలో ప్రతిరోజూ కనబడడం వలన వారిలో ఎంతో పరివర్తన వస్తుందన్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన 2వ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. ప్రమీలరాణి, అమరజీవి పొట్టి శ్రీరాములు సేవా సమితి ప్రోగ్రాం చైర్మన్ బండారు చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో 58 విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘురామరాజు మాట్లాడుతూ దేశం కోసం మహనీయులు చేసిన త్యాగనిరతి తెలియాలనే ఉద్దేశ్యంతో పాఠశాలలో విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆ విధంగా మహాత్మాగాంధీ, సర్దార్ వల్లభాయి పటేల్, అబ్దుల్ కలాం విగ్రహాలు ఏర్పాటు చేసామని, ఇప్పుడు పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేయడం ఆనందశీగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు చెరుకూరి నాగరాజు ప్రధాన కార్యదర్శి బత్తుల కామేష్, ఉపాధ్యక్షులు డిమ్స్ రాజు, కోచైర్మన్ సముద్రాల నాగరాజు, కోశాధికారి ఆరిశెట్టి సందీప్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్యాస్ కొరత వస్తే హోటల్ రంగం మూతే

## – కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే – ఏపీ హోటల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్



**విజయనగరం టౌన్, మార్చి 13 (మేజర్ న్యూస్) :** పశ్చిమ ఆసియా దేశాలలో నెలకొన్న యుద్ధ సంక్షోభం కారణంగా దేశంలో గ్యాస్ కొరత ఏర్పడిన విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని ఏపీ హోటల్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం విజయనగరంలో ఆయన విజయనగరం జిల్లా హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. వాసు తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్యాస్ కొరతను దృష్టిలో పెట్టుకుని పది రోజులు ముందుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు అసోసియేషన్ తరపున ఇవ్వడం జరిగిందన్నారు.

ప్రస్తుతం ప్రభుత్వం గ్యాస్ కొరత లేదని చెబుతున్నా,వాస్తవానికి తమ హోటల్స్ కు తగినంత గ్యాస్ సరిపడా కావడం లేదని తెలిపారు. గ్యాస్ డీలర్లు కూడా సరఫరా పై చేతులెత్తేసారని వివరించారు. ఇదే విధంగా కొన్ని రోజులు పరిస్థితి ఉంటే హోటల్స్, రెస్టారెంట్లు మూసివేసే అవకాశం ఉందన్నారు. హోటల్ రంగం మూతపడితే ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షల మందికి ఉపాధి దూరమవుతుందని తెలిపారు.

ఇప్పటికే కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులతో హోటల్ రంగం అల్లాడిపోతుందని, అలాగే ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో బిజీగా ఉండే సమయంలో గ్యాస్ కొరత మరింత దిగ్భ్రాంతికి గురి చేస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే హోటల్ రంగానికి సరిపడా గ్యాస్ సరఫరా చేయాలని, ప్రస్తుతం ఉన్న గ్యాస్‌ను బ్లాక్ మార్కెట్‌కు తరలిపోకుండా పర్యవేక్షణ చేయాలని కోరారు. జిల్లా హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. వాసు మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో అనేకమంది అద్దె భవనాలలో హోటల్స్ నిర్వహిస్తున్నారని, గ్యాస్‌కు ప్రత్యామ్నాయంగా కట్టెల పొయ్యిలు వినియోగించేందుకు భవన యజమానులు అంగీకరించడం లేదని తెలిపారు. వాస్తవానికి విజయనగరానికి ఉన్న డిమాండ్ ను బట్టి గ్యాస్ సరఫరా కావడం లేదని తెలిపారు. ఈ పరిస్థితి కొనసాగితే హోటల్స్ నడపడం సాధ్యం కాదని అన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 25న ఒంగోలు పట్టణంలో అన్ని జిల్లాల అసోసియేషన్‌లతో సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశంలో తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బాబురావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నవీన్, టిఅనిల్, జిల్లా అసోసియేషన్ కార్యదర్శి కాళ్ళ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గివ్ టు గైన్ థీమ్‌తో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

## – డిసిసిబి మహిళా సిబ్బందికి వ్యక్తిత్వ వికాసం



**విజయనగరం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని "గివ్ టు గైన్–ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ ది ఉమెన్ ఫార్మర్" అనే థీమ్‌తో నాబార్డ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం బ్లూ ఎర్త్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేట్ ట్రైనర్, మోటివేషనల్ స్పీకర్ లారా ఎల్.కిషోర్ ముఖ్య అతిథిగా పాల్గొని డిసిసిబి మహిళా ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలు తమ లక్ష్యాలను సాధించేందుకు "లివ్ టు ఆస్పైర్" అనే సందేశాన్ని అందిస్తూ స్ఫూర్తిదాయకంగా మాట్లాడారు. సోషల్ యాక్టివిస్ట్ వాసవ్య మహిళా మండలి ప్రతినిధి మాధవి గణపతి ప్రస్తుత సామాజిక పరిస్థితులు, మహిళల పాత్రపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున మాట్లాడుతూ బ్యాంకులో మెజారిటీ ఉద్యోగులు మహిళలేనని, సానుకూల దిశగా బ్యాంకును ముందుకు నడిపిస్తున్నారని కితాబిచ్చారు . ఈ కార్యక్రమాన్ని నాబార్డ్ డిడిఎం టి.నాగార్జున సమర్థంవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో డిసిసిబి బ్యాంకు జనరల్ మేనేజర్ కె.వి.వి.ఆర్.ఎన్.సత్యనారాయణ (వాసు), సీనియర్ అధికారులు, హెడ్ ఆఫీస్ మహిళా సిబ్బంది పాల్గొన్నారు.



# పీజీఆర్ఎస్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి : మండల స్పెషలాఫీ సర్ ప్రశాంత్ కుమార్



**రామభద్రపురం, మార్చి 13 (మేజర్ న్యూస్) :** సచివాలయాల్లో పెండింగ్లో ఉన్న పీజీఆర్ఎస్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని మండల స్పెషలాఫీసర్ జి. ప్రశాంత్ కుమార్ సూచించారు. వ ఎండల పరిధిలోని ఆరికతోట సచివాలయాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల్లో గ్రీవెన్స్లో వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అలాగే సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నాలన్నారు. గ్రామంలో ఇళ్ల పన్నుల వసూళ్లు, అసంపూర్తగా ఉన్న పక్కా ఇళ్ల నిర్మాణాలపై కూడా సిబ్బందిని ప్రశ్నించారు. ఈ వేసవికాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలకు అందుతున్న ఆహారం, వసతులు అడిగి తెలుసుకున్నారు.

వేడి ఆహారం అందించి పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజన పథకం పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు ఎంతమంది పరీక్షలు రాస్తున్నారు హాల్ టికెట్లు తదితర వాటిపై కూడా హెచ్ఎం కృష్ణవేణితో చర్చించారు. అనంతరం బూసాయవలస సచివాలయం కూడా సందర్శించి రికార్డులు పరిశీలించారు. రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలపైనా విఆర్వో రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. గత నెలలో మండల అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించిన స్పెషల్ రెవెన్యూ సదస్సులో వచ్చిన ఫిర్యాదు ఎంత వరకు పరిష్కరించారని అడిగారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అపోహలు నమ్మొద్దు..గ్యాస్ నిల్వలు సరిపడే ఉన్నాయి : తహసిల్దార్ ఎస్.రమా లక్ష్మి

**కొత్తవలస. మార్చి 13 మేజర్ న్యూస్ :** కొత్తవలస మండలంలో గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్ బండ నెలలు సరిపడే ఉన్నాయని ఎవరు ఆందోళన చెందవద్దని కొత్తవలస తహసిల్దార్ రామలక్ష్మి తెలిపారు. ఈ మేరకు ఆమె శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు కొత్తవలస పట్టణంలో ఉన్నటువంటి ప్రియదర్శిని గ్యాస్ ఏజెన్సీ. మానస గ్యాస్ ఏజెన్సీలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు యుద్ధం కారణంగా గ్యాస్ సరఫరా నిలిపిస్తున్నారని అపోలో వచ్చాయని అలాంటివి ఎవరూ నమ్మొద్దని ఎప్పటిలాగే గ్యాస్ నిరంతరం సరఫరా అవుతుందని ఆమె అన్నారు. అనంతరం ఆయా ఏజెన్సీ లో ఉన్న రికార్డులను పరిశీలించారు. రికార్డులను సక్రమంగా ఎటువంటి అక్రమాలకు పాల్పడలేదని ఆమె తెలియజేశారు.



# జరజాపుపేట ఉన్నత పాఠశాలలో 'పై' డే



**నెల్లిమర్ల, మార్చి 13, మేజర్ న్యూస్ :** గణితం అంటే కేవలం లెక్కలు మాత్రమే కాదు, అది ఒక అద్భుతమైన కళ అని నిరూపిస్తూ నగర పంచాయతీ పరిధి జరజాపుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'పై' డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ'పై' దినోత్సవాన్ని పురస్కరించుకుని, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. కామేశ్వరి అధ్యక్షతన ఈ గణిత ఉత్సవాలు నిర్వహించారు. ఏపీ మ్యాథ మెటిక్స్ ఫోరం జిల్లా శాఖ, పాఠశాల రామానుజన్ గణిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. గణిత ఉపాధ్యాయుల, క్లబ్ ఇన్చార్జ్ శివుకు బంగారయ్య పర్యవేక్షణలో విద్యార్థులకు గణితంపై ఆసక్తి కలిగించేలా పలు ఆసక్తికరమైన పోటీలు నిర్వహించారు. ఆకట్టుకున్న ఆరు విభిన్న పోటీలు నిర్వహించారు. పై మెమరీ ఛాలెంజ్: 'పై' విలువలోని దశాంశ స్థానాలను గుర్తుంచుకునే సామర్థ్య పరీక్ష. పై ఆర్ట్ అండ్ పోస్టర్ క్రియేషన్: చిత్రలేఖనం ద్వారా గణిత భావనల ప్రదర్శన. రియల్ లైఫ్ ఇన్ మ్యాథమెటిక్స్: నిత్యజీవితంలో గణిత నమూనాల ప్రాముఖ్యతపై పోటీలు నిర్వహించారు. గణిత నాటిక: "ఒకవేళ ప్రపంచంలో 'పై' అనే విలువ లేకపోతే ఎలా ఉండేది" అనే అంశంపై విద్యార్థులు వేసిన నాటకం అందరినీ ఆలోచింపజేసింది. ఈ వేడుకలు విద్యార్థుల్లో గణితం పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి, సబ్జెక్టుపై మక్కువ పెంచాయని ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసింది. అనంతరం విజేతలకు హెచ్ఎం కామేశ్వరి బహుమతులు ప్రదానం చేశారు.

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలుస్తున్నారు

## యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ప్రసన్నకుమార్



**రామభద్రపురం, మార్చి 13(మేజర్ న్యూస్) :** సమాజంలో నేడు మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నిలుస్తున్నారని యుటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ప్రసన్నకుమార్ తెలిపారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో బాలికా విద్యపట్ల ప్రత్యేక దృ ష్టిపెట్టి బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం, ఊరిబడిని కాపాడుకుందా అనే పిలుపును తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచడంలో మహిళా ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను దుస్సాలువలతో సత్కరించి, జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి కేశవరావు, యుటిఎఫ్ మండల సహాధ్యక్షులు ఎం. జ్యోతి, యుటిఎఫ్ నాయకులు సుధాకరరావు, శంకరరావు, శ్రీరాములునాయుడు, సింహాచలం, అప్పారావు, చంటి, రాంబాబు, రామభద్రపురం ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ హెచ్ఎం దమయంతి, ఆరికతోట ఉన్నత పాఠశాల హెచ్ఎం కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# పదో పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**రామభద్రపురం, మార్చి 13 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలో ఈ నెల 16 నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు మండల విద్యాశాఖాధికారి ఆమిటి తిరుమల ప్రసాద్ తెలిపారు. రెండు సెంటర్లలో జరగనున్న ఈ పరీక్షలకు 464మంది పరీక్షలు రాయనున్నారని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 218 మంది, గ్లోబల్ వ్యూ స్కూల్ 246 మంది పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఈ రెండు సెంటర్లలో ప్రతీ రూముకు బెంచీలు, తాగునీరు ఏర్పాటు చేస్తున్నామని, అలాగే వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. మాస్ కాపీయింగ్కు అవకాశం లేకుండా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని తెలిపారు. ఎవరి దగ్గర సెల్ ఫోన్లు ఉండడానికి వీలు లేదని, మాస్ కాయింగ్కు పాల్పడితే డిబార్ చేస్తామని, దీనికి ఇన్విజిలేటర్లే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు.

# రైతు పక్షపాతి చంద్రబాబు ప్రభుత్వం



**రామభద్రపురం, మార్చి 13 (మేజర్ న్యూస్) :** రాష్ట్రంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం రైతు పక్షపాతిగా పేరు తెచ్చుకుందని రామ భద్రపురం వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ప్రతి నిధి చొక్కావు రామారావు తెలిపారు. స్థానిక బ్యాంకు కార్యాలయంలో బుధవారం అన్నదాతా సుఖీభవ- పీఎం కిసాన్ కింద రైతుల ఖాతాల్లో శుక్రవారం నగదు జమ చేస్తున్న సందర్భంగా రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇందులో భాగంగా రానున్న ఖరీఫ్ సీజన్‌కు పంట మదువుల కోసం ఈ డబ్బులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. 3వ విడత వేసిన ఈ నిధులతో ఈ ఏడాది రూ.20 వేలు రైతుల ఖాతాల్లో జమచేయడం జరిగిం దన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. రైతులు సేద్యం చేస్తున్న వంటలకు లాభసాటిగా చేయడానికి ఎన్నో పథకాలు రూపొందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వసంతుల తిరుపతిరావు, తెలుగుదేశం నాయకుడు వసంతుల వెంకటరావు, జనసేన నాయకుడు మహంతి ధనంజయరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తలారి చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ 15వ వార్షికోత్సవం



**లక్క వరపు కోట, మార్చి 13 (మేజర్ న్యూస్) :** మండలం లోని ఎల్ కోట తలారి గ్రామం లో గల చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ 15 వ వార్షి కోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ కోట రూరల్ సిఐ ఎల్.అప్పలనాయుడు పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు అల్ ద బెస్ట్ చెబుతూ విద్యార్థుల తన చేతుల మీదుగా పరీక్షా సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొట్యాడ జడ్పీ హైస్కూల్ జామి అప్పలనాయుడు, సంస్థ వ్యవస్థాపక కార్య దర్శి గుమ్మడి శ్రీనివాసరావు కొట్యాడ సర్పంచ్ దేవీ మహేష్ దంపతులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తాను బాగు పడి అందరి చేత సహాబాస్ అని పించు కోవాలి అనే తపన తో స్వీయ శిక్షణ ద్వారా కృషి చేస్తే తప్పకుండా విజయం సాధిస్తారు అని పట్టు దల తో ప్రయత్నం చేయాలి అని విద్యార్థులకు సూచించారు చెడు వ్యాసనాల జోలికి పోకూడదు అని దీని వలన భవిష్యత్తులో అనేక సమస్యలు ఎదురు అవుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో కొట్యాడ స్కూల్ ఉపాధ్యాయులు చేయూత సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి. ఎంఈఓలు



**కొత్తవలస, మార్చి 13 (మేజర్ న్యూస్) :** మండలంలో ఈనెల 16వ తారీఖున అనగా సోమవారం నుంచి జరగబోయే 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని కొత్తవలస మండల విద్యాశాఖ అధికారులు. శ్రీదేవి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు వారు శుక్రవారం కొత్తవలస జిల్లా పరిషత్ హైస్కూల్ పరిశీలించారు మండలంలో నాలుగు సెంటర్లలో ఏర్పాటు చేశారని. 1. జిల్లా పరిషత్ హై స్కూల్. అర్ధన్న పాలెం సమీపంలో గల ఆదర్శ పాఠశాల. వియ్యంపేట. సోషల్ వెల్ఫేర్. జిందాల్ నగర్ లో ఉన్న జిందాల్ భారతి విద్యా మందిర్ లో. ఈ ఏడాది 855 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతారని వారు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు విద్యార్థులు మొదటి రోజు అనగా సోమవారం ఆయా సెంటర్లకు అర్ధగంట ముందుగా వచ్చి నోటీస్ బోర్డ్ లో ఉన్నటువంటి నంబర్లను చూసుకొని వారి కేటాయించిన రూముల్లోకి వెళ్లి పరీక్షలు రాయవలసిందిగా తెలిపారు. ఇందుకుగాను ఆయా పాఠశాలలో త్రాగునీరు. ఎలక్ట్రికల్. బెంచిలను సిద్ధంగా ఉంచామని ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని వారు తెలిపారు.

# జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ధర్నా




**విజయనగరం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయనగరం అర్బన్ పరిధిలో గుంకలాం జగనన్న కాలననీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ విజయనగరం పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద శుక్ర వారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి శంకరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతి పెద్ద మూడవ కాలనీగా పేరుగాంచిన విజయనగరం గుంకలాం జగనన్న కాలనీ ప్రభుత్వ కాలనీగా మార్చినా మంచినీటి సరఫరా, వీధిలైట్లు ఏర్పాటు వంటి కనీసం మౌలిక వసతులు కల్పించలేదని చెప్పారు. ప్రధాన రహదారి పాడైందని, అంబులెన్సు రావాలన్నా, ఆసుపత్రికి వెళ్లాలన్నా కాలనీవాసులు నరక యాతన అనుభవిస్తున్నారని తెలిపారు. ఈ కాలనీలో 12976 ఇల్లు మంజూరు చేశారని, సుమారు 879 మంది ఆరు బ్లాకుల్లో నివసిస్తున్నారని చెప్పారు. ఇక్కడ చదువు కునేందుకు ఎలి మెంటరీ స్కూల్,అంగన్వాడీ కేంద్రం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదన్నారు. దొంగల బెడద తీవ్రంగా ఉన్నందున నైట్ పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని, సచివాలయం కూడా లేదని తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజుకు వినతి పత్రం సమర్పించారు. సమస్యలు రెండురోజుల్లో పరిష్కారం కాకపోతే పోరాటం ఉధృతం చేస్తామని శంకరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర కార్యదర్శి బూర్లి రమణ, గుంకలాం జగనన్న కాలనీ ప్రజలు, నాయకులు శాంతి, సుధ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణ నష్ట నివారణ కోసం హెల్మెట్ ధరించాలి : ఎస్ఐ




**గుర్ల, మార్చ్ 13 (మేజర్ న్యూస్) :** ప్రాణ నష్ట నివారణ కోసం వాహన చోదకులు హెల్మెట్ ధరించాలని ఎస్ ఐ నారాయణ రావు తెలిపారు.శుక్రవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ముందు వాహనదారులకు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ తమ అజాగ్రత్త వలన హెల్మెట్ ధరించకపోవడంతో చాలామంది తలకు బలమైన గాయాలు తగిలి ప్రాణాలు కోల్పోతున్నారని వాహన చోదకులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.పోలీస్ శాఖ ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గుతాయని వివరించారు. అలాగే అపరిచితుల ఫోన్లు ఏమైనా వస్తే వెంటనే తమ దగ్గరలో ఉన్న పోలీసులకు తెలియజేయాలి అన్నారు లేదంటే సైబర్ నేరగాళ్లు మోసాలకు బలై పోతారని హెచ్చరించారు. ఇప్పటికే ఎంతోమంది సైబర్ని ఎరగాలి ఉచ్చులో పడి మోసపోతున్నారని అప్రమత్తత అవసరమన్నారు,అలాగే మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాల గురించి వివరంగా అవగాహన కల్పించారు.ప్రజలు చట్టాలను అవగాహన పెంచుకోవాలని పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ అందించిన మన ముఖ్యమంత్రి చంద్రబాబు : ఎమ్మెల్యే కళా వెంకటరావు



**గుర్ల, మార్చి 13 (మేజర్ న్యూస్) :** రైతు సంక్షేమమే ధ్యేయంగా ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ అందించిన మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట రావు అన్నారు.శుక్రవారం పెనుబర్తి జంక్షన్ లో గల కె ఏ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన అన్నదాత సుఖీభవ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నెముక, రైతు లేక పోతే తిండి లేదు. పంటలలు పండించేది రైతులేనని అలాంటి.రైతుల కోసం కూటమి ప్రభుత్వం వారి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. వ్యవసాయ రంగం లో యాంత్రీకరణ, బిందు సేద్యం తో పంటలను పండించే అందుకు సిఎం.చంద్రబాబు నాయుడు అందించిన కృషి రైతులకు ఎంతో ఉపయోగకరమైన దాని అన్నారు.

గత ప్రభుత్వం బిందు సేద్యం కు నిధులు విడుదల చేయలేదన్నారు. వాటికి 2200 కోట్ల రూపాయలు బకాయిలు పెట్టినరన్నారు. ధరల స్థిరీకరణ కిసాన్ బడ్జెట్ లో 10 వేళా కోట్లు రూపాయలు కేటాయించి ఒక్కరూపాయి కూడా ఖర్చు చేయిని ఘనత గత ప్రభుత్వనీదే అన్నారు. ఎన్నికల లో హామీ ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకను సూపర్ హిట్ గా అమలు పరిచామని అన్నారు.ఈ కార్య క్రమం లో రాష్ట్ర కార్యదర్శి రాం మాల్లిక్ నాయుడు మాట్లడుతూ కూటమి ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం 16 వేల ఉపాధ్యాయులు నియామకాలు,6 వేల పోలీస్ ఉద్యోగుల ను భర్తీచేసమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి వెన్నె సన్యాసి నాయుడు,మాజీ ఎంపిపి పి బలరాం, మాజీ ఆర్ఈసిఎస్ చైర్మన్ డి రామచంద్రుడు, బిజెపి నాయకులు కనకరాజు, శ్రీనివాసరావు, జనసేన నాయకులు వి.శ్రీనివాసరావు, అధికారులు, రైతులు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ఉధ్యాన పంటల వైపు మళ్ళాలి : కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**బొబ్బిలి, మార్చి 13 (మేజర్ న్యూస్) :** రైతుల ఆదాయం పెంచడం కోసం ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. బొబ్బిలి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ మూడో విడత నిధుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ క్రింద జిల్లాలో 2,27,700 మంది రైతు కుటుంబాలకు రూ.127.63 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రైతుల అభివృద్ధి, వ్యవసాయంలో కొత్త ఆవిష్కరణల అమలు పై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. జిల్లాలో ఇప్పటికీ చాలా మంది రైతులు సంప్రదాయ పద్ధతిలో వరి సాగుపైనే ఆధారపడుతున్నారని పేర్కొన్నారు.

అయితే రైతులు కూరగాయలు, పండ్ల తోటలు వంటి ఉద్యాన పంటల వైపు మళ్లితే ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సంవత్సరంలో జిల్లాలో ఉద్యాన సాగును మరింత విస్తరించేందుకు లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో సుమారు 6000 ఎకరాలను ఉద్యాన పంటల సాగులోకి మార్చేందుకు ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. రైతులకు అవసరమైన బోర్‌వెల్లు, విద్యుత్ కనెక్షన్లు, రుణ సదుపాయాలు వంటి మౌలిక సదుపాయాలను ప్రభుత్వం ద్వారా అందిస్తామని తెలిపారు. రైతులు సహజ పద్ధతిలో పండించిన పంటలకు పట్టణ ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. రైతుల పంటలను వినియోగదారులతో అనుసంధానం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. రిలయన్స్ ఫ్రెష్ వంటి సంస్థలతో పాటు ఇతర మార్కెట్ వ్యవస్థల ద్వారా రైతులకు మార్కెట్ లింకేజీలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎ1) రైతులకు ఎంతో సహాయకారిగా ఉంటుందన్నారు.

# ఏపీలో ఉద్యోగులకు శుభవార్త..

**- 2నెలల పితృత్వ సెలవు, వెల్నెస్ లీవ్ పేరుతో 15 రోజులు సెలవు...**



**హుకుంపేట, మార్చి 13, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమ కోసం కీలక నిర్ణయం తీసుకుంది. పిల్లల సంరక్షణలో తల్లిదండ్రుల భాగస్వామ్యం , ఉద్యోగాలు చేసే మహిళల ఇబ్బందులు తొలగించే దిశగా సరికొత్త ఆలోచన చేసింది. ఉద్యోగులకు మూడో సంతానం నుండి రెండు నెలల పితృత్య సెలవులు ప్రయోగాత్మకంగా ఇవ్వనుంది. ఈమేరకు అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్లో జనాభా వృద్ధిరేటు తగ్గుతుందని.. ఈ పరిస్థితిలో మార్పు తెచ్చేందుకు కొన్ని కార్యక్రమాలను అమలు చేయబోతున్నట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో చైల్డ్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. 50 మందికి పైగా మహిళా ఉద్యోగులు ఉన్న చోట వీటిని ప్లాన్ చేయనున్నారు. మహిళల కోసం పింక్ టాయిలెట్స్, షీ క్యాబ్స్ సేవలు మరింత అందుబాటులోకి తీసుకురానున్నారు. అలాగే ఏపీ ప్రభుత్వం 23వర్కింగ్ విమెన్స్ హాస్టల్స్ మంజూరు చేసింది. విశాఖపట్నంలో మూడు వర్కింగ్ విమెన్స్ హాస్టల్స్ ను కూడా నిర్మిస్తోంది. వీటి కోసం రూ. 172 కోట్లు ఖర్చు చేస్తోంది. రాబోయే రోజుల్లో లక్ష పట్టణ జనాభాకు కనీసం ఒక విమెన్స్ హాస్టల్ ఉండాలంటున్నారు. ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ప్రతీ నాలుగో శనివారం ఆరోగ్య ఆంధ్ర ప్రజా వేదిక నిర్వహిస్తారు. ప్రతి కుటుంబానికి సమగ్ర ఆరోగ్య బీమా,సంజీవనిని అమలు చేస్తున్నారు. అలాగే రాష్ట్రంలో సంతాన లేమికి రాయితీ వైద్యం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ హాస్పిటల్లో సంతానపరంగా ఇబ్బంది పడుతున్న దంపతులకు ఐవీఎఫ్ సేవలకు రాయితీ అందిస్తారు. రాష్ట్రంలో రెండో సంతానం నుంచి రూ. ఈ 25వేల ప్రోత్సాహం కూడా అందించనున్నారు. అంతేకాదు ఏపీ ప్రభుత్వం షీ సెక్షన్ ప్రసవాలను తగ్గించాలని భావిస్తోంది. ప్రస్తుతం 67.5శాతం ఉండగా.. దానిని 40శాతం కంటే తగ్గించాలని టార్గెట్ పెట్టుకున్నారు. 50వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణకు రెండేళ్ల ముందు వెల్నెస్ లీవ్ పేరుతో రూ. 50వేల వరకు ఆరోగ్య ప్రయోజనం చేకూర్చనున్నారు. వీరికి 15రోజుల పాటూ సెలవ్ కూడా మంజూరు చేయనున్నారు. ఈ విరామ సమయంలో వారు పరీక్షలు చేయించుకుని ఆరోగ్యాన్ని చూసుకునేందుకు అవకాశం ఉంటుంది.

# టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 15 వినతులు



**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 15 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం తన ఛాంబర్ లో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించ్చదుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 15 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో మధురవాడ జోనుకు 02, ఈస్ట్ జోనుకు 04, సౌత్ జోనుకు 02, నార్త్ జోనుకు 03, పెందుర్తి జోనుకు 02, గాజువాక జోనుకు 02 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

# మహిళల భద్రతపై అవగాహన సదస్సులు

**- వీసీఎస్‌సీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు - సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం - వేధింపులపై మహిళల ఐసిసి కు ఫిర్యాదు చేయాలి - మహిళల రక్షణకు చట్టాలు తోడుగా శక్తి యాప్ - ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్త గా ఉండాలి**



**(విశాఖ క్రైం : మేజర్‌న్యూస్)**

మహిళల నెల సందర్భంగా మహిళల భద్రత, హక్కులపై అవగాహన కల్పించేందుకు విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. శుక్రవారం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో పోష్ (ప్రివెన్షన్ ఆఫ్ సెక్స్ ల్ హార్స్మెంట్) చట్టం మరియు మహిళల సైబర్ భద్రతపై రెండు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు లక్ష్మీ ముక్కవల్లి, కిషోర్ దాసరి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా సీమా సిక్రి మహిళలపై లైంగిక వేధింపులను నిరోధించే పోక్సో చట్టం గురించి విస్తృతంగా వివరించారు. కార్యాలయాల్లో వేధింపులు ఎదురైనప్పుడు వాటిని ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ (ఐసిసి) కు ఎలా ఫిర్యాదు చేయాలి, ఆ ప్రక్రియ ఎలా ఉంటుంది అనే విషయాలను వివరించారు. అలాగే మహిళలను లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న తాజా సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా వేధింపులు వంటి ఘటనల నుంచి ఎలా జాగ్రత్త పడాలి, సమస్యలు ఎదురైతే ఎక్కడ ఫిర్యాదు చేయాలి అనే అంశాలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని నవీన్ జగ్గుమంత్రి సమన్వయం చేశారు. కార్యక్రమంలో జేసీఐ విశాఖ పోర్ట్ సిటీ సభ్యులు కూడా పాల్గొని అవగాహన కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంకు సహకారం అందించి అవకాశాన్ని కల్పించిన స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ (ఎస్డిఐ) సీఈఓ మరియు కార్యదర్శి విజయ్ కుమార్‌కు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# డిప్యూటీ సీఎం 2,13,51 జీవోలు రద్దు చేసి పాడేరు పర్యటించాలి



**అరకులోయ, మార్చి 13, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పాడేరు పర్యటిస్తున్న నేపథ్యంలో ఆదివాసులను జల సమాధి చేసే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతుల జీవోలు 2,13,51 రద్దు చేయాలని, ఉద్యోగ,ఉపాధ్యాయ నియామక శతశాతం రిజర్వేషన్లపై ఎగ్జిక్యూటివ్ జారీ చేసి ఆదివాసులతో నియామకాలు చేపట్టాలని, ఆదివాసీ ప్రత్యక డిఎస్సీ ప్రకటించాలని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. అరకులోయ గిరిజన సంఘం భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలాదేవ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి, అరకులోయ, చింతపల్లి, జి కె వీధి, కొయ్యూరు మండలాల పరిధిలో గుజ్జెలి, చిట్టంవలస, పెదకోట,ఎర్రవరం,సీలేరు ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో 6100 మెగావాట్ల కరెంటు ఉత్పత్తి సామర్థ్యంతో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ బాధ్యతలను నవయుగ, అదాని, శిరిడి సాయి ఎలక్ట్రికల్ కన్స్ట్రక్షన్, మెగా బడా కార్పొరేట్ కంపెనీలకు ఆదివాసుల హక్కులు, చట్టాలను ఉల్లంఘించి రాష్ట్ర కూటమి ప్రభుత్వం అప్పగించిందని పేర్కొన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే 25 పంచాయితీలు 250 గ్రాములు సుమారు 60 వేల మంది ఆదివాసులు వేల ఎకరాల జిరాయితి అటవీ భూములు,కాఫీ తోటలు, వన్యప్రాణులు జల సమాధి అవుతాయని ఈ మేరకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్లు 2,13,51 తక్షణమే రద్దు చేస్తూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేసి ఉత్తర్వులు జారీ చేసి పాడేరు పర్యటించాలని ఆయన డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీలో ఆదివాసీ ప్రాంతాల్లో శతశాతం ఉపాధ్యాయ పోస్టులకు గిరిజనులకు రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చారని నేటికీ స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయకపోవడం వల్ల మెగా డీఎస్సీలో సుమారు 4,500 ఉపాధ్యాయ పోస్టులు ఆదివాసులు కోల్పోయారని, ఒక్క అల్లూరి జిల్లాలోనే 92 శాతం ఉపాధ్యాయ పోస్టులు నాన్ లోకల్ తోనే భర్తీ చేశారని, 2026 డీఎస్సీ నిర్వహణకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్నా నేపథ్యంలో టెట్ పరీక్షలు కూడా జరిగాయని, కానీ నూరు శాతం రిజర్వేషన్ ఉత్తర్వులు జారీ కాకపోవడం వల్ల ఆదివాసుల్లో తీవ్ర నిరసన నిస్పృహ పెరిగిందని ఆయన చెప్పారు. ఇటువంటి పరిస్థితుల్లో 2026 డిఎస్సీలో ఆదివాసీ యువతకు న్యాయం చేయాలని, ప్రభుత్వం రిజర్వేషన్ అమలుకు తక్షణ ఉత్తర్వులు జారీ చేయాలని,అప్పటి వరకు 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ఉపాధ్యాయ ఖాళీ పోస్టులను జనరల్ డిఎస్సీలో విలీనం చేయవద్దని,ఆదివాసీ ప్రత్యక డిఎస్సీ నోటిపికేషన్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాడేరు వచ్చే ముందే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ జారీ చేసిన జీవోలు 2,13,51 రద్దు చేయాలని,ఆదివాసులకు ఉద్యోగ,ఉపాధ్యాయ నూరు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఆదివాసీ ప్రత్యక డిఎస్సీ ఇచ్చి తీరాలని పొద్దు. బాలదేవ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి జి.బుజ్జిబాబు, మండల ఉపాధ్యక్షులు, మాజీ ఎంపిటిసి బురిడీ దశరథ్ పాల్గొన్నారు.

## నేడు అభ్యుదయ వాదుల ఆత్మీయ సమ్మేళనం



**అరకులోయ, మార్చి 13, మేజర్‌న్యూస్:** అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో భావజాలం గల అభ్యుదయ వాదుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు విశ్వం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మిస్టర్ యూనివర్స్ తెలిపారు. స్థానిక శాఖా గ్రంథాలయంకు ఆనుకొని ఉన్న క్రీడామైదానంలో ఈనెల14వ తేదీ శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆయన శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. కుల, మతాలు లేని సమాజాన్ని స్థాపించడానికి ఈ ఆత్మీయ సమ్మేళనం దోహదపడుతుందని భావిస్తున్నామన్నారు. మేధావి వర్గం అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని కుల,మతాలకు అతీతంగా పనిచేసే విధంగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. ఈ మేరకు భావజాలం గల అభ్యుదయవాదులంతా ఆత్మీయ సమ్మేళనానికి హాజరై జయప్రదం చేయాలని మిస్టర్ యూనివర్స్ కోరారు.

# గీతం హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక



**విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 13, మేజర్‌న్యూస్:** ఎఐయు ఆధ్వర్యంలో తమిళనాడులోని వి.ఐ.టి విశ్వవిద్యాలయం (వెల్లూరు) లో ఈ నెల 17వ తేదీ నుంచి 21 వరకు జరగనున్న దక్షిణ మండల (సౌత్ జోన్) అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గొనే గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పురుషుల హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక శుక్రవారం జరిగింది. గీతం హ్యాండ్‌బాల్ జట్టు కెప్టెన్‌గా టి.జి. రాఘువేంద్ర రెడ్డి వ్యవహరిస్తారని, జట్టు సభ్యులుగా ఎస్.స్నేహిత్, కె.కార్తికేయ, డి.రాజు, హేమంత్ వెలగపూడి, జి.అమితఆర్య, రాయుడు సోమిషెట్టి, కె.జయషుక్, స్వరూప్ నారాయన్ సాహు, సిహెచ్. ఉజ్వలకుమార్, యు.రామచరణ్‌పవన్‌కుమార్. వి.జ్ఞాన్‌సాయిచరణ్, ఎమ్.రవికిరణ్, ఎల్.భానుతేజ వ్యవహరిస్తారని, జట్టు మనేజర్‌గా గీతం క్రీడా విభాగం డిప్యూటీ డైరక్టర్ ఎన్. శ్రీనివాస్ ఉంటారని గీతం కేంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్‌కార్తీక్ తెలిపారు. శుక్రవారం జరిగిన ఈ జట్టు ఎంపికను గీతం క్రీడా విభాగం సీనియర్ మేనేజర్ కె.తపశ్వి హజరై క్రీడాకారులను అభినంధించారు.

# ఆంధ్రవిశ్వవిద్యాలయం కరాటే పురుషులు, మహిలల జట్టు ఎంపిక



**విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 13, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం కరాటే పురుషులు మహిళల జట్టు ఎంపిక జరిగింది. ఈసందర్భంగా ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్ విజయమోహన్ తెలియజేస్తూ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటి పురుషులు, మహిళల జట్లు ఏ ఐ యూ ఆధ్వర్యంలో బోపాల్ ఎస్ఎజిఈ యూనివర్శిటి లో మార్చి 16 నుంచి 21 వరకు కరాటే పోటీలు జరుగుతాయన్నారు. కరాటే క్రీడాకారులను అభినందిస్తూ వర్సిటికి పతకాలు సాదించి వర్సిటికి మంచి పేరు తేవాలన్నారు. పురుషులు, మహిళా జట్టు కోచ్ కె. గౌరి, మేనేజర్ గా కె. చిన్నారావు వ్యవహరిస్తారన్నారు. క్రీడాకారులు పాల్గొన్నారు.

# రూ. 5 లక్షల పరిహారం అందజేత



**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** ప్రమాదవశాత్తు మరణించిన సాడి లక్ష్మణరెడ్డి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా సొమ్మును భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎంవీపీ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. టీడీపీలో చురుకైన కార్యకర్తగా సేవలందించిన ఆనందపురం మండలం వెల్లంకి గ్రామానికి చెందిన లక్ష్మణరెడ్డి కాలు జారి రిజర్వాయర్ లో పడి మృతి చెందారు. దీంతో ఆయన భార్య సాడీ అరుణకు పరిహారం మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ టీడీపీ కుటుంబ సభ్యులైన కార్యకర్తలను ఆదుకోవడానికి పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలియజేశారు. కార్యకర్తల సంక్షేమ కార్యక్రమాలను మంత్రి నారా లోకేష్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, కాకర రమణ, సాడి ముత్యాల రెడ్డి, కాకర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ వేదికగా ఫార్మా అన్వేషన్ కార్యక్రమం

## – రాష్ట్రస్థాయి సదస్సుకు వేదికైన ఏయూ




**విశాఖ ఎడ్యుకేషన్, మార్చి 13, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఫార్మశీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సహకారంతో ఏయూ వేదికగా శనివారం ఫార్మా అన్వేషన్ 2026 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మశీ కళాశాల ఏర్పాటు అయి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భం, ఏయూ శతాబ్ది వేడుకల సందర్భంగా ఈ కార్యక్రమం జరగడం ఏంతో సంతోషాన్ని ఇస్తోందన్నారు. పరిశ్రమలు–విశ్వవిద్యాలయం అనుసంధానం చేస్తూ నిర్వహించే కార్యక్రమంగా దీనిని తీర్చిదిద్దామన్నారు. ఫార్మశీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జషుబాయ్ హెచ్ చౌధురి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఫార్మశీ పరిశ్రమల ప్రతినిధులు, ఫార్మశీ రంగ నిపుణులు వస్తారన్నారు. ఫార్మశీ విద్యార్థుల నవ్య ఆలోచనలను పంచుకుంటూ, వారి ఆవిష్కరణలను కార్యరూపంలో చూపడానికి అవసరమైన మార్గదర్శకం, సహకారం అందించే వేదికగా ఇది నిలుస్తుందన్నారు. యువతకు వివిధ అంశాలలో పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలచిన వారిని జాతీయ స్థాయి పోటీలకు తీసుకువెళతామన్నారు. చిన్న ఆలోచనలు కూడా ఎంతో బలమైన ఆవిష్కరణలకు మూలంగా నిలుస్తాయన్నారు. ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.గిరిజా శంకర్ మాట్లాడుతూ బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఫార్మ అన్వేషన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహిస్తున్నామన్నారు ఫ్యూచర్ ఫార్మ ఒకో సిస్టమ్– ఫోస్టరింగ్ సినర్జీ ఎమాంగ్, ఎకడమియా, ఇండస్ట్రీ, రీసెర్చ్, రెగ్యులేటరీ అండ్ ప్రాక్టీస్ అనే దీంతో కార్యక్రమం చేపడుతున్నామన్నారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమంలో కీలకోపన్యాసాలు, పానల్స్లషన్, ఫార్మ ఐడియాథాన్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దాదాపు 800 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. కార్యక్రమంలో ఏపి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఎల్.ఎన్ ప్రసాద రెడ్డి, కో కన్వీనర్ ఆచార్య ఎం. మురళీకృష్ణ కుమార్, ఫార్మశీ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సుకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు.

# స్వేచ్ఛాయుత వాతావరణం యువతకు కల్పించాలి

## – ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్




**విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 13, మేజర్‌న్యూస్:** ఆంధ్రా యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఇన్ క్లూజన్ సి ఎస్ ఎస్ ఐ సోషల్ వర్క్ విభాగం సంయుక్తంగా "యువత మానసిక ఆరోగ్యం మరియు సామాజిక సమ్మిళితం" అనే అంశంపై ప్రత్యేక సదస్సును నిర్వహించాయి. ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తూ యువతను ఒత్తిడికి దూరంగా ఉంచాలని సూచించారు. నేటి యువత విద్యాపరమైన ఒత్తిడి, సామాజిక అంచనాలు, కుటుంబ బాధ్యతలు, ఆర్థిక ఆందోళనలు మరియు వ్యక్తిత్వ గుర్తింపు వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా యువతను లక్ష్యంగా చేసుకుని అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. విద్యార్థులు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ఉపాధి పొందేందుకు తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, సమాజంలో సమ్మిళిత వాతావరణం ఉన్నప్పుడే యువత సురక్షితంగా, గౌరవప్రదంగా, శక్తివంతంగా ఎదుగుతారని ఆయన అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సోషల్ వర్క్ విభాగాధిపతి, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్. హరనాథ్ మాట్లాడుతూ, "ఒంటరితనానికి సామాజిక సమ్మిళితమే పరిష్కారం" అని పేర్కొన్నారు. సమాజంలో తమకు గుర్తింపు, గౌరవం లభిస్తున్నాయనే భావన యువత మానసిక ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. యువత మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడం అనేది కుటుంబాలు, పాఠశాలలు, ప్రభుత్వాలు మరియు సామాజిక సంస్థల ఉమ్మడి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. సి ఎస్ ఎస్ ఐ డైరెక్టర్ డాక్టర్ పి. సుబ్బారావు మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా యువత ఒత్తిడి, ఆందోళన, నిరాశ, ఒంటరితనం మరియు మానసిక అస్థిరత వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇవి వారి వ్యక్తిగత జీవితాలనే కాకుండా, విద్యా ప్రగతి, ఉపాధి అవకాశాలు మరియు సామాజిక భాగస్వామ్యంపై కూడా ప్రభావం చూపుతాయని వివరించారు. గౌరవ అతిథి గా కార్యక్రమంలో పాల్గొన్న మిజోరాం యూనివర్సిటీ సోషల్ వర్క్ ప్రొఫెసర్ డాక్టర్ కె. శేఖర్ మాట్లాడుతూ, యువత అభివృద్ధికి పాఠశాలల్లో కౌన్సెలింగ్ సేవలను అందించడం, స్వేచ్ఛగా చర్చించే వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. నాయకత్వ లక్షణాలు మరియు నిర్ణయాధికార ప్రక్రియల్లో యువతను భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్య వక్తగా కార్యక్రమంలో పాల్గొన్న మిజోరాం యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గ్రేస్ లాల్లుపుయ్ సైలో మాట్లాడుతూ యువత ఎదుర్కొనే ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలకు గల కారణాలను వివరించారు. యువతకు సరైన మద్దతు లభించినప్పుడు వారు ఆత్మవిశ్వాసం గల వ్యక్తులుగా ఎదుగుతారని ఆమె అన్నారు. మానసిక ప్రశాంతత కోసం, ఒత్తిడిని తగ్గించుకోవడానికి 'గ్రౌండింగ్ టెక్నిక్స్' మరియు శరీరంలో 'హ్యాపీ కెమికల్స్' పెంపొందించుకోవడం వంటి పద్ధతుల ప్రాముఖ్యతను ఆమె వివరించారు. కార్యక్రమం ప్రారంభంలో సి ఎస్ ఎస్ ఐ కి చెందిన డాక్టర్ ఎన్. బాబావలి అతిథులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మిజోరాం యూనివర్సిటీ విద్యార్థులు ఆంధ్రా యూనివర్సిటీ విద్యార్థులతో ముఖాముఖి చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఇరు విశ్వవిద్యాలయాలకు చెందిన సుమారు 90 మంది విద్యార్థులు, పరిశోధకులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ సామాజిక భవనం ప్రారంభోత్సవం

**అక్కయ్యపాలెం, మార్చి 13, మేజర్‌న్యూస్:** 38 లక్షలు నిర్మించిన విశ్వబ్రాహ్మణ సామాజిక భవనం మొదటి అంతస్తు ప్రారంభోత్సవం జరిగింది దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్థానిక కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి నరసింహాచారి దంపతులు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో ఎక్స్ కార్పొరేటర్ బోదిలపాటి ఉమామహేశ్వరరావు రాష్ట్ర స్వర్ణకార సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పక్కి కొండబాబు విశ్వబ్రాహ్మణ సీనియర్ నాయకులు అలమండ శ్రీనివాసరావు జనసేన వార్డు అధ్యక్షులు ఏ అరుణ్ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కూటమి నాయకులు మహిళలు పాల్గొన్నారు.



## వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవాలు వేడుకగా ప్రారంభం



**నర్సీపట్నం, మార్చి 13, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మున్సిపాలిటీ కొత్తబయపురెడ్డిపాలెం గ్రామంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గురూజీ శ్రీవన్ ఇరగవరపు శ్రీధర్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. సందర్భంగా గురూజీ శ్రీధర్ స్వామి మాట్లాడుతూ శనివారం ఉదయం 9.02నిమిషాలకు ఈ ధ్వజస్తంభం ప్రతిష్ఠా మహోత్సవాలు జరగనున్నాయని, ధ్వజస్తంభం ఎక్కడ ప్రతిష్టిస్తే అక్కడ దేవతలు అందరూ కొలువై స్వామి వారికి ప్రత్యేక ప్రార్ధనలు చేస్తే ఆ పరిసర ప్రాంతమంతా సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. ధ్వజస్తంభం ప్రతిష్ట ఆవశ్యకత వివరించారు . ప్రతిష్ఠ మహోత్సవాల సందర్భంగా శనివారం మధ్యాహ్నం 12గంటల నుండి ఆలయం వద్ద భారీ అన్నసంతర్పణ జరుగునని, కావున ఈ ప్రతిష్ఠా మహోత్సవాలను విజయవంతం చేసి స్వామి వారి తీర్ద ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ రేజేటి ఆదిశేషు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సుర్ల అప్పలనాయుడు పాల్గొన్నారు.

## దొంగతనం కేసును ఛేదించిన కంచరపాలెం క్రైమ్ పోలీసులు

**- రూ.10 లక్షల విలువైన బంగారం, వెండి వస్తువులు స్వాధీనం -**

**క్రికెట్ బెట్టింగ్ అలవాటు కారణంగా చోరీలకు పాల్పడిన నిందితుడు**



**కంచరపాలెం, మార్చి 13, మేజర్‌న్యూస్:** కంచరపాలెం ప్రాంతంలో జరిగిన దొంగతనం కేసును కంచరపాలెం క్రైమ్ పోలీసులు ఛేదించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ ఇంచార్జ్ ఏసీపీ అన్నేపు నరసింహమూర్తి వివరాలు వెల్లడించారు. విజయనగరం జిల్లాకు చెందిన మరడ అరవిందు (21) అనే యువకుడు ఈ దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి సుమారు రూ.10 లక్షల విలువగల 500 గ్రాముల వెండి వస్తువులు, 60 గ్రాముల బంగారం, అలాగే ఒక ద్విచక్ర వాహనం మరియు ల్యాప్‌టాప్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో నిందితుడు క్రికెట్ బెట్టింగ్‌కు అలవాటు పడి డబ్బుల కోసం చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో నిందితుడిని అరెస్టు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యతనివ్వండి

**- ఉదయం 9:30కే పారిశుద్ధ్య పనులు పూర్తి కావాలి**

**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో అన్ని వార్డులలో పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యత నివ్వాలని,నిత్యం వార్డులలో ఉదయం 9:30 సమయానికి పారిశుద్ధ్య పనులు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని ప్రజారోగ్య అధికారులను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మధురవాడ జోన్, 6 వ వార్డు పరిధిలోని క్రికెట్ స్టేడియం పరిసర ప్రాంతాలలో పర్యటిస్తూ పారిశుద్ధ్య నిర్వహణ పనులు జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి నిత్యం వార్డులలో ఉదయం 9:30 సమయానికి ఇంటింటి నుండి చెత్త సేకరించి, కాలువలు, రోడ్లు పరిశుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. డోర్ టు డోర్ వ్యర్థాల సేకరణ, రోడ్ల పరిశుభ్రత, కాలువలలోని వ్యర్థాల తొలగింపు మొదలైన పనులు ప్రతిరోజు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిరోజు క్లాప్ వాహనాలు, పారిశుద్ధ్య కార్మికులు డోర్ టు డోర్ వ్యర్థాల సేకరణకు వస్తున్నారా అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అపార్ట్మెంట్ లలో నివసిస్తున్న వారు వారి వ్యర్థాలను క్లాప్ వాహనాలకు నిత్యం అందిస్తున్నారా అని ఆరా తీశారు. వార్డులో పలుచోట్ల వ్యర్థాలు రోడ్డు పక్కన, ఖాళీ ప్రదేశాలలో పడుతున్నాయని, డోర్ టు డోర్ వ్యర్థాలు సేకరిస్తున్నప్పుడు ఓపెన్ ప్లేస్ లో చెత్త ఎందుకు పడుతుందని అధికారులను ఆరా తీశారు. వ్యర్థాలను నిత్యం క్లాప్ వాహనాలకు అందించేలా ప్రజలకు వార్డు శానిటేషన్ కార్యదర్శులు అవగాహన కల్పించాలన్నారు.వార్డులో ఎంతమంది పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని వారి హాజరు తదితర అంశాలను కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్లాప్ వాహనాలు నిర్ణీత సమయానికే సచివాలయాల పరిధిలో గల ప్రాంతాల్లో డోర్ టు డోర్ చెత్త సేకరణ జరిగేలా చర్యలు చేపట్టాలని శానిటరీ ఇన్స్పెక్టర్ను ఆదేశించారు. వార్డు శానిటేషన్ కార్యదర్శులు ఉదయం 5:30 నుండి 9:30 వరకు ఫీల్డ్ వర్క్ లో ఉండాలని, ఉదయం 7:30 లోపు ప్రధాన రహదారులు శుభ్రత జరిగేలా చూడాలని, ఉదయం 9:30 లోపు వార్డులలో నిత్యం ఇంటింటి నుండి చెత్త సేకరణ, తరలింపు ,రోడ్లు, కాలువలు శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు కు కమిషనర్ ఆదేశించారు. ఉదయం 9:30 తర్వాత వార్డు శానిటేషన్ కార్యదర్శులు బహిరంగంగా వ్యర్థాలు వేసే దుకాణదారులకు వాణిజ్యసముదాయాలకు జరిమానాలు విధించడం,ఇతర విధులు నిర్వహించాలని ఆదేశించారు. రానున్న స్వచ్ఛ సర్వేక్షన్ 2025 - 26 కు విశాఖ నగరానికి మొదటి ర్యాంకు సాధించేందుకు ఇప్పటి నుండే అధికారులు తమ విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు శాంతిరాజు, శానిటరీ ఇన్స్పెక్టర్, జీవీఎంసి వార్డ్ సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి హయంలో అభివృద్ధి కి పెద్ద పీట



**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి కి పెద్ద పీట వేస్తున్నామని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అన్నారు. మాడుగుల నియోజకవర్గం పరిధిలోని దేవరాపల్లి, కే కోటపాడు మండలాల్లో రూ 1.75 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ గార్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు వీఎంఆర్డీఏ పరిధిలో అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే మాడుగుల నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి సూచనలతో నియోజకవర్గం పరిధిలో వీఎంఆర్డీఏ తరుపున సుమారు రూ 1.76 కోట్ల ను కేటాయించామని, అలానే ఇతర ప్రాంతాల అభివృద్ధి కి కూడా ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. దేవరాపల్లి లో సుమారు రూ.76 లక్షలతో 2 ఎకరాల విస్తీర్ణంలో అందరికి ప్రయోజనకరంగా ఉండేలా పార్క్ ను అభివృద్ధి చేశామన్నారు. పిల్లల కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, అందుకే ఇక్కడ జాగింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. అలానే కే .కోటపాడు లో సామాజిక అవసరాల నిమిత్తం సుమారు కోటి రూపాయల వ్యయంతో కళ్యాణ మండలం అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ గ్రామీణ యోజకవర్గమైన మాడుగులకు నుంచి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం మంచి శుభపరిణామమని పేర్కొన్నారు. ఇందుకు వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ కి, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ గార్లకు నియోజకవర్గం ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ ధన సంపద తో పాటు విజ్ఞాన సంపద కూడా అవసరమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పట్టణీకరణ దిశగా సంస్థ ద్వారా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సూచనలతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని, పార్క్ లని నిర్వహణ చాలా ముఖ్యమని, దీనిపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలని , పార్కు లు ఆర్థిక స్వయం ప్రతిపత్తి సాధించాలని సూచించారు. సంస్థ తరుపున ప్రజా ప్రయోజన అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ పర్యవేక్షక ఇంజినీర్ భవానీ శంకర్ డీఎఫ్ఓ శిరీష, కార్యనిర్వాహక ఇంజనీర్ రాంబాబు, పలువురు స్థానిక నేతలు, అధికారులు పాల్గొన్నారు. సామాజిక భవనాలను ప్రారంభించారు. అలానే .కోటపాడు లో రూ. 1 కోటి రూపాయల తో నిర్మించనున్న కళ్యాణ మండపం నిర్మాణం కోసం భూమి పూజ చేశారు.

## ఐరిష్ పబ్ సంస్కృతిని ప్రతిబింబించేలా ఐరిష్ ట్రయల్ పేరిట ఒక సరికొత్త వేడుకను ప్రారంభించిన రాయల్ ఛాలెంజ్

**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** రాయల్ ఛాలెంజ్ తన సరికొత్త విస్కీ బ్లెండ్ ఐరిష్ ట్రయల్‌ను ఒక అద్భుతమైన బార్ అనుభవంతో ప్రారంభించింది. హైదరాబాద్ మాదాపూర్‌లో కాక్ అండ్ బుల్ వేదికగా ఐరిష్ పబ్ అనుభవానికి ప్రతీకగా నిలిచే స్నేహం, అనుబంధం, సంగీతం వంటి అంశాలను ఈ వేడుక ప్రతిబింబించింది. ఈ ప్రారంభ వేడుకలో ఐరిష్ ట్రయల్‌ను వివిధ రకాలుగా ప్రదర్శించారు. ఇంటరాక్టివ్ షోకేస్ జోన్‌లు, బ్రాండెడ్ పబ్ గేమ్‌ల నుండి లైవ్ ఐరిష్ సింగాలాంగ్ ప్రదర్శనలు, ప్రత్యేకమైన కాక్టెయిల్స్ వరకు అనేక అంశాలు ఇందులో ఉన్నాయి. అతిథులు ఆవిష్కరణ క్షణాన్ని వీక్షించడమే కాకుండా ఐరిష్ కాఫీ, ఐరిష్ ఓల్డ్ మెయిడ్, ఐరిష్ బక్, ఐరిష్ సోర్, పికిల్డ్ ట్రయల్ వంటి రకరకాల కాక్టెయిల్స్‌ను రుచి చూశారు. ఈ డ్రింక్స్ బ్లెండ్ వైవిధ్యతను, దానిలోని మృదుత్వాన్ని చాటిచెప్పాయి. రాయల్ ఛాలెంజ్ ఐరిష్ ట్రయల్ ప్రస్తుతం తెలంగాణలో మాత్రమే అందుబాటులో ఉంది.



# విశాఖ తొలిసారిగా వర్చువల్ డూమ్

## - బీచ్‌రోడ్డు వైజాగ్ ఎక్స్‌పోలో ప్రారంభం



**విశాఖ ఎడ్యుకేషన్, మార్చి 13, మేజర్‌న్యూస్:** నగరవాసులకు సంతోషాన్ని పంచే మరొక వేదిక సిద్ధమైంది. బీచ్‌రోడ్డులోని ఏయూ మైదానంలో ఏర్పాటు చేసిన వైజాగ్ ఎక్స్‌పో 2026 ఎగ్జిబిషన్ ప్రాంగణంలో నూతనంగా 360 డిగ్రీల వర్చువల్ డూమ్ ప్రారంభమైంది. శుక్రవారం ప్రారంభమైన ఈ వర్చువల్ డూమ్‌లో 360 డిగ్రీలలో చిత్రాలను వీక్షించే అవాకశం ఉంటుంది. ప్రతీ సంవత్సరం నగరవాసులకు సరికొత్త అనుభూతులను పంచే వైజాగ్ ఎక్స్‌పో నిర్వాహకులు ఈ సంవత్సరం వేసవిలో చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరికీ ఆనందాన్ని, విజ్ఞానాన్ని పంచే విధంగా దీనిని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఒక సారి 40-50 మంది వరకు దీనికి వీక్షించే అవకాశం ఉంది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రజలకు దీనిని అంటుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. కదిలే చిత్రాలతో పాటు మనం కూడా కదులుతున్నామనే భావన కలిగించే విధంగా వర్చువల్ డూమ్ నిలుస్తోంది. గతంలో మత్స్యకన్యలు, మత్స్యలోకం వంటివి పరిచయం చేసిన ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఎంతో వ్యయ ప్రసాయలకోర్చి ఈ సంవత్సరం వర్చువల్ డూమ్‌ను తీర్చిదిద్దారు. విశాఖ వాసులు ఎల్లప్పుడూ కొత్తదనాన్ని స్వాగతించడం, స్వీకరించడం చేస్తారని నిర్వాహకుడు రాజ రెడ్డి అన్నారు. అదే తరహాలో రాష్ట్రంలో తొలిసారిగా 360 డిగ్రీలలో చిత్రాలను ప్రదర్శించే వర్చువల్ డూమ్‌ను తీర్చిదిద్దామన్నారు. ఎంతో ఖర్చుతో కూడుకున్నదైనప్పటికీ, ప్రజలకు, పర్యాటకులు పూర్తిస్తాయి వినోదం పంచే వేదికగా దీనిని సిద్ధం చేసామన్నారు. నేటి నుంచి ప్రజలకు పూర్తిస్థాయిలో దీనికి అందుబాటులో ఉంచామన్నారు. వీటితో పాటు యమలోకం సెట్ వంటివి పూర్తిస్థాయిలో నగరవాసులను అకట్టుకుంటున్నాయన్నారు. వీటితో పాటు వందకు పైగా స్టాల్స్, పదుల సంఖ్యలో భారీ ఎమ్యూజ్‌మెంట్ రైడ్‌లను అందుబాటులో ఉంచామన్నారు. వేసవి సెలవులను కుటుంబ సమేతంగా సంతోషంగా గడిపే వేదికగా వైజాగ్ ఎక్స్ పో 2026 నిలుస్తుందన్నారు.

# సరికొత్త ఆలోచనలకు నాంది అస్త్ర కె- 26



**విశాఖఎడ్యుకేషన్, మార్చి 13, మేజర్‌న్యూస్:** సరికొత్త ఆ లోచనలకు నాంది అస్త్ర 2 కె - 26 జాతీయ స్థాయి మేనేజ్మెంట్ విద్యార్థుల సమావేశం శుక్రవారం ఘనంగా ప్రారంభం అయింది. గాయత్రీ విద్యాపరిషత్ డిగ్రీ, పీజీ కళాశాల అటానసస్ ఋషికొండ ప్రాంగణంలో ఉన్న సెంట్రల్ ఆడిటోరియంలో రెండురోజుల అస్త్ర 2 కె- 26 కి వ్యవస్తాపక సభ్యులు ఆచార్య పి.వి. శర్మ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన విద్యార్థులను అభినందించారు. తెలియని విషయాలు తెలుసుకుని మంచి ప్రతిభ సాదించాలి ని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.ఎస్. బోస్ మాట్లాడుతూ గాయత్రీ విద్యాపరిషత్ విద్య, వైద్య, విజ్ఞాన, సాంకేతిక మేనేజ్మెంట్ గిరిజనుల లో అభివృద్ధి చేస్తూన్న సేవలను వివరించారు. సీనియర్ ప్రొఫెసర్ ఎస్. రజని మాట్లాడుతూ అస్త్ర అంటే అభివృద్ధికి పురోగతికి లక్ష్యశుద్ధికి సంకేతకమని సామర్ధ్యాలతో నైపుణ్యాలతో ఉన్నతంగా కలను సాకారం చేసుకోవాలని పేర్కొన్నారు. విద్యారంగంలో మార్పును స్వాగతించి పురోగతి సాధించాలని సందేశం అందించారు. ముఖ్యఅతిథి ని ఆచార్య పి. వి. మోహిని డీన్ స్టూడెంట్స్ ఆఫైర్స్ పరిచయం చేసారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్యవక్త డాక్టర్ బి. "మురళీధరరావు పకృతి ఉపద్రవాలలో భయంకర యుద్ధ బీభత్సాల నేపధ్యంలో బిజినెస్ కంటిన్యూటీ ప్లాన్ నిర్వహించే రీతిగా మేనేజ్మెంట్ విద్యార్థులు నైపుణ్యాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఆచార్య యం.యస్. ఆర్. శేషగిరి సంచాలకులు మాట్లాడుతూ వేగం అందుకోగల వారే విజయవంతమైన మేజర్లు కాగలరని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాల, ఐతమ్ కళాశాల సన్ డిగ్రీ కళాశాల తదితర కళాశాలలు 25 కు పైగా మేనేజ్ మెంట్ విద్యార్థులు నైపుణ్య అస్త్రాలను అందించారు. విద్యార్థులు పలు పోటీల్లో పాల్గొని ప్రతిభ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కె.వి.వి. మురళీ సోమేశ్వరరావు, తదితరులు పాల్గొనగా ఆర్ శ్రావణి, సిహెచ్ఐవల్లి తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో సాలిడ్‌వర్క్స్

## - ఐఓటీపై పరిశ్రమాధారిత శిక్షణ ముగింపు




**విశాఖఎడ్యుకేషన్, మార్చ్ 13, మేజర్‌న్యూస్:** గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ మరియు పీజీ కళాశాల ఆటానమస్ విశాఖపట్నం లో నిర్వహించిన ఆరు వారాల నైపుణ్యాభివృద్ధి విలువ ఆధారిత శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం జనవరి 27 నుండి మార్చ్ 10 వరకు వరకు కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల యొక్క మెకానికల్ ఇంజినీరింగ్ మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగాలు సంయుక్తంగా ఎంఎస్ఎంఈ టూల్ రూమ్, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ సి ఐ టీ డి హైదరాబాద్ సహకారంతో నిర్వహించాయి. ఈ శిక్షణలో మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు సాలిడ్‌వర్క్స్ ఆధారిత 3డి మోడలింగ్ ఇంజినీరింగ్ డిజైన్, అలాగే ఈసీఈ విద్యార్థులకు ఐఓటీ ఆధారిత రియల్ టైమ్ అనువర్తనాలపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఆధునిక ఇంజినీరింగ్ సాధనాలు మరియు సాంకేతిక పరిజ్ఞానాలపై ప్రాయోగిక అనుభవాన్ని పొందారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎస్ఎంఈ టూల్ రూమ్, సీఐటీడీ హైదరాబాద్ ప్రిన్సిపల్ డైరెక్టర్ డా. విజయ కృష్ణ కాంత్ తమ్మ మాట్లాడుతూ ఆధునిక పరిశ్రమలలో క్యాడ్, కామ్ టెక్నాలజీలు, డిజిటల్ ప్రొడక్ట్ డిజైన్, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ వ్యవస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. సాలిడ్‌వర్క్స్ వంటి 3డి డిజైన్ సాధనాలు ఉత్పత్తి రూపకల్పన, సిమ్యులేషన్, ప్రోటోటైపింగ్ తయారీ ప్రణాళికలో ముఖ్యమైనవని ఆయన పేర్కొన్నారు. అలాగే ఐఓటీ, సెన్సార్ నెట్‌వర్క్‌లు మరియు డేటా ఆధారిత మానిటరింగ్ వ్యవస్థలు సంప్రదాయ పరిశ్రమలను ఇండస్ట్రీ 4.0 స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ వ్యవస్థలుగా మార్చుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజ్‌మెంట్ సభ్యులు డా. రాజగణపతి, డా. వి.ఎస్.ఆర్.కె ప్రసాద్, కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్, మెకానికల్ మరియు ఈసీఈ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిని కళాశాల మేనేజ్‌మెంట్ సత్కరించగా, శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

# గంటల్లోనే వృద్ధుడి ఆచూకీ...

## - కుటుంబానికి అప్పగించిన పీఎం పాలెం పోలీసులు

## - 112 కాల్‌తో అప్రమత్తమైన పోలీసులు




**మధురవాడ, మార్చి 13, మేజర్‌న్యూస్:** అదృశ్యమైన ఓ వృద్ధుడిని కేవలం రెండు గంటల వ్యవధిలోనే గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించి పీఎం పాలెం పోలీసులు తమ చురుకుదనాన్ని మరోసారి చాటుకున్నారు. పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే ఒక వృద్ధుడు కనిపించడం లేదని అతని కుటుంబ సభ్యులు 112కు ఫోన్ చేసి సమాచారం అందించారు. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు అప్రమత్తమై వృద్ధుడి కోసం పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చేపట్టారు. పోలీసుల వేగవంతమైన చర్యల ఫలితంగా కేవలం రెండు గంటల వ్యవధిలోనే వృద్ధుడి ఆచూకీ కనుగొని, అతడిని సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డా. శంఖబ్రత బాగ్చి,పీఎం పాలెం పోలీసుల చురుకుదనాన్ని అభినందించారు.

# ఒకే అంబులెన్సులో 12మంది రోగులు తరలింపు



**డుంబ్రిగుడ, మార్చి 13, మేజర్‌న్యూస్:** ప్రజల ఆరోగ్యం పట్ల పూర్తిగా నిర్లక్ష్యం జరుగుతుందని సిపిఎం పార్టీ డుంబ్రిగూడ నాయకులు పాంగి. సురేష్ కుమార్ చెప్పారు. పాడేరు జిల్లా ఆసుపత్రి నుండి విశాఖపట్నం కేజిహెచ్ కు తరలించడానికి అంబులెన్సు దొరకపోవడం చాలా విడ్డూరం అని విమర్శించారు. గర్భిణీ స్త్రీలను విశాఖపట్నం పంపించినప్పుడు కనీసం ఒక నర్సును కూడా అందుబాటులో ఉంచకపోవడం దారుణం అన్నారు. మార్గమధ్యంలో ప్రసవం జరిగితే పరిస్థితి ఏంటని చెప్పారు. వివరాల్లోకి వెలితే డుంబ్రిగూడ మండలం గసబ పంచాయతీ, గసబ గ్రామానికి చెందిన పాంగి. చిన్ని డిల్వరి నిమిత్తం అరుకు వేలి సిహెచ్సీ లో మూడు రోజుల క్రితం జ్వాయినింగ్ అయ్యిందని, అక్కడ నుండి పాడేరు జిల్లా ఆసుపత్రి లో తరలించడం జరిగిందని, మరల ఆమెకు సరిపడా రక్తం లేదని కేజిహెచ్ కు పంపించరనీ చెప్పారు. ఒకే అంబులెన్సు లో 12మందికి ఎక్కించరనీ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రం అయినా పాడేరులో ఇన్ని కష్టాలు తప్పడం లేదని చెప్పారు. అల్లూరి జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీఓ వెంటనే స్పందించి అంబులెన్సు కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల నాయకులు గసబ మాజీ సర్పంచ్ డిమాండ్ చేశారు. జిల్లా ఆసుపత్రి పాడేరు లో మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టాలని ఈసందర్భంగా కోరారు.

# అవంతి ఇంజినీరింగ్ కళాశాల లో అంబరాన్ని తాకిన సంబరం

## - ఘనంగా అవెన్సిస్ 2కె26 జాతీయ స్థాయి యువజనోత్సవాలు



**భీమిలి, మార్చి 13, మేజర్‌న్యూస్:** అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ( అటానమస్ ), తగరపువలస కళాశాలలో "అవెన్సిస్ 2కె26" రెండు రోజులు పాటు జరగనున్న జాతీయ యువజనోత్సవాలు శుక్రవారం అవంతి ఆద్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని అవంతి తో పాటు అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అవంతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన రాష్ట్రంలో అవంతి కళాశాలలకు ఒక ప్రత్యేకత ఉంది, ఎటువంటి కార్యక్రమమైనా ముందుగా ప్రవేశపెట్టేది అవంతి విద్యాసంస్థలలోనే, అవంతి విద్యాసంస్థలు ఎప్పుడు ట్రెండ్ ఫాలో అవ్వదు, ట్రెండ్ సెట్ చేస్తుందని చెప్పారు, గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద విద్యార్థులకు కూడా సాంకేతిక విద్యను అందించాలని ఉద్దేశంతో అవంతి విద్యాసంస్థలు ఎప్పుడు ముందుంటాయని రాబోయే రోజుల్లో అవంతి విశ్వవిద్యాలయముగా మార్చబోతున్నామని వివరించారు.మీ తల్లిదండ్రులను ప్రేమించాలి, అలాగే చదువును ప్రేమించాలి, తరువాత చదువుకున్న విద్యాసంస్థను ప్రేమించాలి అలాగే మిమ్మల్ని మీరు ప్రేమించాలని హితవు పలికారు. ప్రస్తుత ప్రపంచంలో సాంకేతికత పరిజ్ఞానం అంతా ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ వైపు అడుగులు వేస్తుందని, మీరు కూడా ఆ రంగాలలో నైపుణ్యాన్ని సాధించాలని హితవు పలికారు. పైతాకళాశాలలో ఇటువంటి యూత్ ఫెస్ట్ లు వలన క్రీడల్లోనూ, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొని మీరు శారీరక ఆరోగ్యముతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పొందుతారని అభిప్రాయం వ్యక్తం చేశారు.శ్రీధర్ కోసరాజు, ఎమ్.డి., నిమల్ సాఫ్ట్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మాట్లాడుతూ మన రాష్ట్రానికి గూగుల్, డేటా సెంటర్లు చాలా వస్తున్నాయి. ప్రస్తుతం ఆర్టిఫిషయల్ ఇంటలిజెన్స్ ఇప్పుడు అన్ని రంగాలలో కిలక పాత్ర పోషిస్తుంది రానున్న రోజుల్లో మన రాష్ట్రానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో చాలా ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయి వాటిని మీరు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.అవంతి కళాశాల ల మెసేజింగ్ డైరెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ మన రాష్ట్రానికి వస్తున్నాయి మీరు మంచి నైపుణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ నాలెడ్జ్, సాంకేతికత పరిజ్ఞానములో అనుభవం పొందాలని వివరించారు.ఉషా నగిశెట్టి, ఇండియన్ బాక్సర్ మేజర్ ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత మాట్లాడుతూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు అనేవి సమాజంలో చాలా ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో కూడా ఉన్నత ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి, దేశానికి, సమాజానికి అలాగే మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని వస్తారని నా అభిప్రాయం, అలాగే ఇటువంటి కార్యక్రమాలు వలన శారీరక ఆరోగ్యముతో పాటు మానసిక ఆరోగ్యం కూడా కలుగుతుందని చెప్పారు. ఈ యువజనోత్సవాలు లో భాగంగా విద్యార్థులకు వివిధ క్రీడాంశాలు అయినటువంటి బాస్కెట్ బాల్, కబడ్డీ, వాలీబాల్, కోకో, క్రికెట్, త్రోబాల్, చెస్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, క్యారమ్స్, స్లో బైక్ రేస్, ట్రెజరీ హంట్, పాటలు పోటీలు, సాంస్కృతిక నృత్యాలు, సోలో నృత్యం, గ్రూప్ డాన్సులు, స్కిట్స్, స్పాట్ ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ మేకింగ్, ఎడ్వర్టైజ్మెంట్ కాంపిటేషన్, ఫేస్ పెయింటింగ్ కాంపిటేషన్, ఫ్యాషన్ షో, రాంప్ వాక్, రాక్ బ్యాండ్, బాడీ బిల్డింగ్, మెమేస్ క్రియేషన్ తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులు నృత్య ప్రదర్శనలు, టాటా ఎక్స్పో మోటార్ బైక్స్ కార్స్ రేసింగ్ యువతను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సినీ నేపథ్య గాయని గీతామాధురి యువతను హుసారైన పాటలతో ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముత్తంశెట్టి ప్రియాంక,జనరల్ సెక్రెటరీ, ఐ. శ్రావణ్ కుమార్,మేనేజింగ్ డైరెక్టర్, అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్, డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ,ఫార్మసీ ప్రిన్సిపాల్ డా. పూర్ణ నాగశ్రీ, డైరెక్టర్ ఎడ్మిన్ ఎస్. విశ్వ ప్రసాద్ గారు, డిగ్రీ ప్రిన్సిపాల్ పిన్నింటి రామకృష్ణ, డిప్లొమో ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి జగదీశ్వర్రావు ప్రోగ్రామ్ కన్వీనర్స్ డా. షరీఫ్,డా. రాము,వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్స్, భోదన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# హిట్ అండ్ రన్ బాధితులకు రూ.1.50 లక్షల పరిహారం

## - ముగ్గురికి ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున జమ

## - ఇప్పటికే 142 మందికి రూ.1.13 కోట్ల పరిహారం

**పూర్ణమార్కెట్, మార్చి 13, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు అండగా నిలుస్తూ విశాఖపట్నం నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా మరో ముగ్గురు బాధితులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల జరిగిన హిట్ అండ్ రన్ ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన ముగ్గురు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున మొత్తం రూ.1,50,000లను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ సహాయక కేంద్రం నగరంలో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రమాదాల్లో గాయపడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు ప్రభుత్వం అందించే పరిహారాన్ని వేగంగా అందేలా విశాఖ నగర పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటివరకు ఈ సహాయక కేంద్రం ద్వారా మొత్తం 142 మంది రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1,13,00,000 పరిహారం అందజేయడం జరిగిందని అధికారులు వెల్లడించారు. బాధితులు లేదా వారి కుటుంబ సభ్యులు అవసరమైన వివరాలతో పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని సహాయక కేంద్రాన్ని సంప్రదిస్తే సహాయం అందిస్తామని సూచించారు.




# జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 9 ఆడిషన్స్ మార్చి 14న, మన విశాఖపట్నంలో!

**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందుండే ఛానల్ జీ తెలుగు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసి బుల్లితెరపై మెరిసే అవకాశం కల్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న సక్సెస్ఫుల్ షో డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. తెలుగు రాష్ట్రాల్లోని పిల్లల్లోని నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 9 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 8 సీజన్‌లను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ప్రతిభగల పిల్లలని ఆడిషన్స్కి ఆహ్వానిస్తోంది. - డ్రామా జూనియర్స్ సీజన్ 9 కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులకు అద్భుత అవకాశం అందిస్తోంది. 4 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల పిల్లలు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు చక్కని అవకాశం అందిస్తోంది జీ తెలుగు. మీ పిల్లలకు నటనపై ఆసక్తి ఉంటే తప్పకుండా ప్రోత్సహించి వారి భవిష్యత్తుకు బాటలు వేయండి. విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్ వేదికగా తమ నటనతో అలరించే పిల్లలకోసం అగ్రౌండ్ ఆడిషన్స్ నిర్వహించనుంది. నటన, అద్భుతమైన డైలాగ్ డెలివరీ, మార్షల్ ఆర్ట్స్.




# శశి స్కూల్ బస్ క్లీనర్ పొరపాటు వలన ఒక ప్రాణం బలి

**భీమిలి, మార్చి 13, మేజర్‌న్యూస్:** భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో మహా రాజుపేట బ్రిడ్జి క్రింద న శుక్రవారం సాయింత్రం శశి స్కూల్ బస్ క్లీనర్ నిలిచిపోయిన బస్ లో ఫ్యాన్ తిరగలేదని స్టార్టర్ పొరపాటున నొక్కడంతో, బస్ రోడ్డు పై దూసుకు వెళ్ళి ఒకరు మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. బస్ బ్రేకులు పనిచేయలేదని డ్రైవర్ రోడ్ పక్కన బస్సు వదిలి వెళ్ళి పోయాడు. క్లీనర్ తరువాత బస్సు లోకి వచ్చి కూర్చుని ఫ్యాన్ తిరగలేదని బస్సు లో స్టార్టర్ పొరపాటున నొక్కడం వలన బస్సు రోడ్ పైకి దూసుకు పోయి రోడ్డు పక్కన ఉన్న విజయనగరం జిల్లా జొన్నాడ పంచాయతీ మన్యాలపేటకు చెందిన గొలగాని సూర్యనారాయణ సుమారు (71) సంఘటన స్థలం లో మృతి చెందాడు. పడగల అప్పలస్వామి పడగల అప్పయ్యమ్మకు తీవ్ర గాయలవడంతో సంగివలస ఎన్నారై ఆసుపత్రికి తరలించారు.భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# కవయిత్రి మొల్లమాంబకు ఘన నివాళులు

## - కమిషనరేట్ కార్యాలయంలో జయంతి వేడుకలు

## - మొల్ల చిత్రపటానికి పుష్పమాల అర్పణ పోలీసు అధికారులు



**విశాఖ క్రైం, మార్చి 13, మేజర్‌న్యూస్:** తెలుగు సాహిత్యానికి విశిష్టమైన సేవలు అందించి, రామాయణాన్ని తెలుగు భాషలోకి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) జయంతి వేడుకలు విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డా. శంఖబ్రత బాగ్చి, ఆధ్వర్యంలో కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఎ.డి.సి.పి (అడ్మిన్) డా. వి.బి. రాజ్ కమల్ కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ గారి చిత్రపటానికి పుష్పమాల అర్పించి ఘన నివాళులు అర్పించారు. తెలుగు సాహిత్యానికి మొల్లమాంబ చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తెలుగు భాషాభివృద్ధికి ఆమె చేసిన కృషి సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు, కమిషనరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొని కవయిత్రి మొల్లమాంబ గారికి ఘనంగా నివాళులు అర్పించారు.

# హీరోయిన్ రెజీనా చేతుల మీదుగా శ్రీకాకుళంలో 'కలర్స్ 2.0' ప్రారంభంలి



**శ్రీకాకుళం,** ప్రముఖ హెల్త్‌కేర్ సంస్థ 'కలర్స్ ' తన నూతన బ్రాంచ్ కలర్స్ 2.0ను ఘనంగా ప్రారంభించింది. శ్రీకాకుళం నగరంలోని పాలకొండ రోడ్డు, పాండురంగ వీధిలో ఏర్పాటు చేసిన 'కలర్స్ హెల్త్‌కేర్' నూతన బ్రాంచీని హీరోయిన్ రెజీనా కసాండ్రా ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యం, అందంపై శ్రద్ధ వహించడం ఎంతో అవసరం.

## నాణ్యత విషయంలో రాజీ పడొద్దు

**- బీటీ తారు రోడ్డు పనులను పరిశీలించిన**

**- ఎచ్చెర్లశాసనసభ్యులు నదుకుదిటి ఈశ్వరరావు**



**రణస్థలం, మార్చి 13, మేజర్ న్యూస్:**రణస్థలం ఎమ్మార్వో ఆఫీస్ నుండి వేణుగోపాలపురం వరకు బీటీ తారు రోడ్డు పనులు ను ఎచ్చెర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్ఈఆర్ శుక్ర వారం ప్రారంభించారు. 1.50 కోట్ల తో 2.1 కిలోమీటర్లు బీటీ తారు రోడ్డు పనులను పరిశీలించి,నాణ్యత విషయం లో రాజీ పడొద్దని కాంట్రాక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమం లావేరు మండల టీడీపీ అధ్యక్షులు ముప్పిడి సురేష్ ,కూటమి నాయకులు ఇనపకుర్తి తోటయ్య దొర గ,పిన్నింటి మధుబాబు, లెంక శ్యామ్ ,మజ్జి రామమూర్తి ,ముళ్ళు సాయి,జగ్గురోతు బంగారి నాయుడు,దుర్గాసి రాంబాబు,కెళ్ళ సత్యం ,మజ్జి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ క్లాస్ విద్యార్థులకు హాల్ టికెట్లు అందించిన ఎమ్మెల్యే ఎంజీఆర్



**పాతపట్నం, మార్చి 13, మేజర్‌న్యూస్:**పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు.విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యారంగ అభివృద్ధి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని ఎమ్మెల్యే తెలిపారు.పాఠశాలలు మంచి ఫలితాలు సాధించి పాతపట్నం నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ తల్లిదండ్రులు, గురువుల ఆశలు నెరవేర్చాలని సూచించారు.పరీక్షల సమయంలో సమయపాలన పాటిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలు

**ఆమదాలవలస, మార్చి 13, మేజర్ న్యూస్:**జనసేన పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఆముదాలవలస నియోజకవర్గ కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఆవిర్భావ వేడుకలు ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందని నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన రావు తెలిపారు. ఆమదాలవలస నియోజకవర్గ జనసేన కుటుంబ సభ్యులందరూ తప్పనిసరిగా హాజరై వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రైతు కళ్ళల్లో ఆనందమే కూటమి సర్కార్ ధ్యేయం..

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి..**

**నరసన్నపేట మార్చి 13 మేజర్‌న్యూస్ :**రైతన్నలకు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ తో ఉగాది కానుక అందించిందని, రైతు కళ్ళల్లో ఆనందమే కూటమి సర్కార్ ధ్యేయమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నరసన్నపేట మార్కెట్ కమిటీ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన "అన్నదాత సుఖీభవ" మూడో విడత నిధుల విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, రైతు సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను, రైతులకు లబ్ధి చేకూరే పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ఆధ్వర్యంలో రూపొందించి అమలుపరుస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. రైతన్నల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని వ్యవసాయం దేశానికి వెన్నెముక అని, రైతులు ఆర్థికంగా బలపడేలా కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని చెప్పారు.అందులో భాగంగా అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ పథకం కింద మూడో విడతగా ప్రతి అర్హత కలిగిన రైతు కుటుంబానికి రూ.6,000 నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నిధులు రైతులకు సాగు పనుల కోసం విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడానికి ఉపయోగపడతాయని అన్నారు.రైతుల శ్రమకు తగిన గౌరవం దక్కేలా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని, వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు పలు పథకాలు అమలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రైతుల ఆదాయం పెంచడం, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, కనీసం సాగునీరు అందించడంలో కూడా వివక్ష చూపిందని, కాలువల నిర్వహణ గాలికి వదిలేయడం అందరికీ తెలిసిందే అని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఉద్యోగుల జీతభత్యాలతో పాటు, వివిధ సంక్షేమ కార్యక్రమాలు అమలు, రోడ్ల నిర్మాణము పెద్ద ఎత్తున చేపడుతుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం కూటమి సర్కార్ చేస్తున్న పాలన పట్ల ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగిందని, అందరి అభివృద్ధి కూటమి లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, కళింగ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ రోనంకి కృష్ణం నాయుడు, నాలుగు మండలాల ఎంపీపీలు, వ్యవసాయ అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.



# ఉద్దానం కిడ్నీ బాధితుల ఆశలు ఉదయించాయి

**- పలాసలో కిడ్నీ మార్పిడి చారిత్రాత్మక విజయం.-**

**కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిలువుటద్దం- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కృషి మరువరానిది.**



**పలాస, మార్చి 13, మేజర్‌న్యూస్:**పలాస నియోజకవర్గంలో గల ఉద్దానం కిడ్నీ బాధితుల ఆశలు ఉదయించాయి.శుక్రవారం జరిగిన పలాసలో కిడ్నీ మార్పిడి చారిత్రాత్మక విజయంగా చెప్పుకోవచ్చు.ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిలువుటద్దం.కిడ్నీ భాదితులు పై పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కృషి మరువరానిది.తన కళ్లెదుటే 'కిడ్నీ భూతం' రూపంలో మృత్యువు తన ప్రజలను కబళిస్తుంటే,ఆ వేదనను తన గుండెల్లో నింపుకున్న పలాస ఎమ్మెల్యే శిరీష ఒక నాయకురాలిగా కాదు,ఒక తల్లిగా కదం తొక్కారు.ఆమె నిబద్ధతకు పదునుపెట్టి, బాధ్యతను ఆయుధంగా మలిచి, అసాధ్యమనుకున్న చరిత్రను సుసాధ్యం చేసి చూపించారు.ఇది కేవలం ఒక శస్త్రచికిత్స కాదు, తన వారి ప్రాణాల కోసం ఆమె పడిన తపనకు, వారి పట్ల ఆమెకున్న అంతులేని ఆప్యాయతకు సజీవ సాక్ష్యం.నాయకురాలు అంటే అండగా నిలిచే అమ్మ అని,మాట ఇస్తే ప్రాణం పెట్టే నేస్తమని ఆమె నిరూపించారు.ఈ చారిత్రాత్మక విజయంపై ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ,ఈరోజు తనకెంతో భావోద్వేగంగా,గర్వంగా ఉంది.ఇది కేవలం ఒక ఆపరేషన్ కాదు,ఎన్నో ఏళు ్లగా నిరాశలో ఉన్న ఉద్దానం ప్రజలకు కూటమి ప్రభుత్వం ప్రభుత్వం ఇచ్చిన భరోసా,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2018 తిత్లీ తుఫాన్ సమయంలో పలాసలోనే ఉండి ఈ ప్రాంతానికి ఒక కిడ్నీ హాస్పిటల్ అవసరాన్ని గుర్తించి సంకల్పించారు.ఆ సంకల్ప బలం,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొన్ని ఏళ్ల క్రితం ఈ సమస్యపై గళమెత్తిన ఆవేదన,నేడు ఈ అద్భుతం రూపంలో సాకారమయ్యాయి," అని అన్నారు.గత ప్రభుత్వం ఎన్నికలకు ఆరు నెలల ముందు కేవలం భవనాన్ని నిర్మించి,పాత డయాలసిస్ మిషన్లను మార్చి చేతులు దులుపుకుంది.కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే రూ. 12 కోట్లు కేటాయించి, జిల్లా కలెక్టర్ సహాయంతో సి.ఎస్.ఆర్ నిధులు, ఐఓసి ఎల్ వంటి సంస్థల ద్వారా మరో 10 కొత్త డయాలసిస్ యూనిట్లను సమకూర్చి, జార్జియా ఇన్స్టిట్యూట్ వంటి సంస్థలతో పరిశోధనకు శ్రీకారం చుట్టి ఈ ఆసుపత్రికి జీవం పోసింది.చెప్పిన మాట ప్రకారం,నేడు పేద కుటుంబానికి చెందిన ఒక చెల్లికి ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఉచితంగా కిడ్నీ మార్పిడి చేసి చూపించాం.ఇదే తమ ప్రభుత్వ చిత్తశుద్ధి," అని స్పష్టం చేశారు.గర్భం దాల్చిన తర్వాత తీవ్ర సమస్యలతో రెండు కిడ్నీలు విఫలమైన 28 ఏళ్ల మహిళకు ఈ శస్త్రచికిత్స నిర్వహించారు.గత మూడు నెలలుగా డయాలసిస్‌పై ఆధారపడిన ఆమెకు,ఆమెకు స్వయానా తండ్రే కిడ్నీ దానం చేయడానికి ముందుకు వచ్చారు.శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన క్లిష్టమైన శస్త్రచికిత్స, మూడు గంటల పాటు కొనసాగి విజయవంతంగా ముగిసింది. కిమ్స్ హాస్పిటల్ మెంటార్‌గా వ్యవహరించగా,ప్రముఖ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ ఉమా మహేశ్వరరావు నేతృత్వంలోని బృందం,స్థానిక నెఫ్రాలజిస్టులు డాక్టర్ శరత్ జ్యోత్స్న, డాక్టర్ రాకేష్, డాక్టర్ శిఖామణి ఈ అద్భుతాన్ని సుసాధ్యం చేశారు. ప్రస్తుతం దాత, గ్రహీత ఇద్దరూ ఐసీయూలో క్షేమంగా ఉన్నారని, మార్పిడి చేసిన కిడ్నీ వెంటనే పనిచేయడం ప్రారంభించిందని వైద్యులు తెలిపారని ఎమ్మెల్యే శిరీష స్పష్టం చేసారు.

# ప్రపంచ కిడ్నీ డే పై అవగాహన కల్పిస్తున్న నైస్ ఫౌండేషన్



**రణస్థలం, మార్చి 13, మేజర్ న్యూస్:**రణస్థలం మండలంలోని పల్లి పేట గ్రామంలో కిడ్నీ వల్ల వచ్చే సమస్యలు మరియు ఆరోగ్యం గురించి అవగాహన పెంచడానికి నైస్ పౌండేషన్ ఆధ్వర్యంలో కిడ్నీ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వారు కిడ్నీలు మన శరీరంలో ముఖ్యమైన అవయవాలు. అవి రక్తాన్ని శుద్ధి చేసి, వ్యర్థ పదార్థాలను తొలగిస్తాయి. కానీ, నేడు చాలా మంది కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారు. కిడ్నీ సమస్య ఉన్నవారు ఈ లక్షణాలు ఉంటే మూత్రంలో రక్తం, మూత్రం తక్కువగా రావడం, కాళ్ళు, చేతులు ఉబ్బడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లు ఉంటే డాక్టర్ను సంప్రదించాలని అన్నారు.కిడ్నీ వ్యాధి కారణాల డయాబెటి, రక్తపోట, కుటుంబ చరిత్ర, ధూమపానం అని అన్నారు. కిడ్నీ వ్యాధి నివారించడానికి ఆరోగ్యకరమైన ఆహారం వ్యాయామం, ఉప్పు తగ్గించడం, పొగ త్రాగకడం కారణాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి . రవితేజ ,ఫిల్డ్ కో ఆర్డినేటర్ పి .కిరణ్ కుమార్, ఎం . మోహన రావు, ఫీల్డ్ సూపెర్వైజర్ జి హెచ్ సాయిరాం, ఎం ఎం డబ్ల్యు లు పి . రమాదేవి మ్.రాజేశ్వరీ ఓ ఆర్ డబ్ల్యు ఎన్ . విజయ పాల్గునారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**మెలియాపుట్టి. మార్చి 13. మేజర్ న్యూస్:**రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. శుక్రవారం అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్" పథకం కింద 37,124 మంది రైతులకు రూ.2101.14 లక్షల నిధులు విడుదల చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం మండలం వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులకు శుభవార్తగా కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ పథకం నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు హాజరై రైతులకు నిధుల విడుదలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. పీఎం కిసాన్ పథకం ద్వారా రైతుల ఖాతాల్లో ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. రైతుల వ్యవసాయ ఖర్చులకు ఈ సహాయం ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు.వ్యవసాయం దేశానికి పునాది అని, రైతు బలపడితేనే దేశం బలపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. రైతుల అభ్యున్నతికి కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని, ప్రతి అర్హత కలిగిన రైతు ఈ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పాతపట్నం నియోజకవర్గంలోని రైతుల సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, వ్యవసాయ రంగ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు ,నాయకులు , పాల్గొన్నారు

## పట్టుదలతో చదవండి.. మంచి ఫలితాలు సాధించండి



**- ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు- కేశవరావుపేట, ఎస్ఎస్ఆర్ పురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ**

**ఎచ్చెర్ల మార్చి 13 మేజర్‌న్యూస్** :మార్చి 16 నుంచి పరీక్షలకు హాజరుకానున్న పదోతరగతి విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు ఆకాంక్షించారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలోని కేశవరావు పేట, ఎస్ ఎస్ ఆర్ పురం గ్రామాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పరీక్ష సామగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు. ఏడాది పాటు చదివిన అంశాలే కాబట్టి అన్ని ప్రతిరోజూ అన్ని సబ్జెక్టులకు సంబంధించిన పాఠాలను చదువుకుంటూ వెళ్లటం ఉత్తమమని చెప్పారు. తద్వారా గతంలో చదివిన విషయాలను మళ్లీ ఒకసారి గమనంలోకి తెచ్చుకోవటానికి అవకాశం ఉంటుందన్నారు. అందువల్ల పిల్లలు ఎవ్వరూ ఒత్తిడికి గురికావొద్దని ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే మంచి మార్కులతో విజయం సాధించటం సులభమే అవుతుందని పేర్కొన్నారు. ప్రతీ ఏడాది సుమారు 10వేల మంది విద్యార్థులకు పరీక్షల అట్టలు, పెన్నులు, కంపర్స్ బాక్స్ వంటివి అందజేయడం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా శుక్రవారం నుంచి పంపిణీ ప్రారంభించామని తెలిపారు. 1000 మందికి పైగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశామని తెలిపారు. విద్యార్థులు పట్టుదలతో పరీక్ష రాసి తాము చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూర శ్రీనివాసరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్ష సామగ్రి అందజేసిన డాక్టర్ సూర శ్రీనివాసరావుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్ ఆవిష్కరించిన సినీ నటి రెజీనా కసాండ్రా



**శ్రీకాకుళం, మార్చి 13 మేజర్ న్యూస్:**శ్రీకాకుళం పాలకొండ రోడ్డులో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేసిన సినీ నటి రెజీనా కసాండ్రాతో కలిసి మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం శ్రీకాకుళం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా "డ్రగ్స్ వద్దు బ్రో", "నారీ శక్తి", "శక్తి యాప్" పోస్టర్లను సినీ నటి రెజీనా కసాండ్రా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. సమాజంలో డ్రగ్స్ వినియోగాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా ఆపద సమయంలో శక్తి యాప్ ద్వారా పోలీసు వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మి, పోలీసు సిబ్బంది , యువత పాల్గొన్నారు.

# ఆడపిల్లల ఆరోగ్యమే...ఆరోగ్యకరమైన సమాజానికి పునాది...

**- నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన..**



**నరసన్నపేట, మార్చి 13, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం,మాకివలస, పోలాకి మండలం, పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన" హెచ్. పి. వి " వాక్సినేషన్ కార్యక్రమాన్ని నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన ప్రారంభించారు.ఈ సందర్భంగా బగ్గు అర్చన మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార ప్రాథమిక దశలోనే అరికట్టడానికి ఈ వ్యాక్సినేషన్ ఎంతో కీలకమని, 14 నుంచి 16 సంవత్సరాల వయసు గల ఆడపిల్లలకు గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు రాకుండా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు చిన్న వయసులోని ఈ వ్యాక్సినేషన్ తీసుకోవడం వల్ల భవిష్యత్తులో వచ్చే గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని చాలా వరకు తగ్గించవచ్చని పేర్కొన్నారు ఆడపిల్లల ఆరోగ్యం కుటుంబానికి, సమాజానికి ఎంతో ముఖ్యమని అన్నారు.ప్రభుత్వం చేపట్టిన ఈ ఉచిత వ్యాక్సిన్ కార్యక్రమం ద్వారా బాలికలు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు.ప్రతి అర్హత గల బాలికకు ఈ ఉచిత వ్యాక్సినేషన్ అందేలా తల్లిదండ్రులు సహకరించాలని బగ్గు అర్చన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు ,నరసన్నపేట పోలాకి వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ ఛైర్మన్లు శిమ్మ చంద్రశేఖర్ గారు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు , పోలాకి పిఏసిఎస్ ఛైర్మన్ భైరి భాస్కరరావు , క్లస్టర్ ఇంచార్జ్ సూరపు నారాయణ దాసు ,యూనిట్ ఇంచార్జ్ యాళ్ళ వేణుగోపాలరావు ,తెంబూరు గౌరినాయుడు , రాష్ట్ర మాజీ కార్యదర్శి కిల్లి వేణుగోపాలస్వామి ,లుకలాపు చిన్నబాబు ,భైరి అచ్చెన్నాయుడు , నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రావాడ గణపతిరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వైద్య అధికారులు, బాలికలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి అచ్చెన్న

**- ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి అచ్చెన్న**

**- 1202 కోట్ల రూపాయలతో జల్ జీవన్ మిషన్ నిధులు విడుదల**

**- టెక్కలి, నర్సన్నపేట ప్రజల దాహార్తి తీరనున్న వైనం**

**కోటబొమ్మాళి, మార్చి 13, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంకల్పంలో భాగంగా టెక్కలి, నర్సన్నపేట నియోజకవర్గాల ప్రజల దాహార్తి తీర్చేందుకు జల్ జీవన్ మిషన్ నిధులు మంజూరు కావడం నిజంగానే ఈ ప్రాంత వాసులకు శుభవార్త. 1202 కోట్ల రూపాయలతో రెండు నియోజకవర్గాలకూ శుద్ధమయిన జలం అందించేందుకు సంబంధిత నిధుల విడుదలకు ఇవాళ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో ఎన్నికల నాడు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న తాగునీటి సమస్యకు తెరపడింది.ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. మొత్తం 497 గ్రామాలకు సంబంధించి గొట్టా బ్యారేజ్ నుంచి తాగునీటిని అందించేందుకు చర్యలు చేపట్టనున్నారు. టెక్కలి నియోజకవర్గ ప్రాంత ప్రజలకు రోజుకు 42 మిలియన్ లీటర్లు అందించడమే లక్ష్యంగా సంబంధిత జల్ జీవన్ మిషన్ అన్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంలో భాగంగా పనిచేయనుంది. ఈ పథకంలో భాగంగా 12 బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల ద్వారా సమస్య పరిష్కారం కానుంది. దీంతో నియోజకవర్గ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. వాస్తవానికి గత ప్రభుత్వంలో పూర్తి నిర్లక్ష్యానికి గురైన సంబంధిత జల్ జీవన్ మిషన్ పనులు..ఇప్పుడు మంత్రి అచ్చెన్నాయుడు సుదీర్ఘ కాలంగా చేసిన కృషి ఫలితంగా ఊపందుకోనున్నాయి. ఈ..నేపథ్యంలో ప్రతి గ్రామానికి తాగునీరు అందించడం ముఖ్యంగా వేసవి వేళలలో ప్రజల దాహార్తి తీర్చడమే



ప్రథమావధిగా తాను పనిచేస్తున్నానని మంత్రి అచ్చెన్న చెబుతున్నారు. వేసవి రాకమునుపే జల్ జీవన్ మిషన్ పనులు ప్రారంభించి, సత్వరమే వాటిని పూర్తి చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నది మంత్రి అచ్చెన్న యోచన. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఒప్పించి గ్రామాలకు ఎటువంటి తాగునీటి సమస్యా లేకుండాజల్ జీవన్ మిషన్ (కేంద్ర ప్రాయోజిత పథకం) ద్వారా నిధులు తీసుకుని వచ్చి ఎక్కడా ఎటువంటి జాప్యం తలెత్తకుండా పనులు చేయించాలని మంత్రి అచ్చెన్న భావిస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా శుద్ధ జలాలు అందించే ప్రక్రియలో భాగంగా.. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. ఎన్నికల వేళ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ క్షేత్ర స్థాయిలో ప్రతి గ్రామానికీ శుద్ధ జలం అందించాలన్న సంకల్పంతో .. మొత్తం 1202 కోట్ల రూపాయల నిధులతో అటు నర్సన్నపేటకూ, ఇటు టెక్కలికీ నిధులు అందిస్తూ ఏక కాలంలో రెండు నియోజకవర్గాల సమస్యలు పరిష్కరించేందుకు మంత్రి అచ్చెన్న తీసుకున్న చొరవ సత్ఫలితాలు ఇచ్చింది. దీంతో కేవలం మాటలు చెప్పి కాలక్షేపం చేయడం అన్నది తన పని కాదని, సంకల్పంతో పనిచేసి ప్రజల దాహార్తిని తీర్చడమే తన లక్ష్యమని మంత్రి అచ్చెన్న మరోసారి నిరూపించారని నియోజకవర్గం ప్రజలూ, స్థానిక కూటమి నాయకులూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్ర వ్యవసాయ శాఖ

# మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, మార్చి 13, మేజర్ న్యూస్:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్ జే దొర మరణం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం, జర్జంగి గ్రామానికి చెందిన ఆయన రాష్ట్ర పోలీసు విభాగానికి ఎన్నో విశిష్ట సేవలు అందించి, నిజాయితీ గల అధికారి గా పేరు తెచ్చుకున్నారు అని మంత్రి గుర్తు చేశారు.తన సొంత నియోజకవర్గం, సొంత మండలానికి చెందిన వ్యక్తి అయిన దొర తన సోదరుడు, దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడుతో తో సన్నిహితంగా మెలిగే వారని గుర్తు చేశారు.. రాష్ట్ర స్థాయిలో అత్యున్నత పదవిని అలంకరించడం జిల్లా ప్రజలకు గర్వకారణమని అన్నారు. పోలీసు విభాగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మంత్రి గారు పేర్కొన్నారు. దొర మృతితో రాష్ట్రం ఒక నిబద్ధత గల, అనుభవజ్ఞుడైన అధికారి ని కోల్పోయిందని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# దేశ సైనికుడు, సమాజ సేవలో

**శ్రీకాకుళం మార్చి 13 మేజర్‌న్యూస్** : శ్రీకాకుళం పట్టణం మండల వీధికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి, అరసవల్లి జన సైనికుడు, దేశ సైనికుడు నరసింహ, శుక్రవారం నిత్యావసర సరుకులను అందించారు.




అనంతరం మాట్లాడుతూ దేశానికి సేవ చెయ్యటం నా అదృష్టమని, ఇప్పుడు సమాజసేవలో నా వంతు సహాయ, సహారాలను అందిస్తానని తెలిపారు. నేను సేవ చేస్తా సేవ సంఘం ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని, పదిమందికి సహాయపడాలనే ముఖ్య ఉద్దేశంతో ముందుకు వెళ్తానన్నారు. నగరానికి చెందిన సామాజిక సేవకులు, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఉపాధ్యక్షులు ఉర్లం.శివతేజ పట్నాయక్ బృందంతో కలిసి, నేను సేవ చేస్తా సేవ సంఘం ద్వారా నిర్విరామ సామాజిక సేవలు కొనసాగిస్తానన్నారు. త్వరలో పూర్తి వివరాలు తెలియజేస్తానని, ఎక్కడ, ఎవరికి కష్టమొచ్చినా, అక్కడ వీలైనంతవరకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. శుక్రవారం నా జన్మదినం సందర్భంగా, శివతేజ కోరిక మేరకు, ఒక పేద కుటుంబానికి అండగా నిలవడం ఆనందంగా ఉందన్నారు.ఈ చిరుసేవా కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, సామాజిక సేవకులు ఉర్లం. శివతేజ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



పలాస, మార్చి 13, మేజర్ న్యూస్:ప్రజా సమస్యలు పరిష్కారమే తన ధ్యేయం అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.పలాస నియోజకవర్గ ప్రజల సమస్యలను తెలుసుకొని,వాటిని పరిష్కరించే ఉద్దేశంతో పలాస లో గల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎమ్మెల్యే గౌతు శిరీష నేరుగా ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా విద్యుత్ దీపాలు,ఇళ్ల స్థలాలు,మురుగు కాలువలు,రహదారుల నిర్మాణం, పెన్షన్లు,ఇండ్ల నిర్మాణం మరియు తెల్ల రేషన్ కార్డుల మంజూరు వంటి పలు కీలక అంశాలపై ప్రజలు తమ వినతులను సమర్పించారు.మొత్తంగా 27 అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే, వాటిలో కొన్నింటిని తక్షణమే పరిష్కరించారు.సంబంధిత అధికారులతో నేరుగా చరవాణిలో (ఫోన్‌లో) మాట్లాడి,సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.మిగిలిన సమస్యలను కూడా క్షుణ్ణంగా పరిశీలించి,వీలైనంత త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే శిరీష హామీ ఇచ్చారు.ప్రజా సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యం అని,వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆమె స్పష్టం చేశారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి



పలాస, మార్చి 13, మేజర్ న్యూస్:పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో సహకరిస్తుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తూ,వారి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థికంగా నలిగిపోయిన కుటుంబాలకు ఒక వరం లాంటిదని ఆమె పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, నియోజకవర్గంలోని ఆరుగురు లబ్ధిదారులకు మొత్తం రూ. 4,24,200.00/- విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆమె స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ,ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం తన ప్రథమ కర్తవ్యం అని,ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రతి ఒక్క అర్హుడికి సహాయం అందించేందుకు కృషి చేస్తున్నానని అన్నారు.ఇది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, మానవతా దృక్పథంతో మనం అందించే భరోసా అని తెలిపారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మద్దిలి తిరుపతిరావు రూ. 2,56,000, దొక్కరి మోహిని రూ. 42,000,, తమ్మినాన వైకుంఠరావు రూ. 45,000, గార వరలక్ష్మి రూ. 20,000, సాహుకారి కృష్ణకుమారి రూ. 31,200, కారి హాసిని రూ. 30,000 చొప్పున చెక్కులను ఎమ్మెల్యే శిరీష అందజేశారు.ప్రభుత్వం నుండి సకాలంలో అందిన ఈ సహాయానికి లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే శిరీషకు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డులు, పంచాయతీలకు చెందిన ముఖ్య నాయకులు,మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

**- ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్**



ఆముదాలవలస, మార్చి 13, మేజర్ న్యూస్: రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం కొర్లకోట రోడ్ లో ఉన్న శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో అన్నదాత సుఖీభవ నిధులు మంజూరైన సందర్భంగా రైతులతో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ ఒక్కో రైతు ఖాతాలో రూ. 6 వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడంతో వారి కళ్ళల్లో ఉగాది ముందు రోజు పండగ వాతావరణం కనిపిస్తుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. రైతుల కోసం నిరంతరం కష్టపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనకు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావటం ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో 2లక్షల 79 వేల 100 మంది రైతులకు రూ. 112 కోట్లు రూపాయలు రైతులు ఖాతాలోకి జమ కానున్నాయని తెలిపారు. మీభూమి మీయొక్క పథకం కింద రైతులందరికీ రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస పుస్తకాలు పంపిణీ చేసి వారికి భూ హక్కు భరోసా కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. నియోజవర్గంలో సాగునీరు కాలువలు ఆధునికరించి ప్రతి రైతుకు సాగు నీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దినాకర్, ఏడి త్రినాథ్ స్వామి, నాయకులు ఎమ్మెల్సీ పి విశ్వప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్రకాలింగా కార్పొరేషన్ డైరెక్టర్, తమ్మినేని చంద్రశేఖర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, మాజీ వైస్ చైర్మన్ కె.వి రాజ్యలక్ష్మి, సంపదరావు మురళీధర్, పిఏసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, బోయిన సునీత, రెడ్డి గౌరీ, సనపల ఢిల్లీశ్వరరావు,కూన ఆంజనేయులు, ఎండ అప్పలనాయుడు, బిజెపి నాయకులు పేడాడ సురపు నాయుడు, నందివాడ గోవిందరావు, గురుగుబెల్లి మోహన్‌రావు, ఏవో లు మెట్ట మోహన రావు, మొజ్జడ శ్రీనివాసరావు, దుంపల ఉషారాణి, రైతులు నక్క చిరంజీవి, చేపన సత్యరాజు, నియోజవర్గం రైతులు, అధికారులు, వ్యవసాయ వ్యవస్థలో అధికారులు, పాల్గొన్నారు.

# పెద్దసాన గ్రామంలో కవయిత్రి మొల్ల మాంబ జయంతి



**టెక్కలి మార్చి 13 మేజర్‌న్యూస్ :**తెలుగు సాహిత్యంలో విశిష్ట స్థానం సంపాదించిన ప్రముఖ కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను టెక్కలి మండలం పెద్దసాన గ్రామంలో బీజేపీ ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవి బాబ్జి, మరియు ఓబీసీ మోర్చా జిల్లా ఇన్చార్జ్ సనపల రామకృష్ణ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు లక్కోజు ధర్మారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మొల్ల రచించిన మొల్ల రామాయణం తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిందని, ఆమె జీవితం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం నాయకులు మొల్ల మాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోత శివరాం రాజు, టెక్కలి మండలం అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ, ప్రధాన కార్యదర్శి సిగినపల్లి రాజేష్, ఉపాధ్యక్షులు వేరూరి శ్రీనివాస్, కార్యదర్శి బుజ్జి పేట హరికృష్ణ, జిల్లా ఎగ్జిక్యూటివ్ దుంపల పద్మ, కాళీ ప్రసాద్, కొండాల జగన్నాథం జిల్లా ఉపాధ్యక్షులు నడుపూరు లక్ష్మీనారాయణ, మండల ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్, ఒడిసి బాబూరావు, కూటమి సభ్యులు హనుమంతు మోహన్ దొర, లవ కుమార్, వినోద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తూరు పీహెచ్‌సీలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమం



**టెక్కలిమార్చి 13 మేజర్‌న్యూస్ :**గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన హెచ్ పి వి వ్యాక్సిన్ హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా అమలులో ఉంది. ఈ నేపథ్యంలో టెక్కలి మండలం కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14–15 ఏళ్ల బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకా వేయడం జరుగుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో మహిళల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అయిన నివారణలో ఈ టీకా కీలక పాత్ర పోషిస్తుందని వైద్యులు తెలిపారు. ఈ టీకా ద్వారా సుమారు 95 శాతం వరకు వ్యాధిని నిరోధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని టెక్కలి మండలం బీజేపీ అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ బీజేపీ నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల ఆరోగ్య రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు. అనంతరం ఆరోగ్య సిబ్బందితో మాట్లాడి టీకా కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. గ్రామ ప్రజలు తమ పిల్లలను తీసుకువచ్చి ఈ ఉచిత టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నడుపూరి లక్ష్మీనారాయణ, మండల ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్ ఒడిసి బాబూరావు ఆరోగ్య శాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఇన్‌స్టాగ్రామ్ లో మోసానికి పాల్పడిన నిందితుడు అరెస్ట్



**పలాస, మార్చి 13, మేజర్ న్యూస్:**ఇన్‌స్టాగ్రామ్ లో పరిచయాలు పెంచుకొని మోసాలకు పాల్పడుతున్న తెలంగాణా రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ మండలం, లింగాపూర్ గ్రామానికి చెందిన గజ అనిల్ కుమార్ అనే నిందితుడును అరెస్టు చేసి అతని నుంచి బంగారం, నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని శుక్రవారం కాశీబుగ్గ సి ఐ వై రామకృష్ణ తెలిపారు. కాశీబుగ్గ పోలీసులు అందించిన కథనం ప్రకారం నిందితుడు అనిల్ కుమార్ విశాఖపట్నం ద్వారకా బస్టాండ్ వద్ద గల అమోఘ పార్లర్ నందు క్యాషియర్ గా పనిచేస్తున్నట్లు, అతను బెట్టింగ్ కు అలవాటు పడి ఇన్‌స్టాగ్రామ్ లో పలువురుని ఆకర్షించి వారితో చాటింగ్ చేసి మరియు ఫోన్లో మాట్లాడుతూ నమ్మించి మోసగించి వారి వద్ద గల బంగారు నగలను, వగైరా వస్తువులను తస్కరించి అమ్ముకొని తద్వారా వచ్చిన డబ్బులతో జల్సా చేస్తున్నట్లు, ఆ క్రమంలో సుమారు ఒక నెల క్రితం నుండి సోంపేట మండలం, జగతి కేసుపురమునకు చెందిన శిలగాన అశ్విని అనే ఆమెతో ఇన్‌స్టాగ్రామ్ లో పరిచయమై, ఫోన్ లో మాట్లాడి ఆమెను పెళ్లి చేసుకుంటానని మోసగించి తేదీ 26.02.2026న అతను ఆమెకు బంగారు నగలు చేస్తానని కాశీబుగ్గ టౌన్ లో గల కె.వి.ఆర్ లాడ్జి వద్దకు రమ్మని, అక్కడ నుండి ఆమె యొక్క సుమారు మూడు తులాల బంగారు నగలను పట్టుకుని వెళ్లిపోయినట్లు, అంతట ఆమె మోసపోయానని తెలుసుకొని తన కుటుంబ సభ్యులను సంప్రదించి తేదీ 06.03.2026 న కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, పోలీసు వారు కేసు నమోదు చేసి శుక్రవారం విశాఖపట్టణంలో ముద్దాయిని అరెస్ట్ చేసి సొత్తు రికవరీ చేసి, ముద్దాయిని రిమాండ్ కు తరలించి నట్లు కాశీబుగ్గ సిఐ రామకృష్ణ తెలిపారు.

## ఈనెల 31న శ్రీ చోడమాంబిక అమ్మవారి పండగ

**అచ్యుతాపురం మార్చి 13 మేజర్‌న్యూస్:**జిల్లాలో ప్రసిద్ధిగాంచిన



చోడపల్లి చోడమాంబికా అమ్మవారి జాతరను ఈనెల 23న అమ్మవారి పండుగ 31 జరపాలని గ్రామ పెద్దలు నిర్ణయించి నట్టు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు గురువారం అమ్మవారి ఆలయం ఆవరణలో ఆలయ కమిటీ ఛైర్మన్ వడిశల సన్యాసినాయుడు అధ్యక్షతన గ్రామ పెద్దలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఛైర్మన్ గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఈనెల 23న అమ్మవారి పుట్టుక ఉత్సవం, 31న అమ్మవారి జాతర ఘనంగా జరగనుందన్నారు. అమ్మవారి జాతరను అత్యంత వైభవంగా జరిపేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. భారీగా విద్యుత్ అలంకరణ, బాణసంచా, పలు ఆధ్యాత్మిక, సాం స్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు వడిశల పెదఅప్పారావు, వడిశల శ్రీనివాసరావు, కర్రి నాగేశ్వరరావు కె.వెంకటర మణ, కాకి శ్రీనివాసరావు, అనుసూరి పోతురాజు, కోశాధికారి గెంజి రాజు, నాయకులు అప్పారావు, పారునాయుడు, కె. కృష్ణారావు, పి. అర్జునరావు, అల్లు దేముడు, వడిశల రాము, ఈశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు

## బలహీనంగా ఉన్న కల్వర్టు ను చూడండి సారు



**మునగపాక ,మార్చి 13 ,మేజర్‌న్యూస్:** మండలంలో గణపర్తి గ్రామ పరిధి లో శారదానది ఎడమగట్టు నర్సాపురం డామ్ పైభాగములో కొంతకాలముగా చాలా బలహీనంగా ఉంది. ఆ యొక్క గట్టుకు ఉన్నటువంటి కల్వర్ట్ (మధుమ )ద్వారా గణపర్తి, జోగారావుపేట, చుచుకొండ, చల్లమళ్ళ, మేలుపాక, యాదగిరిపాలెం గ్రామాలకు సాగునీరు ప్రవహించడం జరిగేది. దానివలన సకాలములో నారుపోసి వరిని పండించడం జరిగేది. రెండు సంవత్సరముల క్రితం సంభవించిన సంబంధించిన తుఫాను వలన కలవర్ట్ కూలిపోయినది. శారదా నీటిప్రవాహం వలన ప్రమాదం జరగకుండా ఇసుక బస్తాలు వేసి గట్టును బలపర్చడం జరిగింది, దానివలన మదుం పూర్తిగా మూసివేయడమైనది. రెండు సంవత్సరముల నుండి నీరు ప్రవహించడం లేదు. గత సంవత్సరము సకాలంలో వరి నారు పోయుట కుదరలేదు. కాలువ నీరు,వర్షపు నీరు లేక వరి నారుమడులు పూర్తిగా ఎండిపోయినవి. తరువాత అధిక వర్షములు పడి శారదా నది ఉధృతంగా ప్రవహించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది,. ఆ యొక్క గట్టునకు దిగువ భాగమున జోగరావుపేట, కుమారపురం, పల్లపు ఆనందపురం,గణపర్తి,గణపర్తి ఎస్సీ కాలనీ, చూచుకొండి ఎస్సీ కాలనీ ,చూచుకొండ, మెల్లిపాక,మెల్లిపాక ఎస్సీ కాలనీ యాదగిరి పాలెం గ్రామాలయొక్క ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని తుపాన్ వారం రోజులు జీవనంసాగించవలసి వచ్చినది. అదే సమయం లో నరసాపురం డ్యామ్ యొక్క గేట్లు పని చేయకపోవడం వలన నీటి ప్రవాహమును అదుపు చేయుట కుదరలేదు. ఆ సమయంలో స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ చొరవ తీసుకుని యంత్రాంగం సహాయంతో ప్రమాదాన్ని తప్పించగలిగారు. వేసవికాలం వచ్చింది మరి రెండు మాసములలోవర్షాకాలం ప్రారంభం అవుతుంది. తుఫాన్ సమయం లో జిల్లా కలెక్టర్ ,నీటి పారుదలశాఖ , రెవిన్యూ శాఖ, పోలీస్ శాఖ జిల్లా అధికారులందరు మా గ్రామములో ఉండిపర్యవేక్షణ చేస్తూన్నారు కాని శారదానది గట్టుపైన గాని, కలవర్ట్ పైన గాని ఎటువంటి చర్య తీసుకొని యుండలేదు. మా గణపర్తి గ్రామము రోలుగెడ్డ మరియు శారదా నది మధ్యలో ఉండుటవలన ప్రతీ సంవత్సరము చాలా ఇబ్బంది పడుచున్నాము. వర్షాలు, తుఫాన్లు వస్తేనే ప్రభుత్వం యంత్రాంగం పని చేసేటట్టు కాకుండా ముందస్తుగా తగిన చర్యలు తీసుకుని మా రైతాంగాన్నికి, మా ప్రజలకి సరైన న్యాయం చేయవలసిందిగా రోలుగెడ్డ నీటిసంఘము అధ్యక్షులు చదరం నూక అప్పారావు,మాజీ సర్పంచ్,కర్రి రామనాగేశ్వరరావు, ఆడారి గోపి,నీటిసంఘము డైరెక్టర్స్ యల్లపు శంకర్, భీముని వెంకునాయుడు, రైతులు కర్రి ఆదినారాయణ, చదరం అప్పారావు, మొల్లేటి సంతోష్,కోరుచున్నాము.

# 40వ రోజుకు దళిత రైతుల నిరసన

**-పంచదార్ల అసైన్డ్ రైతులకు తహాశీదార్ ఆర్డర్ వెనక్కి తీసుకోవాలని**



అసైన్డ్ భూములు చెందిన రైతులు నిరాశన అచ్యుతాపురం రాంబిల్లి **మార్చ్ 13 మేజర్ న్యూస్** రాంబిల్లి మండలం పంచదార్లగ్రామ దళిత రైతులు 39వ రోజు గురువారం తమ నిరసనలు కొనసాగించారు. ఇదే సమయంలో అధికారులు రహస్యగా కొంత మంది రైతులను పిలిచి ఈ భూములు ప్రభుత్వం తీసేసుకుందని, ఇంకా ఏమి చేయలేమని, మీకు కొద్దిగా అయినా పరిహారం అందేలా చూస్తామని, దీక్షలు ఆపేయాలని సలహాలు ఇచ్చారు. దీనికి ఆ రైతులు అంగీకరించలేదు. తమ భూములు ఇచ్చేది లేదని, ప్రభుత్వం తన నిర్ణయం మార్చుకోవాలని కోరుతూ దీక్షలు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ దివ్యాంగుల విభాగం రేబాకా రాము, గూటాల నాగప్పారావు, కొల్లి సురేష్, తెరపెల్లి నారాయణ ప్రసాద్, గూటాల కనకరత్నం, గుడబండి సాయమ్మ, అనంతరపు జయమ్మ, జల్లూరు దుర్గాలమ్మ పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ





**అచ్చుతాపురం మార్చ్ 13 మేజర్ న్యూస్:**నిరంతరాయంగా ముఖ్యమంత్రి సహాయనిది సాయం ఎలమంచిలి నియోజకవర్గంలో ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు రాష్ట్రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కష్టాలలో ఉన్న ప్రజలను ఆదుకోవడానికి ఎప్పుడూ ముందుంటారని, అందుకోసమే నిరంతరంగా సీఎం సహాయనిది చెక్కులను అందిస్తున్నారని, పేదవాళ్లకు అండగా ఉంటూ, వారిని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లే విధంగా ఆలోచనలు చేస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధి విషయంలో నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ , యువ నాయకులు నారా లోకేష్ అనునిత్యం కృషి చేస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధికి మరియు ప్రజల అత్యున్నత ప్రమాణాలను పెంపొందించడానికి చంద్రబాబు కృషి అమోఘమని తెలిపారు. ఎలమంచిలి మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలో 10,00,612 రూపాయల విలువ గల చెక్కులను ఈ సందర్భంగా క్రింది విధంగా పంపిణీ చేశారు.యలమంచిలి మండలం పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన బోజంకి తేజస్విని కు 41631 రూపాయలుయలమంచిలి మండలం పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన కొమ్మోజు నాగరత్నంకు 349952 రూపాయలుయలమంచిలి మండలం పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఇత్తంశెట్టి సూర్యనారాయణ 280385 రూపాయలుయలమంచిలి మండలం బయ్యవరం గ్రామానికి చెందిన సముద్రాల ప్రసన్న శాంతికి 31544 రూపాయలుయలమంచిలి మండలం పి ఎన్ ఆర్ పేట గ్రామానికి చెందిన ఈదలాడ ఈశ్వర్ వినయ్ కు 32986 రూపాయలుయలమంచిలి మండలం రేగుపాలెం గ్రామానికి చెందిన మల్లిపాటి ఉమాదేవి కు 23920 రూపాయలు యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో సోమలింగపాలెం గ్రామానికి చెందిన మల్ల భాస్కరరావు కు 34188 రూపాయలు యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ఎన్ టి ఆర్ కాలానికి చెందిన భీశెట్టి శిరీష కు 21101 రూపాయలుయలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ఎన్ టి ఆర్ కాలానికి చెందిన ఆడారి లక్ష్మీ కు 25655 రూపాయలుయలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొక్కిరాపల్లి గ్రామానికి చెందిన జాగరపు స్వామి కు 34484 రూపాయలు యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొక్కిరాపల్లి గ్రామానికి చెందిన ఆళ్ల నాగ వెంకట దుర్గా సాయి రామ్ కు 32000 రూపాయలు యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ఎస్ సి కాలానికి చెందిన చిక్కాల శివ కు 20000 రూపాయలు యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పెద్దపల్లి గ్రామానికి చెందిన బొద్దపు నారాయుడు కు 30786 రూపాయలు యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ూూ= కాలానికి చెందిన కోణాల జోషఫ్ రాజు కు 41980 రూపాయలు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొర్లి శివన్నారాయణ మూర్తి , ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, లాలం భరత్,పీలా తులసీరామ్,తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు,కులుకులూరి విజయ రామరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కొటారు సాంబ శివరావు,దాడి రమేష్,సీనియర్ నాయకులు రాజాన సూర్య నాగేశ్వరరావు,కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు,గొన్నాబత్తుల శేషు, గంజి శ్రీనివాసరావు,ఎరిపిల్లి చిట్టిబాబు,మజ్జి రామకృష్ణ, బొద్దపు శ్రీనివాసరావు, కరణం రవికుమార్,దంట్ల వెంకటస్వామి బొద్దపు నాగేశ్వరావు,నమ్మి రమణ, పందూరి శ్రీనివాసరావు,సురకాసుల రమణ, భీశెట్టి చిన్నారావు,సి హెచ్ గుప్తా,భీముని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దండపురంలో రూ.50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన





**నక్కపల్లి, మార్చి 13:**రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు నక్కపల్లి మండలం ఉద్దండపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రహదారుల నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన జరిగింది. ఈ రహదారి నిర్మాణాన్ని పాయకరావుపేట నియోజకవర్గ తెదేపా కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు వెలగ సుధాకర్, కూటమి నాయకులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్వీనర్ వెంకటేష్ మాట్లాడుతూ, సుమారు యాభై లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఉద్దండ పురం గ్రామంలో సీసీ రహదారుల నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి గ్రామ అభివృద్ధికి, సంక్షేమానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా, ప్రతి గ్రామంలోనూ డ్రైనేజీల నిర్మాణానికి త్వరలో ప్రణాళిక సిద్ధమవుతుందని, ప్రస్తుతం మంజూరైన రహదారుల నిర్మాణం పూర్తయితే గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో నిర్మించిన రహదారుల కంటే కూటమి ప్రభుత్వం ఒక్క విడతలోనే భారీ సంఖ్యలో రహదారులను మంజూరు చేసిందని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా అధిక సంఖ్యలో రహదారులు తమ నియోజకవర్గంలో మంజూరు కావడానికి కృషి చేసిన హోం మంత్రి వంగలపూడి అనితకు మహిళలందరూ రుణపడి ఉండాలని, రాబోయే రోజుల్లోనూ ఆమెను గుర్తుంచుకోవాలని వెంకటేష్ మహిళలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్దండపురం తెదేపా గ్రామ శాఖ అధ్యక్షుడు కుర్ర బాబ్జి, జనసేన గ్రామ శాఖ అధ్యక్షుడు అమలకంటి హరికృష్ణ, జనసేన మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్యామ్ కిషోర్, హై స్కూల్ చైర్మన్ వెలగా శ్రీను, మాజీ ఉపసర్పంచ్ బొల్లం రమణ, సీనియర్ నాయకులు కీర్తి గోవిందరావు, పేకేటి చిన్న రాజారావు, పొడగట్ల రాజు, జనసేన గ్రామ శాఖ సెక్రటరీ ఆవాల గోవింద్, చంద్రగిరి రమణ, పేకేటి గోవిందరావు, పేకేటి రాము, కుర్ర సూరిబాబు, వెల్లం శెట్టి సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన



## -ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**అచ్చుతాపురం మార్చ్ 13 మేజర్న్యూస్:**అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం యలమంచిలి పట్టణ మున్సిపాలిటీలో గల బిసి హాస్టల్ ను శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేసి, మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేకపోవడం, ముఖ్యంగా నిత్యావసరాలైన వంట నీరు,కందిపప్పు, కోడిగుడ్లు స్టాక్ లేకపోవడంతో వార్డెన్ అప్పలనాయుడుపై ఆగ్రహం వ్యక్తం చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఈ సందర్భంగా తొలుత హాస్టల్ లోకి ప్రవేశించిన ఎమ్మెల్యే పరిసరాలను,మరుగుదొడ్లను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేస్తు, విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారాన్ని రుచి చూశారు.విద్యార్థులు హాస్టల్స్ లో ఉండేటప్పుడు ప్రతీ నిమిషం సద్వినియోగం చేసుకుని, ఖాళీ సమయాల్లో పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని, మనిషి జీవితంలో అత్యంత ముఖ్యమైన సమయాన్ని వృధా చేయకూడదని ప్రేరణ కల్పించారు.అనంతరం విద్యార్థులకు ఇచ్చే తాగునీరు, శానిటేషన్, పర్యవేక్షణ వంటి అంశాలను గాలికి వదిలేశారని హాస్టల్ వార్డెన్ అప్పలనాయుడుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యం గా నిత్యావసరాలైన ఆయిల్, కందిపప్పు, కోడిగుడ్లు స్టాక్ లేకపోవడంతో వీరి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు తెలియజేశారు, జిల్లా అధికారులను తక్షణమే వచ్చి పరిస్థితిని చక్కదిద్ది వచ్చి కలవమని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

# పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని నిరసన




**అచ్యుతాపురం మార్చ్ 13 మేజర్ న్యూస్:**ఇరాన్, ఇజ్రా యిల్ మధ్య జరుగుతున్న యుద్ధం షాకుతో పెంచిన గ్యాస్ ధరను తక్షణం తగ్గించాలని సీపీఎం మండల కన్వీనర్ రొంగలి రాము డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పూడిమడకలో వం ట గ్యాస్ బండ్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలపై నిత్యావస రాల భారం మోపడం సరికాదన్నారు. వ్యాపారస్తులు కూడా గ్యాస్ బండ్లను బ్లాక్ చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ మండల శాఖ కార్యదర్శి చేపల తాత య్యలు మాట్లాడుతూ పెరిగిన గ్యాస్ సిలిండర్ ధర కారణంగా అసంఘటిత రంగ కార్మికులు, చిరు వ్యాపారులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. బ్లాక్ మార్కెట్లో గ్యాస్ విక్రయాలు చేసే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని,కమ్యూనిస్టు బార్ మార్పిసు సి పి ఏం పూడిమడకలో వంట గ్యాస్ సిలిండర్లతో నిరసన తెలుపుతున్న మహిళలు, సీపీఎం నాయకులుప్రజలకు వంట గ్యాస్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గనగల్ల నూకరాజు, చేపల రమణమ్మ, సూరాడ కోటి, చోడిపల్లి పెంటయ్య, ఎంకాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మునగపాక మండలంలో వైఎస్సార్సీపీకి బలమైన నాయకత్వం



**మునగపాక ,మార్చి 13, మేజర్‌న్యూస్** :మండల కేంద్రమైన మునగపాక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంప కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో  జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు  బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ  రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మునగపాక మండలంలో మరింత బలపడేలా నాయకత్వాన్ని పటిష్టం చేయాలని ప్రసాద్ తెలిపారు . జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు,ఈ సందర్భంగా బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు ముఖ్యంగా మునగపాక మండలంలో పార్టీకి బలమైన నాయకత్వం తీసుకురావడం ద్వారా రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయం సాధించేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు,జిల్లా అధ్యక్షుడిగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు,గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలంగా నిర్మించి ప్రజా సమస్యలపై పోరాడతామని చెప్పారు రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయానికి కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు జగనన్న ఆలోచనలే మా దిశపార్టీ అధినేతవైఎస్ జగన్మోహన్రెడ్డి ఆశయాలు, సంక్షేమ పథకాలే ప్రజలకు చేరేలా పని చేయడం తమ లక్ష్యమని బొడ్డేడ ప్రసాద్ తెలిపారు.జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రతి మండలంలో శక్తివంతమైన నాయకత్వాన్ని తీసుకువస్తామని చెప్పారు,ఈకార్యక్రమంలో జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, సర్పంచులు దిమ్మల అప్పారావు,ఆడారి త్రిమూర్తులు, బొడ్డెడ శ్రీనివాసరావు, సుందరపు తాతాజీ, కాండ్రేగుల నూకరాజు, కర్రీ పెద్దఅబ్బాయి, యందల సింహాచలం నాయుడు, బీ సెట్టి గంగఅప్పలనాయుడు ,ఎంపీటీసీలు మొల్లేటి నారాయణరావు, మద్దాల వీరు నాయుడు, కాండ్రేగుల కిరణ్, బొడ్డేడ బుజ్జి, మల్ల కాశి సురేష్,  వైసిపి  అధికార ప్రతినిధి ఆడారి కాశిబాబు, నాయకులు పెతకం శెట్టి రామజోగి నాయుడు, మల్ల కనుమ నాయుడు, ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్,భీశెట్టి ఈశ్వరరావు, పిట్ట మంగారెడ్డి, కర్రి మురళి, శ్రీపతి రామకృష్ణ, చీరా రమణమ్మ, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మత్స్యకారులకు సబ్సిడిపై ఇంజన్లు




**నక్కపల్లి మార్చి 13,** :రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు  రాజయ్యపేట కూటమి నాయకులు మత్స్యకార సోదరులకు మూడు బోట్ ఇంజిన్లు పంపిణీ చేశారు.మత్స్యకారులు అభివృద్ధి,సం క్షేమం తెలిసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.రాజయ్యపేట మత్స్యకారులు కూటమి రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదములు, తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ ప్రెసిడెంట్ పిక్కి కోదండరావు, పిక్కి దేముడు పూజారి, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బొంది గుర్రన్న, పిక్కి కిరణ్, పిక్కి గోపి,పూజారి తాతీలు, సత్యారావు, అప్పన్న, చేపల రామకృష్ణ, పాల్గొన్నారు.

# పండుగలా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలి



**– జనసైనికులకు నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర పిలుపు**

**నర్సీపట్నం మార్చి 13 మేజర్‌న్యూస్:**నర్సీపట్నంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా నిర్వహించాలని పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర జనసైనికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం ఉత్తరవాహిని వద్ద నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న జరిగే ఆవిర్భావ వేడుకలను నాలుగు మండలాల్లో ఘనంగా నిర్వహించాలని సూచించారు. మండల, గ్రామ స్థాయిల్లో పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టి పండుగ వాతావరణంలో వేడుకలు జరపాలని కోరారు. పేదలు, అనాధలు, విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేదల జీవనంలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. పార్టీ స్థాపన నుంచి ఇప్పటివరకు ప్రజల సమస్యలపై అండగా నిలుస్తోందన్నారు. ప్రతి జనసైనికుడు పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఉద్యమి సభ్యత్వ నమోదు గడువు ఈ నెల 17వ తేదీ వరకు పొడిగించారని, నియోజకవర్గంలో సభ్యత్వ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు తెలిపారు. ఈ సమావేశంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శులు అల్లాడ సురేష్, పంచాద హరినాథ్, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, పీఏసీఎస్ డైరెక్టర్ రేగుబళ్ల సాంబమూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, దేవి తదితరులు పాల్గొన్నారు.

# మునగపాక లో  అన్నదాత సుఖీభవ రైతు ఖాతాలలో జమ



మునగపాక మార్చి 13 **మేజర్‌న్యూస్** :కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలలో  సూపర్ సిక్స్ పథకాల్లో అమలులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా  ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు  కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఒక్కొక్క రైతు అకౌంట్లో  6000 జమ చేసినట్లు  స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్  తెలిపారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ ఎలమంచిలి నియోజకవర్గంలో33,648 మంది రైతులకు 18.45 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ అయ్యాయని అన్నారు, రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో సూపర్ సిక్స్ పథకాలన్నీ  అమలు చేసి ప్రజలకు మంచి ప్రభుత్వంగా పేరు తెచ్చుకుందని,  ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా  రైతు ఖాతాలలో  విడతల వారీగా  20,000/ రూపాయలు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని  ప్రగడ నాగేశ్వరరావు అన్నారు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యవర్గ కార్యదర్శి  కర్రీ సాయి కృష్ణ మాట్లాడుతూ  ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ దసలవారీగా నెరవేరుస్తూ, ప్రతి రైతుకు సంవత్సరానికి 20,000/ ఇచ్చిన ఘనత  కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేసి  ప్రజా కూటమి ప్రభుత్వంగా రైతులు చెప్పుకుంటున్నారని  కర్రీ సాయి కృష్ణ అన్నారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి సత్యనారాయణ, ఎంపీడీవో  ఎం  ఉషారాణి,   ఏవో  జోత్స్నాకుమారి, కూటమి నాయకులుఆడారి మంజు, టెక్కలి పరుశురాం, ఎల్లపు భాస్కరరావు, సూరిశెట్టి శివాజీ , మల్ల వరాహ నర్సింగరావు, మల్ల శేషు, దాడి శివ, ఆడారి జగన్నాధ రావు, కాండ్రేగుల శంకర్, ఆడారి ఆనంద్ సన్యాసినాయుడు, అధిక సంఖ్యలో రైతులు ప్రజలు పాల్గొన్నారు

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన మెగా మెడికల్ క్యాంపుకు విశేష స్పందన




**నర్సీపట్నం, మార్చి 13, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొయ్యూరు మండలంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో పి ఆర్ టి యు కొయ్యూరు మండల అధ్యక్షులు వేంపాటి తలుపులు. మండల ఉపాధ్యాయులు ఇతరులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ రక్తదానం ద్వారా మరొకరి ప్రాణం నిలబెట్టిన వారం అవుతామని ఆయన అన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు రావని అందరూ రక్తదానం చేయొచ్చని మరొకరి ప్రాణాన్ని కాపాడ వచ్చునని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఓ క్రాంతి కుమార్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారం తోనే కీళ్ళు, ఎముకలు పటిష్టం

### -ఎముకలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలి: లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి




**విశాఖపట్నం, మార్చి 13, మేజర్‌న్యూస్:** ప్రజలు అగోగ్యకరమైన జీవనం సాగించాలంటే పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని, ఎముకలు గట్టి పడేందుకు నాణ్యమైన పదార్ధాలు తీసుకోవాలని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి అన్నారు. ప్రజలకు మేలు చేయడమే ధ్యేయంగా లీ ఫార్మా మరియు లీ హెల్త్ డొమైన్ సంయుక్తంగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్  షాపింగ్ మాల్‌తో కలిసి శుక్రవారం మాల్ ఉద్యోగుల కోసం ఉచిత ఎముకలు మరియు కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. ఈ వైద్య శిబిరం ద్వారా 100 మంది లబ్ధి పొందారు వీరికి హ్యాండ్ గ్రిప్, బి.ఎమ్.ఐ, హెచ్.బి, ఆర్.బి.ఎస్, బి.పి, ఎముక ఖనిజ సాంద్రత  మరియు బాడీ కంపోజిషన్ వంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం డాక్టర్ మరియు న్యూట్రిషనిస్ట్ నివేదికలను పరిశీలించి, ఆహారపు అలవాట్లు మరియు జీవనశైలిలో చేసుకోవాల్సిన మార్పుల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి మాట్లాడుతూ కీళ్ళు, ఎముకలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు వ్యాయామం,నిద్ర,పోషకాలతో కూడిన ఆహారం తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు.

# ఆరోగ్య సేవా కేంద్రాన్ని  ఆవిష్కరించిన స్టార్ హెల్త్

### –ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, కర్నూలులో మరియు తెలంగాణలోని నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్‌లో క్లినిక్‌లు ఆవిష్కరణ



**విశాఖపట్నం, మార్చి 13, మేజర్‌న్యూస్:** భారత్‌లో ప్రముఖ స్టాండెలోన్ ఆరోగ్య బీమా దిగ్గజాల్లో ఒకటైన స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ సంస్థ మురళి నగర్ లో ఆరోగ్య సేవా కేంద్రాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్  డైరెక్టర్ హిమాంశు వాలియా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు ఆరోగ్య సేవా కేంద్రాలను ఆవిష్కరించినట్లు చెప్పారు.  కమ్యూనిటీ స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య సేవల లభ్యతను పెంచే లక్ష్యంతో, కంపెనీ యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టబడిందన్నారు. ఈ క్లినిక్‌లు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, కర్నూలులో మరియు తెలంగాణలోని నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పిరమల్ స్వాస్థ్య భాగస్వామ్యంతో అమలు చేస్తున్న ఈ ఆరోగ్య సేవ కేంద్ర క్లినిక్‌లు రోగులకు ఉచితంగా ప్రాథమిక ఆరోగ్య సేవలు అందిస్తాయన్నారు. వీటిలో డాక్టర్ కన్సల్టేషన్, ల్యాబ్ పరీక్షలు, అనీమియా, మధుమేహం, రక్తపోటు వంటి అంటువ్యాధి కాని వ్యాధుల  స్క్రీనింగ్ ఉంటాయన్నారు. అదనంగా మందులు, ఆరోగ్య సలహాలు, పెద్దలకు న్యూమోకోకల్ వ్యాక్సిన్‌పరమైన సహాయం కూడా అందిస్తారని చెప్పారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని  క్లినిక్‌లు స్టార్ హెల్త్ చేపట్టిన విస్తృత 'ఆరోగ్య సేవా కేంద్ర' కార్యక్రమంలో భాగంగా ఉంటాయన్నారు.